POSHAN Abhiyaan
PM's Overarching Scheme for Holistic Nourishment
सही पोषण - देश रोशन

Towards a new dawn
Ministry of Women and Child Development
Government of India

# నవచేతన



## బాల్యారంభ ప్రేరణ కోసం జాతీయ చట్రం 2025

### పుట్టినప్పటి నుండి 3 సంవత్సరాల వరకు ప్రేరణ కృత్యాల క్యాలండర్


మహిళా శిశు సంక్షేమ శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## వందే మాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందే మాతరం వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్రజ్యోత్స్నాపులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

## జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

Towards a new dawn
Ministry of Women and Child Development
Government of India

# నవచేతన

## Development Committee

**Smt. A. Surya Kumari IAS**
Secretary to Government,
Department for Women, Children, Differently Abled & Senior Citizens

**Sri M. Venu Gopal Reddy IAS**
Director, Women Development & Child Welfare Department

## Co-ordinators & Developers

**Dr. Roja Rani .G**
Consultant,
WD&CW Department

**Smt. Udaya Lakshmi .G**
Child Development Project officer,
WD&CW Department

## DTP & Designing

Sri **A. Ramaraju,** Lasya Enterprises, Vijayawada.

**DISCLAIMER**
Any form of copying of the content, information and illustrations from this text book is a punishable offence.

The copy right holder of this book is the Women Development & Child Welfare Department, Andhra Pradesh

**Women Development & Child Welfare Department**
**Government of Andhra Pradesh**

# సందేశం



పిల్లల జీవితంలోని తొలి సంవత్సరాలు చాలా కీలకమైనవి. ఈ దశలో వేసే పునాది వారి భవిష్యత్తుకు బంగారు బాట అవుతుంది. పుట్టే సమయానికి మెదడులో 25% మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, 75% వరకూ మొదటి 3 సంవత్సరాలలో, బాల్యారంభ అభివృద్ధి (ECD) ప్రక్రియలో భాగంగా అభివృద్ధి చెందుతుందని పరిశోధనలలో చెప్పబడింది. ఈ వయస్సులో శిశువు యొక్క మెదడు పెద్దవారి మెదడు కంటే రెండు రెట్లు చురుకుగా ఉంటుంది కాబట్టి, ఆలోచించడం మరియు ప్రతిస్పందించడం యొక్క నమూనాలు (patterns) ఏర్పడతాయి. "పోషణ సంరక్షణ ఫ్రేమ్ వర్క్" అనేది మంచి ఆరోగ్యం, తగిన పోషకాహారం, రక్షణ మరియు భద్రతతో కూడిన వాతావరణం, ప్రతిస్పందిత సంరక్షణ, ప్రారంభ అభ్యాసానికి అవకాశాలు అనే ఈ ఐదు భాగాలతో విడదీయరాని పరస్పర సంబంధం కలిగి ఉంటుంది. ఇవన్నీ పిల్లలు వారి సమగ్ర అభివృద్ధి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అవసరమైనవి. దీన్ని గుర్తించి, జాతీయ విద్యా విధానం 2020, బాల్యారంభ సంరక్షణ మరియు విద్య (ECCE) కు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చింది. ఈ దిశగా, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MWCD) NIPCCD సహకారంతో "నవచేతన" – బాల్యారంభ ప్రేరణ జాతీయ చట్రం (0-3 సం.లు) ను రూపొందించింది.

"నవచేతన" కరదీపిక గర్భస్థ శిశువుకు గర్భధారణ దశ నుంచే శారీరక మరియు మానసిక ప్రేరణ అవసరాన్ని నొక్కి చెప్తుంది. చిన్నారుల మెదడు మరియు శరీర అభివృద్ధిని గుణాత్మకంగా పెంచేందుకు తల్లిదండ్రులకు, సంరక్షకులకు, అంగన్వాడీ కార్యకర్తలకు కరదీపిక తోడ్పడుతుంది. ప్రేమ, సంభాషణ, ఆటలు, శరీర స్పర్శ వంటి వాటి ద్వారా పిల్లల మానసిక వికాసాన్ని వేగవంతం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఇందులోని అంశాలు బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మార్గనిర్దేశం చేస్తాయి.

"స్వర్ణాంధ్ర @2047 లో భాగంగా ఈ క్రియాశీల డాక్యుమెంట్ ను అమలుపరచటం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశలో మాకు ప్రేరణగా నిలిచినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మా హృదయపూర్వక కృతజ్ఞతలు."

ఈ కరదీపికను రూపొందించిన WDCW శాఖ వారికి మనఃపూర్వక అభినందనలు. అలాగే, LASYA Enterprises అందించిన సహకారం ఎంతో విలువైనది. ఈ కరదీపిక అమలుతో పిల్లలు మెరుగైన అభ్యాసాన్ని పొందగలరు మరియు వారి భవిష్యత్తు సమగ్ర రీతిలో అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం. ప్రతి చిన్నారి ఆరోగ్యం, అభ్యాసం, అభివృద్ధిని మరింత మెరుగు పరిచేందుకు కట్టుబడి ఉన్నాం. అందరం కలిసి ఉజ్జ్వల భవిష్యత్తును ఆంధ్రప్రదేశ్ చిన్నారులకు అందిద్దాం, స్వర్ణాంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం!

Sandhya

**గుమ్మిడి సంధ్యా రాణి**
స్త్రీ మరియు శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# INDEX

## పుట్టినప్పటి నుండి 3 సంవత్సరాల వరకు ప్రేరణ కృత్యాలు


| S.No. | Content | Pg.No. |
|---|---|---|
| 1. | ఉపోద్ఘాతం | v |
| 2. | బాల్యారంభ ప్రేరణ యొక్క ప్రాముఖ్యత మరియు అవసరం | 1–8 |
| 3. | గర్భధారణ సమయంలో | 10 |
| 4. | 0–3 నెలలు | 11 |
| 5. | 4–6 నెలలు | 12–14 |
| 6. | 7–12 నెలలు | 15–20 |
| 7. | 13–24 నెలలు | 21–32 |
| 8. | 25–36 నెలలు | 33–44 |
| 9. | దివ్యాంగ పిల్లల అవసరాలకు అనుగుణంగా కృత్యాలు (0–3 సం.లు) | 45–47 |



# బాల్యారంభ ప్రేరణ యొక్క ప్రాముఖ్యత మరియు అవసరం

# ఉపోద్ఘాతం

పుట్టే సమయానికి మెదడులో 25% మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, 75% మొదటి 3 సంవత్సరాలలో, బాల్యారంభ అభివృద్ధి (ECD) ప్రక్రియలో భాగంగా అభివృద్ధి చెందుతుందని పరిశోధనలలో చెప్పబడింది. ఈ వయస్సులో శిశువు యొక్క మెదడు పెద్దవారి మెదడు కంటే రెండు రెట్లు చురుకుగా ఉంటుంది కాబట్టి, ఆలోచించడం మరియు ప్రతిస్పందించడం యొక్క నమూనాలు (patterns) ఏర్పడతాయి. "పోషణ సంరక్షణ ఫ్రేమ్ వర్క్" అనేది మంచి ఆరోగ్యం, తగిన పోషకాహారం, రక్షణ మరియు భద్రతతో కూడిన వాతావరణం, ప్రతిస్పందిత సంరక్షణ, ప్రారంభ అభ్యాసానికి అవకాశాలు అనే ఈ ఐదు భాగాలతో విడదీయరాని పరస్పర సంబంధం కలిగి ఉంటుంది. ఇవన్నీ పిల్లలు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి అవసరం.

నేషనల్ ఎర్లీ చైల్డ్‌హుడ్ స్టిమ్యులేషన్ ఫ్రేమ్‌వర్క్ 2024 అనేది నిపుణుల అంతర్గత కమిటీని ఏర్పాటు చేసి, పాలసీ డాక్యుమెంట్‌లు మరియు తాజా పరిశోధనలతో సహా విస్తృతమైన సాహిత్య సమీక్ష మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, CDPOలు మొదలైన క్షేత్రస్థాయి కార్యకర్తలతో సంప్రదింపుల ద్వారా తయారు చేయబడింది. మూడు సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లల సంరక్షకులందరూ ఏదైనా పని / ఉద్యోగంలో లేకపోతే, బిడ్డ ప్రధానంగా ఇంట్లోనే ఉంటాడు. అలా కాని సందర్భంలో బిడ్డను సమీపంలోని క్రెచ్‌లో నమోదు చేస్తారని జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్, ఫౌండేషన్ స్టేజి భావిస్తుంది. అందువల్ల, పిల్లల మొదటి మూడు సంవత్సరాల అభివృద్ధి కొరకు, పిల్లలకి ప్రతిస్పందిత సంరక్షణను అందించడానికి లేదా వారితో పాటు నేర్చుకునే కృత్యాలలో పాల్గొనడానికి సంరక్షకునికి మద్దతు అందించటం కీలకమైన అంశం. ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్ పుట్టినప్పటి నుండి పిల్లల పెరుగుదలలో మొదటి మూడు సంవత్సరాల సంరక్షణ మరియు ప్రేరణను అర్థం చేసుకోవడం మరియు అమలుచేయడంలో విషయ అవగాహన మరియు ఆచరణాత్మక అంతరాలను పూరించటం లక్ష్యంగా పెట్టుకుంది.

పిల్లల శరీరం మరియు మెదడు సంపూర్ణ అభివృద్ధి కొరకు, ప్రతిస్పందిత సంరక్షణ మరియు ప్రారంభ అభ్యాస అవకాశాల ద్వారా సంపూర్ణ ముందస్తు ప్రేరణ కలగచేయటానికి సంరక్షకులు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలకు సాధికారత కల్పించటం ఈ ఫ్రేమ్‌వర్క్ యొక్క లక్ష్యం. జీవితంలోని మొదటి మూడు సంవత్సరాలలో పిల్లల ఎదుగుదల మరియు అభివృద్ధిని అంచనా వేయడానికి, ఇంటి లోపల, అంగన్‌వాడీ కేంద్రాలు, క్రెచ్‌లలో ప్రేరణ కృత్యాలను నిర్వహించడంలో నిమగ్నమవటానికి సంరక్షకులకు ఈ ఫ్రేమ్‌వర్క్ మార్గనిర్దేశం చేస్తుంది. ఇది మొదటి మూడు సంవత్సరాలలో మెదడు అభివృద్ధి ప్రాముఖ్యతపై వివరణాత్మక సమాచారాన్ని అందిస్తుంది. ముందస్తు ప్రేరణ కృత్యాలను నిర్వహించడంపై సంరక్షకులు మరియు క్షేత్రస్థాయి కార్యకర్తలకు దశల వారీ సూచనలను అందిస్తుంది. ఇది ముఖ్యంగా వైకల్యాలున్న పిల్లల స్క్రీనింగ్, ఇన్-క్లూజన్ మరియు రిఫరల్స్‌పై దృష్టి పెడుతుంది.

మెదడు సరైన అభివృద్ధికి కీలకమైన అనుభవాలు ఇంట్లో నుండే వస్తాయి. అంకితభావంతో, స్థిరంగా పిల్లలను పెంచే వాతావరణం, ప్రతిస్పందిత సంరక్షణ పద్ధతులను అందించటం ద్వారా పిల్లలు వివిధ అభివృద్ధి డొమైన్‌లలో పూర్తి స్థాయికి ఎదుగుతారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయడమే ధ్యేయంగా పెట్టుకుంది.

★★★

## బాల్యారంభ ప్రేరణ యొక్క ప్రాముఖ్యత మరియు అవసరం

గర్భధారణ సమయంలోనే శిశువు యొక్క జీవశాస్త్రీయ, ఇంద్రియాల (సెన్సరీ) ఎదుగుదల ప్రారంభమవుతుంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, పిండం ఎదుగుతున్న కొద్దీ వినడం, రుచిని అర్థం చేసుకోవడం, వాసన గుర్తించడం, సమాచారం గ్రహించటం, నొప్పిని, ఒత్తిడిని, ఉష్ణోగ్రతను అనుభవించగలదు.

వినికిడి లేదా చూపు (విజన్) కంటే ముందుగా వాసన, రుచి (టేస్ట్) వంటి గ్రహణ శక్తులు అభివృద్ధి చెందుతాయి. అందువల్ల కొన్నిరుచుల పట్ల శిశువుకు ఆసక్తి లేదా వ్యతిరేకత ఏర్పడుతుంది. తల్లి మాట్లాడే భాష గర్భస్థ శిశువుకు వినిపిస్తుంది. దీనివల్ల పుట్టినతరువాత భాషా అభివృద్ధిపై ప్రభావం ఉంటుంది. స్పష్టమైన పదాలు పూర్తిగా వినిపించకపోయినా, మాటల శృతి (రిథమ్) మరియు మెలొడీ శిశువు గ్రహించగలుగుతుంది. పుట్టిన తర్వాత తన సొంత భాషను ఇతర భాషల నుంచి వేరు చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది.

## 1. గర్భ సంస్కారం:

"**గర్భ సంస్కారం**" అనగా గర్భధారణ నుండే శిశువును ఉత్తేజపరచడం, విద్యా సంబంధ విషయాలను తెలియచెప్పడం, ఆరోగ్యంగా ఉండేలా చేయడం మొదలైన అర్థవంతమైన ఆచారాలను అనుసరించడం.

తల్లి మరియు శిశువు కలిసి ఎదుగుతారు, ఒకరి ప్రభావం మరొకరిపై ఉంటుంది. అందువల్ల తల్లి ఆహారం పోషకాలతో, ఆరోగ్యకరంగా ఉండాలి. అలాగే, తల్లికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉండేలా కుటుంబసభ్యులు సహాయపడాలి. తల్లి చుట్టూ ఆరోగ్యకరమైన, ప్రేరణనిచ్చి మద్దతుగా ఉండే వాతావరణాన్ని కల్పించడం వల్ల పుట్టిన శిశువు ప్రపంచాన్ని సానుకూలంగా చూడగలుగుతాడు.



## 1.1 గర్భధారణ మరియు ప్రసవానంతర మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునే మార్గాలు

* స్వీయ ప్రేమ, స్వీయ సంరక్షణను పెంపొందించుకోవడం

1. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు చేపట్టడం.

   a) సమతుల ఆహారం తీసుకోవడం  b) తగినంత విశ్రాంతి, నిద్ర పోవటం

2. సానుకూల భావాలను ప్రోత్సహించడం, ప్రతికూల ఆలోచనలను దూరంగా ఉంచటం.

3. ఒత్తిడిని తగ్గించుకునే పద్ధతులు – క్రమమైన వ్యాయామం, యోగా, ధ్యానం, నడక, మ్యూజిక్ వంటి రిలాక్సేషన్ టెక్నిక్స్ పాటించడం.

4. కుటుంబ సభ్యులు, జీవిత భాగస్వామి లేదా ఇతర గర్భిణీ స్త్రీల నుండి / నమ్మదగిన వ్యక్తుల నుండి మానసిక మద్దతు పొందడం.

5. తల్లి ఆరోగ్య పరిస్థితిని అనుసరించి వైద్యులతో సంప్రదించడం.

6. ఆశా, అంగన్వాడీ కార్యకర్తల సహాయాన్ని తీసుకోవడం.

* గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటే పుట్టబోయే శిశువుకు కూడా ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది.

## 2. బాల్యారంభ ప్రేరణ (Early Childhood Stimulation)

పుట్టినప్పుడు శిశువు మెదడు కేవలం 25% మాత్రమే అభివృద్ధి చెందుతుంది. కానీ మొదటి మూడు సంవత్సరాలలో 75% వరకు మెదడు అభివృద్ధి చెందుతుంది. శిశువు మెదడు పెద్దవారి మెదడుతో పోలిస్తే రెట్టింపు చురుకుగా పనిచేస్తుంది. ఈ వయస్సులో శిశువు కొత్త నాడీ సంబంధాలను (synapses) ఏర్పరచుకుంటుంది. ప్రేరణ (stimulation) ద్వారా శిశువు వివిధ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది.

**అత్యంత ముఖ్యమైన విషయాలు**

ప్రతి పిల్లవాడు అభివృద్ధి చెందగల మెదడుతో పుడతాడు. పిల్లలందరూ ఒకే వేగంతో, ఒకే విధంగా ఎదగరు, కానీ సరైన సంరక్షణ, ప్రేరణ (stimulation) ద్వారా వారి మెదడులో కొత్త సంబంధాలు (connections) ఏర్పడతాయి.

* పిల్లవాడు ఆడ లేదా మగ అయినా సమస్య లేదు.

* పిల్లవాడు తెలుపు లేదా నల్లగా ఉన్నా తేడా లేదు.

* పిల్లవాడు లావుగా లేదా సన్నగా, పొడవుగా లేదా చిన్నగా ఉన్నా ప్రభావం ఉండదు.

* పిల్లవాడు ఏ సమాజంలో, ఏ దేశంలో పుట్టినా అంతరం లేదు.

ముఖ్యమైనది పిల్లవాడి ఆరోగ్యం మరియు మెదడు అభివృద్ధి. మేధస్సుకి మగపిల్లా, ఆడపిల్లా అనే తేడా ఉండదు. రంగు ద్వారా నిర్ణయించబడదు. మెదడు అభివృద్ధి చెందినప్పుడు కుటుంబం, సమాజం, దేశం, ప్రపంచం మొత్తం మారుతుంది.

## 2.1 బాల్యారంభ ప్రేరణ (Early Childhood Stimulation) అంటే ఏమిటి?

శిశువు అభివృద్ధిని పెంచేందుకు ఉద్దేశపూర్వకంగా చేపట్టే చర్యలను "ప్రేరణ కృత్యాలు" (stimulation activities) అంటారు. ఇది కేవలం కొన్ని వ్యాయామాల సమాహారం కాదు, తల్లి, తండ్రి, సంరక్షకులు మరియు శిశువు మధ్య నిరంతర

సంబంధం. శిశువు అభివృద్ధి, పరిపక్వత (maturation) మరియు విద్య (learning) మధ్య పరస్పర చర్య ద్వారా జరుగుతుంది.

శరీర భాగాల పెరుగుదల, మరియు వాటి మధ్య సమన్వయ నైపుణ్యాలు (motor & coordination skills) పిల్లల వయస్సుతోపాటు సహజంగా అభివృద్ధి చెందుతాయి. మేధస్సు నైపుణ్యాలు (cognitive skills) – సమాచార అనుసంధానం, భాషా అభివృద్ధి, జ్ఞాపకశక్తి స్వాభావికంగా వయస్సుతో పాటు ఏర్పడతాయి. ఇది స్థిరమైన క్రమంలో (fixed sequences) జరుగుతుంది. ఇది అభ్యసన ద్వారా జరుగుతుంది.

కొన్ని నైపుణ్యాలను సాధించడానికి అభ్యాసం (practice) మరియు మార్గదర్శనం (guidance) అవసరం. ఉదా: పిల్లలు అక్షరాలను చదవడం, మాట్లాడడం, పజిల్స్ పరిష్కరించడం, మనోనిగ్రహం (self-regulation) వంటి నైపుణ్యాలను సాధించాలి. సంరక్షకులు పిల్లల అభివృద్ధికి సహాయపడాలి. ఇందులో ప్రేరణ చాలా కీలకం. సరైన ప్రేరణ లేకపోతే, పిల్లల మెదడు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందదు. అందువల్ల, బాల్యారంభ దశలో సరైన శిక్షణ, అనుభవాలు, ప్రేమ, సంరక్షణ చాలా ముఖ్యం.

## 2.2 బాల్యారంభ ప్రేరణ (Early Childhood Stimulation - ECS) లక్ష్యాలు

ఒక వ్యక్తి యొక్క మొదటి మూడు సంవత్సరాల జీవితం భవిష్యత్తులో అతని ఆరోగ్యం, చదువు మరియు ఉత్పాదకత సామర్థ్యం మీద ప్రభావం చూపిస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, బాల్యారంభ ప్రేరణ (ECS) కృత్యాల ప్రధాన ఉద్దేశ్యం పిల్లల అభివృద్ధికి తగిన అవకాశాలను అందించడం.

**1. శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధిని నిర్ధారించడం:**

* తల్లిపాలు (breastfeeding)
* టీకాలు (immunisation)
* నోటీద్వారా ద్రవ చికిత్స (ORT)
* తొలి ఆహారాలు (weaning foods)
* తక్కువ ఖర్చుతో పోషకాహారం (low-cost nutritious food)
* పెరుగుదల పర్యవేక్షణ (growth monitoring)

**2. భద్రత మరియు విశ్వాసాన్ని పెంపొందించడం:**

* పిల్లలకు ప్రేమ, ఆదరణ, రక్షణ, మార్గదర్శనం అందించడం.
* సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సహాయం పొందగలరని తెలియజేయడం.

**3. మేధో ఉత్సుకతను పెంచడం:**

* పరిశోధన, అన్వేషణ, ప్రయోగాలు చేసేందుకు అవకాశాలు కల్పించడం ద్వారా ప్రపంచాన్ని అర్థం చేయించటం.

**4. భాషా అభివృద్ధిని ప్రోత్సహించడం:**

* పిల్లలతో మాట్లాడటం, కథలు చదవడం, పాటలు పాడటం ద్వారా భాషా నైపుణ్యాలను పెంపొందించడం.
* పిల్లలకు సంజ్ఞలు మరియు పదాలు ఉపయోగించి భావాలు వ్యక్తీకరించటానికి అవకాశం ఇవ్వడం.

**5. శారీరక నైపుణ్యాలు అభివృద్ధి చేయడం:**

* సరైన కండరాల సమన్వయం (muscular coordination)
* ప్రాథమిక చలన నైపుణ్యాలు (motor skills)
* వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ (personal hygiene habits) అభివృద్ధి

**6. సామాజిక అవగాహన పెంపొందించడం:**

పిల్లలు స్వయంగా తమ అవసరాలను, ఇతరుల అవసరాలను గుర్తించగలిగేలా చేయడం. సామాజిక పరిసరాలకు అనుకూలంగా ఉండే నైపుణ్యాలు అభివృద్ధి చేయడం.

**7. ప్రాథమిక విలువలను అలవర్చడం:**

దయ (sympathy), సహనము (tolerance), మానవతా విలువలు (kindness), గౌరవం (respect) వంటివి నేర్పించడం.

## 2.3 పోషణ సంరక్షణ వ్యవస్థ (Nurturing Care Framework)

పోషణ సంరక్షణ వ్యవస్థ (Nurturing Care Framework) ఐదు అనుబంధ, విడదీయరాని అంశాల మీద ఆధారపడుతుంది:

1. మంచి ఆరోగ్యం (Good Health)

2. తగిన పోషకాహారం (Adequate Nutrition)

3. భద్రత మరియు రక్షణ (Safety and Security)

4. ప్రతిస్పందిత సంరక్షణ (Responsive Caregiving)

5. బాల్యారంభ విద్యావకాశాలు (Opportunities for Early Learning)




ఈ ఐదు అంశాలు పిల్లలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి అవసరం. శిశువు మెదడు మొదటి మూడు సంవత్సరాల్లో అనేక సామాజిక, భావోద్వేగ, భాష, జ్ఞాన సంబంధ నైపుణ్యాలను గ్రహిస్తుంది. పిల్లలు తమ అనుభవాలను ఆకళింపు చేసుకునే సమయమిది.

పిల్లల అభివృద్ధిలో ముఖ్యమైన అంశం తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో ఏర్పడే భద్రతా సంబంధం (attachment bond). చిన్న వయస్సులో జీవించటానికి, శారీరక అవసరాలకు, భావోద్వేగాలకు, శిశువులు పూర్తిగా సంరక్షకులపై ఆధారపడే పరిస్థితి ఉంటుంది. అందువల్ల సంరక్షకుల ప్రవర్తన బాల్యారంభ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. అనుకూలమైన, స్థిరమైన, నమ్మదగిన సంరక్షణ అనేది పిల్లల భద్రత మరియు అభివృద్ధికి కీలకం.

# SERVE AND RETURN

STEP 1

## Observe the Serve

The baby serves by picking up the ball and shaking it. The caregiver observes this serve which helps her understand the baby better.



STEP 2

## Respond to the Serve

The caregiver responds to the serve by pointing at the ball and sharing or acknowledging the baby's interest.




STEP 3

## Give it a name

The caregiver gives it a name so that baby can learn the relationship between the object or action and it's name




STEP 4

## Take turns

The caregiver then waits patiently for the child to respond. They go back and forth lovingly fostering independence and confidence in the baby




STEP 5

## Transition

The baby drops the ball, she now wants to put her foot in her mouth. Caregiver responds and the back and forth continues enabling more serve and return interactions.



# CAREGIVER'S THREE ACTS



## LOVE

- Make eye contact with the baby
- Smile at the baby
- Hug, kiss, caress and cuddle baby
- Hold the baby close to your body



## TALK

- Imitate the baby's babbling sounds
- Describe and name the baby's gestures and activities
- Talk to the baby about common objects or activities
- Sing to the baby



## PLAY

- Play with the baby
- Provide them with play materials that stimulate their minds and senses
- Participate in the child's imaginative play
- Have fun with the baby

## బాల్యారంభ ప్రేరణ కోసం తగిన వాతావరణాన్ని అందించడం

**A. ఆట సామాగ్రి**



తల్లిదండ్రులు పిల్లలతో విభిన్న మార్గాల్లో నిమగ్నమవ్వడానికి, ఇంద్రియ ప్రేరణ మరియు ఆట యొక్క ఫలితంలో నాణ్యతను పెంచడంలో ఆట సామాగ్రి సహాయపడతాయి. ఈ ఆట సామాగ్రిని ఎల్లప్పుడూ కొనుగోలు చేయవలసిన అవసరం లేదు. ఇంట్లో లేదా సహజ వాతావరణంలో సులభంగా కనిపించే వస్తువులు మరియు పదార్థాలను ఉపయోగించడం వల్ల సుస్థిరంగా, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించవచ్చు. సంరక్షకులు గృహ లేదా వ్యర్థ పదార్థాలైన కప్పులు, సీసాలు మరియు మిగిలిపోయిన బట్టల ముక్కలను ఉపయోగించి డూ-ఇట్-యువర్సెల్ఫ్ (DIY) బొమ్మలను కూడా సిద్ధం చేయవచ్చు. సాంస్కృతిక అవగాహనను పెంపొందించడంలో దేశీయ మరియు సాంస్కృతికంగా పొందుపరిచిన బొమ్మలు కూడా సహాయపడతాయి.

**B. ప్రేరణ చర్యలు**



బాల్యారంభ సంవత్సరాలలో, పిల్లలు వారి అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా విభిన్న అనుభవాల ద్వారా నేర్చుకుంటారు. ఈ ప్రయాణంలో సంరక్షకులకు మద్దతుగా నెలవారీ ప్రేరణ కృత్యాల క్యాలెండర్‌ను క్రింది విభాగం వివరిస్తుంది. సిఫార్సు చేయబడిన కృత్యాలు పిల్లల వయస్సు ప్రకారం వర్గీకరించబడినప్పటికీ, సంరక్షకులు పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా మార్చుకోవాలి. ఒకవేళ పిల్లవాడు వారి వయస్సుకి సూచించిన కృత్యాలను ఇప్పటికే చేయగలిగితే, సంరక్షకుడు కృత్యాలలో సంక్లిష్టత స్థాయి పెంచవచ్చు. ఒకవేళ పిల్లలు వారి వయస్సుకు సూచించిన కృత్యాలను చేయలేకపోతే, సంరక్షకుడు సంక్లిష్టత స్థాయి తగ్గించవచ్చు. చివరగా, రాబోయే విభాగంలో సూచించబడిన కృత్యాలు మరియు సామాగ్రి భారతదేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సూచించబడ్డాయి. వీటిని స్థానిక మరియు సాంస్కృతిక సందర్భాలకు అనుగుణంగా సవరించాలి. ఏది ఏమైనప్పటికి తల్లిదండ్రులు పిల్లల దినచర్యలో ప్రేరణ కృత్యాలను ఖచ్చితంగా చేర్చాలి.

**C. రక్షతకు మరియు భద్రతకు భరోసా**



చిన్న వయస్సులో, శిశువు లేదా పసిపిల్లలు వారి శారీరక మరియు మానసిక భద్రత కోసం సంరక్షకునిపై పూర్తిగా ఆధారపడతారు. అందువల్ల, బిడ్డకు హాని జరగకుండా సంరక్షకుడు కొన్ని ఉత్తమ పద్ధతులను అనుసరించాలి. అన్ని వస్తువులు విషపూరితమైనవి మరియు ప్రమాదకరం కానివిగా ఉన్నాయని నిర్ధారించుకోవడం ద్వారా పిల్లల ఆట స్థలం సురక్షితంగా ఉంచాలి.

ఎత్తు నుండి పడిపోవడం లేదా బరువైన వస్తువులు మీద పడడం వల్ల కలిగే శారీరక గాయం నుండి వారిని రక్షించాలి, పర్యవేక్షించాలి. పిల్లల భావోద్వేగాలను ప్రేమతో, గౌరవంతో, హింసరహిత, పరస్పర సంబంధాల ద్వారా ఒత్తిడి లేకుండా చేయాలి.

**D. లింగ ప్రతిస్పందన పరస్పర చర్యలు**

బాల్యారంభ సంవత్సరాల్లో, పిల్లలు వారి పరిసరాలు మరియు వారి సంరక్షకుల చర్యల నుండి నేర్చుకుంటారు. వారు పెరిగేకొద్దీ, వారు అబ్బాయి లేదా అమ్మాయి అంటే ఏమిటో అన్నది గమనించడం ద్వారా తెలుసుకుంటారు. అందువల్ల, ఇద్దరికీ కూడా అభివృద్ధి చెందడానికి మరియు ఎదగడానికి సమాన అవకాశాలు ఉండేలా చూసుకోవడం చాలా కీలకం. సంరక్షకులు వారి స్వంత లింగ వివక్షత గురించి తెలుసుకోవాలి మరియు పిల్లల అభ్యాసంపై పరిమితులను విధించే

సంభాషణలు మరియు చర్యలకు దూరంగా ఉండాలి. లింగ వివక్షతకు ఉదాహరణలు అబ్బాయిల కంటే అమ్మాయిలు శారీరకంగా లేదా మానసికంగా బలహీనంగా ఉన్నారని భావించడం, అబ్బాయిల కోసం కార్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మాయిలకు బొమ్మలు మరియు వంట సామాగ్రి బొమ్మలను అందించడం మరియు అబ్బాయిలు 'ధైర్యవంతులు' అని మరియు అమ్మాయిలు 'అందంగా ఉన్నారని ప్రశంసించడం.



## E. సవాలుతో కూడిన పరిస్థితులతో వ్యవహరించేటప్పుడు సానుకూల మార్గదర్శకత్వం

సంరక్షకులకు కొన్నిసార్లు పిల్లల ప్రవర్తనలు సవాలుగా అనిపించవచ్చు. ఉదా: పెద్దలు వారిని ఓదార్చడానికి ప్రయత్నించినప్పటికీ శిశువులు పేచీ పెట్టడం లేదా ఏడవడం చేయవచ్చు. కొన్నిసార్లు, వారు కొట్టడం, కొరకడం, నేలపై పడడం, తన్నడం, కేకలు వేయడం లేదా "లేదు" అని చెప్పడం చేస్తారు. అటువంటి పరిస్థితులలో, పిల్లల ప్రవర్తన వెనుక ఉన్న కారణాన్ని సంరక్షకులు అర్థం చేసుకోవాలి. పిల్లవాడు ఆకలితో ఉన్నాడా, నిద్రపోతున్నాడా లేదా నిర్లక్ష్యంగా ఉన్నాడా? అలా చేయడం వల్ల సంరక్షకుడు బిడ్డను శాంతింపజేయడానికి తగిన విధంగా స్పందించాలి. 'సరైన' ప్రవర్తనను సున్నితంగా రూపొందించడం మరియు వారు సరైన ప్రవర్తనను ప్రదర్శించినప్పుడు వారిని మెచ్చుకోవడం వలన పిల్లలకు వారి స్వీయ-నియంత్రణలో, అసౌకర్య భావోద్వేగాలలో లేదా పరిస్థితులతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోడానికి సహాయపడుతుంది.





బాల్యారంభ ప్రేరణ కోసం
జాతీయ చట్రం

పుట్టినప్పటి నుండి 3
సంవత్సరాల వరకు ప్రేరణ
కృత్యాల క్యాలెండర్



# గర్భధారణ సమయంలో

## ఆరోగ్యకరమైన ఆహారం

**దశలు:**

- గర్భధారణ సమయంలో, కుటుంబ సభ్యులు తల్లికి ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించేలా చూసుకోవాలి.
- ఆమె కూడా తగినంత నీరు త్రాగాలి.
- గర్భవతిగా ఉన్నప్పుడు మరియు ప్రసవ సమయంలో ఆరోగ్యంగా ఉండటానికి తగినట్టుగా ఆమెకు ఆహార పదార్థాలను అందించాలి.



**కృత్యం ప్రాధాన్యత:** ఇది తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా మరియు బలంగా అవ్వటానికి సహాయపడుతుంది.

## శారీరక శ్రమ మరియు వ్యాయామం



**దశలు:**

- గర్భిణీని నడక, సాధారణ యోగా మొదలైన శారీరక వ్యాయామం క్రమం తప్పకుండా చేయమని ప్రోత్సహించాలి.
- గర్భిణీ భారీ పని చేయాల్సిన అవసరం లేకుండా మరియు విశ్రాంతి కోసం తగినంత సమయం ఉండేలా ఇంటి పనులు మరియు బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇది తల్లి మరియు బిడ్డకు మానసిక మరియు శారీరక శ్రేయస్సును పెంచుతుంది.

## సానుకూల మరియు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించండి

**దశలు:**

- తల్లిని ఆదరించడం, సంరక్షించటం మరియు ప్రేమించడం ద్వారా అన్ని రకాల ఒత్తిడులను తగ్గించాలి.
- పెయింటింగ్, కుట్టు, లేదా ఇతర కళలు / చేతిపనుల వంటి ప్రశాంతమైన అభిరుచులను చేపట్టమని తల్లిని ప్రోత్సహించాలి.
- ఉపశమనం కలిగించే సంగీతాన్ని వినటం మరియు ధ్యానం సాధన చేయాలి.



**కృత్యం ప్రాధాన్యత:** తల్లి ఒత్తిడి లేకుండా, సానుకూలంగా మరియు ప్రశాంతంగా ఉంటే గర్భంలో ఉన్న బిడ్డ బాగా అభివృద్ధి చెందుతుంది.

## పిల్లలతో మాట్లాడండి



**దశలు:**

- తల్లి మరియు తండ్రి తమ పుట్టబోయే బిడ్డతో సానుకూల సంభాషణలు జరపాలని ప్రోత్సహించాలి.
- తల్లి తన రోజువారీ కార్యకలాపాల గురించి వారికి చెప్పవచ్చు, కథలు చెప్పవచ్చు, ప్రశాంతమైన స్వరంతో పాటలు పాడవచ్చు.

**కృత్యం ప్రాధాన్యత:** ఇవన్నీ గర్భస్థ శిశువుకు మానసిక మరియు భావోద్వేగ ప్రేరణను కలిగిస్తాయి మరియు వారి సురక్షిత అభివృద్ధికి తోడ్పడతాయి.

## 0–3 నెలలు



### సున్నితమైన ఉపశమనం

**దశలు:**

- శిశువుకు ఏమి అవసరమో గుర్తించండి; వారు తడిగా, ఆకలితో, అలసిపోయారా లేదా అసౌకర్యంగా ఉన్నారా?
- శిశువు అలసిపోయినట్లయితే లేదా అసౌకర్యంగా ఉంటే, వారిని దగ్గరగా పట్టుకోండి, నెమ్మదిగా కదలండి మరియు మృదువుగా మాట్లాడండి.
- వారికి భరోసా ఇవ్వడానికి శిశువు పేరును నిశ్శబ్దంగా చెప్పండి.
- శిశువుకు ఉపశమనం కలిగించడానికి అతని వీపును సున్నితంగా తాకండి మరియు రుద్దండి

**కృత్యం ప్రాధాన్యత:** సురక్షితమైన అనుబంధాన్ని పెంపొందిస్తుంది, భావోద్వేగ నియంత్రణను ప్రోత్సహిస్తుంది. ప్రతిస్పందించే సంరక్షణ ద్వారా పిల్లలు సౌకర్యంగా ఉంటారు.

### ఆరోగ్యకరమైన ఆహారం



**దశలు:**

- శిశువును చూస్తున్నప్పుడు, చిరునవ్వు చిందించి, శిశువు తిరిగి నవ్వుతుందో లేదో చూడండి.
- మీ నోరు తెరిచి, మూసి, శిశువు కోసం సున్నితమైన ధ్వనులు చేయండి.
- శిశువు చేతులను పట్టుకుని, మీ ముఖం మీద సున్నితంగా తాకుతూ మార్గనిర్దేశం చేయండి.
- శిశువును మీ ముక్కును పట్టుకుని ఆనందించనివ్వండి.

**కృత్యం ప్రాధాన్యత:** దృశ్య / పరిశీలనా నైపుణ్యాలను మెరుగుపరచటం, ముఖాలను గుర్తించేలా ప్రోత్సహించటం, స్పర్శతో గుర్తించే నైపుణ్యాన్ని ప్రోత్సహించటం, శిశువు మరియు సంరక్షకునికి మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.

### ధ్వనులను అనుకరించడం



**దశలు:**

- శిశువుతో కూర్చుని, వారు చేసే ధ్వనులను వినండి.
- శిశువు ధ్వని చేసినప్పుడు, అదే ధ్వనిని తిరిగి వారికి వినిపించండి.
- మళ్ళీ ధ్వని చేయమని బిడ్డను ప్రోత్సహించండి.
- శిశువు చేసే ధ్వనులను మెచ్చుకుంటున్నట్లుగా, మీ నవ్వు ద్వారా మీ ఆనందాన్ని వ్యక్త పరచండి.–"శిశువు మాట్లాడగలదు!"

**కృత్యం ప్రాధాన్యత:** సమాచారాన్ని ప్రోత్సహిస్తుంది, సంరక్షకుడు–శిశువు సంబంధాన్ని బలోపేతం చేస్తుంది. ప్రతిస్పందిత సంరక్షణ అందించటం ద్వారా సౌకర్యవంతంగా ఉంటుంది.

### బేబీ కోసం పాడటం



**దశలు:**

- ఏదైనా పాట లేదా లాలి పాటని ఎంచుకుని మీ బిడ్డకు మృదువుగా పాడి వినిపించండి.
- మీరు పాడుతున్నప్పుడు బిడ్డను చూస్తూ మృదువైన స్వరంతో పాడండి.
- పాడుతున్నప్పుడు పిల్లలు ఎలా ఆనందిస్తున్నారో, ప్రతిస్పందిస్తున్నారో గమనించండి.
- మీ పెద్ద వారినుండి నేర్చుకున్న శ్రావ్యమైన పాటలు పాడటం ద్వారా ఈ బంధాన్ని ఆస్వాదించండి మరియు మీకు సమయం దొరికినప్పుడల్లా తిరిగి పాడుతూ ఉండండి!

**కృత్యం ప్రాధాన్యత:** పాటల వలన భాషాభివృద్ధి, భావోద్వేగ అనుసంధానం మరియు భద్రతా భావాన్ని ప్రోత్సహిస్తుంది.

### ప్రేమించడం మరియు కౌగిలించుకోవడం



**దశలు:**

- హాయిగా, సురక్షిత భావాన్ని కలిగించటానికి బిడ్డను దగ్గరగా కౌగిలించుకోవాలి.
- మీ బిడ్డను సున్నితంగా ఊపుతూ కౌగిలించుకోండి మరియు వారికి ఆప్యాయమైన ముద్దులు ఇవ్వండి.
- మీ బిడ్డకు సురక్షితమైన అనుభూతిని కలిగించడానికి మీరు వారిని ప్రేమిస్తున్నారని మృదువుగా చెప్పండి.
- మీ ప్రేమను చూపించడానికి తరచుగా కౌగిలించుకోండి!

**కృత్యం ప్రాధాన్యత:** మీ బిడ్డతో బలమైన, ప్రేమపూర్వక బంధం ఏర్పడుతుంది. వారికి ప్రేమ మరియు సురక్షితమైన అనుభూతిని కలిగిస్తుంది.

# 4 నెలలు

## తేనెటీగను అనుసరించండి



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- మీ వేలు తేనెటీగ అని ఊహించుకోండి మరియు ఝుంకారం చేసే వేలును శిశువు ముఖం ముందు సున్నితంగా ఉంచండి.
- "తేనెటీగ" ను అనుసరించమని శిశువును పిలుస్తూ మీ వేలుని చుట్టూ తిప్పండి.
- సరదాగా "తేనెటీగను" కదుపుతూ నవ్వుతూ శిశువు ముక్కుపై పెట్టండి.
- నవ్వుతూ, సంతోషంగా బిడ్డతో ఆటను ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** కంటి చూపు నైపుణ్యాలను, చేతి-కంటి సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది మరియు సంతోషకరమైన బంధం అనుభవాన్ని కలిగిస్తుంది.

## వస్తువులను చేరుకోవడం



**వస్తువులు:** శిశువుకు ఇష్టమైన బొమ్మ లేదా వస్తువు

**దశలు:**

- శిశువుకు ఇష్టమైన బొమ్మను చూపించి వారిని ఉత్సాహపరచండి.
- దానిని వారి ముందు వేలాడతీసి, దానిని అందుకోవటానికి ప్రోత్సహించండి.
- వస్తువును తాకడానికి శిశువుకు మార్గనిర్దేశం చేయండి.
- శిశువు వస్తువు వద్దకు చేరుకున్నప్పుడు ఆనందంతో వారిని మెచ్చుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** చేరుకునే నైపుణ్యాలు, చేతి-కంటి సమన్వయం అభివృద్ధి చెందుతాయి. సానుకూల దృక్పథం ద్వారా విశ్వాసం పెంపొందుతుంది.

## ధ్వనులను అనుకరించడం



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- శిశువుతో కూర్చుని సమయాన్ని గడుపుతూ , వారు చేసే ధ్వనులను వినండి.
- శిశువు ధ్వని చేసినప్పుడు, అదే ధ్వనిని తిరిగి వారికి వినిపించండి.
- మళ్ళీ ధ్వని చేయమని బిడ్డను ప్రోత్సహించండి.
- శిశువు చేసే ధ్వనులను మీరు మెచ్చుకుంటున్నట్లుగా మీ నవ్వు ద్వారా మీ ఆనందాన్ని వ్యక్త పరచండి.-"శిశువు మాట్లాడగలదు!"

**కృత్యం ప్రాధాన్యత:** కమ్యూనికేషన్ను ప్రోత్సహిస్తుంది, సంరక్షకుడు మరియు శిశువు సంబంధాన్ని బలోపేతం చేస్తుంది మరియు శిశువు యొక్క స్వర అభివృద్ధిని ఉల్లాసంగా ప్రోత్సహిస్తుంది.

## శిశువుతో మాట్లాడటం



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- శిశువుకు ఎదురుగా ఉండి కొత్త ధ్వని చేయండి.
- శిశువు పునరావృతం చేస్తుందా లేదా ఏదైనా ధ్వని చేస్తుందా అని వేచి చూడండి.
- శిశువు చేసే ధ్వనులకు ప్రతిస్పందిస్తూ, మరొక ధ్వని కోసం ఓపికగా వేచి ఉండండి.
- వీటిని బాగా ఆస్వాదించండి మరియు త్వరలో మీరు మీ చిన్న పిల్లవాడితో సంభాషిస్తారు.

**కృత్యం ప్రాధాన్యత:** భాషా అభివృద్ధిని పెంచుతుంది, కమ్యూనికేషన్ను ప్రోత్సహిస్తుంది మరియు సంరక్షకుడు మరియు శిశువు మధ్య పరస్పర ఆకర్షణీయమైన సంభాషణను సృష్టిస్తుంది.

**5**
**నెలలు**

## దుస్తులు ధరించడం - సరదా

**వస్తువులు:** శిశువు చొక్కా, దుస్తుల పై భాగం లేదా ఇతర దుస్తులు

**దశలు:**



- దుస్తులు ధరింపచేసేటప్పుడు శిశువు తలపై చొక్కా లేదా టాప్ తో మూసి, ''శిశువు ఎక్కడ ఉంది?'' అని అడగండి.
- చొక్కాను క్రిందికి లాగి ఉత్సాహంగా, "ఓహ్ నువ్వు ఇక్కడ ఉన్నావా'' అనాలి.
- అలా చేస్తున్నప్పుడు నవ్వండి మరియు మీ బిడ్డను నవ్విస్తూ తనతో కలిపి నవ్వండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇంద్రియ అనుభవాన్నిమెరుగుపరుస్తుంది, భాషా అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు దుస్తులు ధరించే దినచర్య సంతోషాన్ని కలిగిస్తుంది.

## కలిసి నడవండి

**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**



- శిశువుతో కలిసి ఇంటి చుట్టూ లేదా ఇంటి వెలుపల నడవండి.
- వేర్వేరు విషయాలను మరియు వ్యక్తులను ఎత్తి చూపండి, వాటికి పేరు పెట్టండి.
- నడక సమయంలో సాధారణ కథలు లేదా వివరణలను పంచుకోండి.
- ఆహ్లాదకరమైన నడకను ఆస్వాదించండి మరియు శిశువుతో మాట్లాడండి!

**కృత్యం ప్రాధాన్యత:** భాషా అభివృద్ధిని మెరుగుపరుస్తుంది, పదజాలాన్ని పరిచయం చేస్తుంది మరియు నడక సమయంలో ఉత్తేజకరమైన మరియు పరస్పర వాతావరణాన్ని సృష్టిస్తుంది.

## వేళ్లు & మునివేళ్లు

**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**



- శిశువు దృష్టిని ఆకర్షించేలా వారితో ఆడుకోండి.
- ప్రతి బొటనవేలు మరియు వేలిని విడిగా కదిలించండి
- చిన్న వేలు, ఉంగరపు వేలు, మధ్య వేలు, చూపుడువేలు, బొటనవేళ్ళ గురించి సంతోషకరమైన పద్యం పాడండి!
- శిశువు నవ్వడం చూస్తూ, సంతోషకరమైన వినోదాన్ని ఆస్వాదించండి!

**కృత్యం ప్రాధాన్యత:** శరీర అవగాహనను మెరుగుపరుస్తుంది, కండరాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు సంతోషకరమైన మరియు ఒకరితో ఒకరు పరస్పరం ఆడుకునే సమయానుభవాన్ని కలిగిస్తుంది.

## వేళ్ళు పట్టుకోవటం

**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**



- శిశువు చేతి మధ్యలో మీ వేళ్ళలో ఒకదాన్ని ఉంచండి.
- మీ వేలిని సున్నితంగా పట్టుకోడానికి శిశువును ప్రోత్సహించండి.
- నెమ్మదిగా మీ వేలిని వెనక్కి లాగి, శిశువు పట్టుకుందో లేదో చూడండి.
- పట్టుకోవడంలో శిశువు సాధించిన విజయాన్ని ప్రశంసించండి.

**కృత్యం ప్రాధాన్యత:**సూక్ష్మ కండరాల నైపుణ్యాలను బలోపేతం చేస్తుంది, చేతి–కంటి సమన్వయాన్ని ప్రోత్సహిస్తుంది మరియు శిశువు యొక్క పట్టును అభివృద్ధి చేయడానికి సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**6**
**నెలలు**

## బిడ్డతో మృదువైన పదాలు



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- మృదువైన మరియు సున్నితమైన పదాలను ఉపయోగిస్తూ మీ పిల్లలతో మాట్లాడటంలో నిమగ్నం అవ్వండి.
- పిల్లలు మాట్లాడే మాటలు "బేబీ టాక్స్," హావభావాలు మరియు చేసే ధ్వనులను శ్రద్ధగా వినండి.
- మీ బిడ్డతో సంభాషించటానికి సున్నితంగా ప్రతిస్పందించండి.
- శ్రద్ధతో చేసే సంభాషణ ద్వారా ఏర్పడిన బంధాన్ని ఆస్వాదించండి!

**కృత్యం ప్రాధాన్యత:** సున్నితత్వం మరియు ప్రతిస్పందనను మెరుగుపరుస్తుంది, సంరక్షకుని–పిల్లల బంధాన్ని బలపరుస్తుంది, పోషణ మరియు సహాయక వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.

## కలిసి పాట పాడండి



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- బిడ్డకు ఇష్టమైన పాట లేదా లాలిపాటని ఎంచుకోండి.
- బిడ్డ కళ్ళలోకి చూస్తూ ఎంచుకున్న స్వరాన్ని మృదువుగా పాడండి.
- మీ స్వరం గురించి సిగ్గుపడకుండా పాడటంలోని ఆనందాన్ని అనుభవించండి.
- శిశువు యొక్క ప్రతిచర్యలను గమనించండి. ప్రేమతో మరియు చిరునవ్వులతో ప్రతిస్పందించండి.
- సంగీతంలోని మాయ ద్వారా ఈ ప్రత్యేక బంధ సమయాన్ని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** భాష అభివృద్ధి, భావోద్వేగ అనుబంధం మరియు వినినవాటిని గుర్తుపట్టటాన్ని పెంపొందిస్తుంది.

## బుగ్గలతో బెలూన్స్



**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**

- మీ పిల్లల బట్టలు మార్చిన తర్వాత, మీ బుగ్గలను బెలూన్ లాగా పెట్టండి.
- "ఫాట్" శబ్దం చేయడానికి మీ పిల్లల పాదాలను మీ బుగ్గలపై ఉంచండి.
- మీ పిల్లల దృష్టిని ఆకర్షించడానికి వివిధ ధ్వనులు చేయండి మరియు ఫన్నీగా ముఖాన్ని పెట్టండి.
- మీ పిల్లలతో సరదాగా గడిపే సమయాన్ని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** కళ్ళ పరిశీలనా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, ప్రతిస్పందనను ప్రోత్సహిస్తుంది మరియు సంభాషణ నైపుణ్యాలను బలపరుస్తుంది.

## ఊయల ఊపే సమయం



**వస్తువులు:** మృదువైన వస్త్రం లేదా దుప్పటి.

**దశలు:**

- ఇంట్లో మృదువైన వస్త్రాన్ని ఉపయోగించి సున్నితమైన ఊయలను తయారుచేయండి.
- బిడ్డను సురక్షితమైన ముడితో బాగా కట్టిన ఊయలలో ఉంచండి.
- సుతారమైన కదలికలతో బిడ్డను ప్రేమగా ఊయలలో ఊపండి.
- ఊయల ఊపుతున్నంతసేపూ బిడ్డతో చిరునవ్వులు, నవ్వులు పంచుకోండి.
- బిడ్డకు సౌకర్యవంతమైన మరియు సురక్షితమైన అనుభవాన్ని అందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** భద్రతా భావాన్ని పెంపొందిస్తుంది, బంధాన్ని ప్రోత్సహిస్తుంది మరియు బిడ్డలో సమతుల్య భావాన్ని పెంచుతుంది.

## 7 నెలలు

### బిడ్డతో దొంగాట ఆడటం

**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**



- చేతులతో ముఖాన్ని కప్పుకుని, ''అమ్మ ఎక్కడ ఉంది?'' అని అడగండి.
- చేతులు తెరిచి, ఆనందంగా, ''బూ!ఇక్కడే ఉన్నాను!'' అని తెలియచేయండి.
- బిడ్డ మిమ్మల్ని కనుగొన్న ప్రతిసారీ బిడ్డతో నవ్వును పంచుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** దృశ్య నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది, బిడ్డతో దొంగాట ఆడటం ద్వారా సంతోషకరమైన బంధం అనుభవాన్ని కలిగించటమే కాక వస్తువు/మనిషి అక్కడే ఉన్న భావాన్ని పెంపొందిస్తుంది.

### బంతిని చేరుకోవడం

**వస్తువులు:** మృదువైన, తేలికపాటి బంతి

**దశలు:**



- బిడ్డను వెల్లకిలా లేదా బోర్ల పడుకోబెట్టి, దగ్గరలో మృదువైన బంతిని ఉంచండి.
- బంతి అందే దూరంలో, నెమ్మదిగా అటు ఇటు త్రిప్పండి.
- ఉత్సాహంతో బంతిని తాకేలా బిడ్డను ప్రోత్సహించండి.
- బంతిని తాకడానికి లేదా పట్టుకోవడానికి బిడ్డ చేసే చిన్న ప్రయత్నాలను కూడా ఉత్సాహంగా ఆస్వాదించండి.
- బిడ్డను ఉల్లాసభరితంగా ఉంచటానికి బంతితో చేసే కదలికను పునరావృతం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల కండర నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, పట్టుకునే కదలికలను ప్రోత్సహిస్తుంది మరియు చేతి-కంటి సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది.

### పెదవి కదలికలు

**వస్తువులు:** ఏమి లేదు.

**దశలు:**



- దుస్తులు ధరింపచేసేటప్పుడు మీ బిడ్డ చేసే "ఆ, ఎస్, ఎస్, ఈ, ఎస్, ఎస్, ఊ, ఎస్, బీ, ఎస్, ఎస్" వంటి ధ్వనులను తిరిగి మీరు కూడా చేయండి.
- మీ బిడ్డ అనుకరణకు ఎలా స్పందిస్తాడో గమనించండి, పునరావృతం చేయమని బిడ్డని ప్రోత్సహించండి!
- మీ పిల్లల వేళ్ళను మీ పెదవులపై ఉంచండి, వారికి కదలికలు మరియు కంపనాలను అనుభూతి చెందడానికి వీలు కల్పించండి.
- ఉల్లాసభరితమైన మరియు పరస్పర అనుభవం కోసం వివిధ ధ్వనులను కలిపి అన్వేషించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇంద్రియ అవగాహనను పెంచుతుంది, భాషపై అవగాహన పెరగటం, సంరక్షకుడు మరియు పిల్లల మధ్య సంబంధం బలోపేతం అవుతుంది.

### స్నాన సమయం — సరదా

**వస్తువులు:** ప్లాస్టిక్ కంటైనర్ లేదా కప్పు, నీరు

**దశలు:**



- స్నానం చేసే సమయంలో నీటిని సున్నితంగా ఎలా చల్లాలో బిడ్డకు చూపించండి.
- బకెట్ లో నీళ్ళు నింపి, "పూర్తి" అని చెప్పి, ఆపై స్నానం అయిన తరువాత "ఖాళీ" అని చూపించి చెప్పాలి.
- మీ సహాయంతో మరల మరల ప్రయత్నించటానికి బిడ్డను ప్రోత్సహించండి.
- ప్రతి అనుభవాన్ని ఆస్వాదిస్తూ, బిడ్డతో కలిసి సంతోషకరమైన సమయాన్ని గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్నాన సమయం ఒక ఉల్లాసభరితమైన అభ్యాస అనుభవంగా మారుతుంది, నిండు మరియు ఖాళీ భావనలను నేర్పించటం, ఇంద్రియ అన్వేషణను పెంచుతుంది.

8 నెలలు

## ధ్వనిని గుర్తించడం

**వస్తువులు:** ధ్వనులు చేసే గృహ వస్తువులు (ఉదా: ప్లేట్, కప్పు, గిన్నె మొదలైనవి)



**దశలు:**

- పళ్ళెం వంటి ధ్వని చేసే గృహ వస్తువును ఉపయోగించి మీ పిల్లలతో ఆడుకోండి.
- ఒక మూతపై సున్నితంగా కొడుతూ, చుట్టూ తిరుగుతూ, మీ పిల్లల ప్రతిచర్యలను గమనించండి.
- ధ్వనిని అనుసరించడానికి పిల్లవాడు తల కదిలిస్తే గమనిస్తూ, వారి దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించండి.
- ధ్వని ఎక్కడ నుండి వస్తుందో పిల్లలు గుర్తించినప్పుడు నవ్వుతూ వారిని ప్రశంసించండి.

**కృత్యం ప్రాధాన్యత:** వినే నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, పరిశీలనను ప్రోత్సహిస్తుంది మరియు సంతోషకరమైన పరస్పర సంభాషణను ప్రోత్సహిస్తుంది.

## స్పిన్నింగ్ గాజులు

**వస్తువులు:** మందపాటి ప్లాస్టిక్ లేదా లోహపు గాజు



**దశలు:**

- బిడ్డతో కూర్చుని, మందపాటి గాజును వారి ముందు పట్టుకోండి.
- పిల్లవాడి కళ్ళను కట్టి పడేసే విధంగా గాజును సున్నితంగా తిప్పండి,
- తిరుగుతున్న గాజును పట్టుకోడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- బిడ్డ గాజును పట్టుకోవటానికి చేసిన ప్రయత్నాలను ఉత్సాహంగా ప్రశంసించండి.
- తిప్పే కదలికలను పునరావృతం చేయండి, ఇది సంతోషకరమైన మరియు పరస్పర సంభాషణ అనుభవంగా మారుతుంది.

**కృత్యం ప్రాధాన్యత:** చేతి–కంటి సమన్వయం, దృశ్య అనుసరణ మరియు చేరుకునే నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది.

## కొత్త ధ్వనులను పునరావృతం చేయడం

**వస్తువులు:** ఏమి లేదు.



**దశలు:**

- బిడ్డ ఎదురుగా కూర్చొని కళ్ళలోకి చూస్తూ నవ్వండి.
- బిడ్డకు ఇంకా తెలియని కొత్త ధ్వనిని పరిచయం చేయండి.
- బిడ్డకోసం కొత్త ధ్వనిని నెమ్మదిగా చాలాసార్లు పునరావృతం చేయండి.
- ధ్వనిని అనుకరించడానికి మరియు పునరావృతం చేయడానికి బిడ్డను ప్రోత్సహించండి, వారు అలా చేసినప్పుడు వారిని బాగా ప్రశంసించండి!

**కృత్యం ప్రాధాన్యత:** భాషాభివృద్ధిని పెంపొందిస్తుంది. అనుకరణను ప్రోత్సహిస్తుంది మరియు బిడ్డకు ఆహ్లాదకరమైన మరియు పరస్పర అభ్యాస అనుభవాన్ని కలిగిస్తుంది.

## దుస్తులు వేసేటప్పుడు సంభాషణ

**వస్తువులు:** పిల్లల దుస్తులు



**దశలు:**

- ప్రతి వస్తువును గురించి దుస్తులు ధరింపచేసేటప్పుడు బిడ్డతో మాట్లాడండి, ఉదాహరణకు, "నీకు చొక్కా వేద్దాం".
- దుస్తులు ధరింపచేసేటప్పుడు శరీర భాగాల పేర్లు చెప్పండి. ఉదాహరణకు "మీ చేతిని పైకి ఎత్తండి".
- అదనపు వినోదం కోసం ఆటలు ఆడండి.

**కృత్యం ప్రాధాన్యత:** భాషాభివృద్ధిని మెరుగుపరుస్తుంది, శరీర భాగాలను పరిచయం చేస్తుంది, ఆహ్లాదకరమైన మరియు పరస్పర సంభాషణతో దుస్తులు ధరింపచేసే దినచర్యను బిడ్డకు కలిగిస్తుంది.

## 9 నెలలు

### పడవేయడం సరదాగా ఉంటుంది!



**వస్తువులు:** సురక్షితమైన వస్తువు( ఉదాహరణ; బంతి, నలిపిన కాగితం)

**దశలు:**

- మీ బిడ్డకు బంతి లేదా నలిగిపోయిన కాగితం వంటి సురక్షితమైన వస్తువును పట్టుకుని పడవేయడానికి ఇవ్వండి.
- ఆ వస్తువును కింద పడవేయటానికి పిల్లవాడిని అనుమతించండి. బంతి కింద పడి పైకి లేస్తుంది అని, కాగితం క్రిందే ఉంటుందని చెప్పండి.
- ఈ ప్రక్రియను పునరావృతం చేయడానికి మరియు వివిధ వస్తువులతో ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** చేతి మరియు కంటి సమన్వయాన్ని అభివృద్ధి చేస్తుంది. కార్యకారణ సంబంధాన్ని పరిచయం చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు వినోదం మరియు ఇతరులతో కలిసి ఆడుకునే వాతావరణం ఏర్పడుతుంది.

### దొర్లించుట మరియు అందుకొనుట



**వస్తువులు:** చిన్న ప్లాస్టిక్ సీసా, నీరు, మెరిసే కాగితం

**దశలు:**

- స్పష్టంగా కనిపించే ఒక చిన్న ప్లాస్టిక్ బాటిల్ ని శుభ్రంచేసి దానిని సగం వరకూ నీటితో నింపాలి.
- అందులో చిన్నచిన్న మెరిసేకాగితం ముక్కలనువేసి సీసా మూతని గట్టిగా బిగించాలి.
- ఆ సీసాను పిల్లవాడి నుండి దూరంగా దొర్లించాలి.
- పిల్లవాడిని ముందుకు జరిగి సీసాను అందుకునే విధంగా ప్రోత్సహించాలి.
- పిల్లవాడు సీసాను అందుకోగానే అభినందించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లవాడిలో ప్రాకటం మరియు అందుకునే నైపుణ్యాలు, స్థూలకండరాల అభివృద్ధి జరుగుతుంది.

### క్రియా పదాలు మరియు క్రియా ధ్వనులు



**వస్తువులు:** గిలక్కాయ

**దశలు:**

- ఏదైనా సురక్షితమైన వస్తువు తీసుకుని మీ బిడ్డతో పాటు కూర్చుని ఆ వస్తువును కదిలించడానికి, విసరడానికి మరియు త్రిప్పడానికి ప్రోత్సహించాలి.
- మీ బిడ్డ చేస్తున్న కొత్త ధ్వనులను గమనించి, బిడ్డతో 'నువ్వు గిలక్కాయను కదిలించి ధ్వనులు చేశావు' అని సంభాషించండి.
- పిల్లలకు ఆటను వివరించడానికి 'చుక్ చుక్ చుక్ చుక్' వంటి క్రియా పదాలు మరియు క్రియా 'ధ్వనులను సృష్టించి, ఆ ధ్వనులు, పదాలు పిల్లలు పలికే విధంగా ప్రోత్సహించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** దీని ద్వారా ఇంద్రియ గ్రహణ మరియు భాషాభివృద్ధి మెరుగుపడుతుంది.

### భోజన సమయంలో సంభాషణలు



**వస్తువులు:** పిల్లల ఆహారం

**దశలు:**

- ఆహారం తినిపించే సమయంలో వారికి పెడుతున్న ఆహార పదార్థాల గురించి పిల్లలతో సంభాషించండి.
- పిల్లలు కోరుతున్న సూచనలలో ప్రత్యేకంగా ఎక్కువ కావాలని కనిపించినట్లయితే వాటికి నవ్వుతూ ప్రతిస్పందించాలి.
- భోజన సమయంలో సంతోషంగా ఉంచడానికి మరియు సానుకూలమైన వాతావరణం కల్పించడానికి పిల్లలతో మాట్లాడుతూ తినిపించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వలన భాషాభివృద్ధి మెరుగుదల, ఆహారం పట్ల సానుకూల భావన మరియు సంరక్షకులకు, పిల్లలకు మధ్య అనుబంధం దృఢమవుతుంది.

## 10 నెలలు

### లోపల మరియు బయట



**వస్తువులు:** ఒక చిన్న మగ్గు లేదా పాత్ర మరియు నీరు

**దశలు:**

- పిల్లలకు వారు పట్టుకోగలిగిన స్పష్టమైన చిన్న ప్లాస్టిక్ బాక్స్ లేదా సీసాను మరియు సురక్షితమైన చిన్న వస్తువులను అందించండి.
- పిల్లలకు బాటిల్ లో వస్తువుల్ని లోపలికి ఎలా పెట్టాలో చూపిస్తూ 'లోపల' అని తెలియచెప్పాలి.
- పిల్లలకు వారే వస్తువులను ప్లాస్టిక్ బాటిల్ లో పెట్టే విధంగా 'లోపల' అనే పదాన్ని నొక్కి చెప్పాలి.
- 'బయట' అని పిల్లలకు చెప్పి బాటిల్ లో ఉన్న వస్తువును కదిలించి బయటకు తీయడానికి పిల్లవాడికి సహాయం చేయండి.
- పిల్లవాడు విజయవంతంగా ఒక వస్తువుని బాటిల్ లోపల పెట్టినప్పుడు అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండరాల చలన నైపుణ్యాలు మరియు కండరాల అభివృద్ధి, చేతి మరియు కంటి సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది.

### ముడి విప్పుట



**వస్తువులు:** మృదువైన రుమాలు

**దశలు:**

- మృదువైన రుమాలను తీసుకుని వదులుగా ముడి వేయండి.
- ముడి వేసిన రుమాలును నవ్వుతూ బిడ్డకు అందించండి.
- రకరకాల కొత్త పద్ధతులలో రుమాలు ముడిని విప్పడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- ముడి విప్పుటకు బిడ్డ చేసే ప్రయత్నాలను, ఏకాగ్రతను అభినందించండి.
- బిడ్డ, రుమాలు ముడి విప్పగానే ఆ విజయాన్ని అందరూ కలిసి జరుపుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండరాల చలన నైపుణ్యాలు, పని పైన దృష్టి మరియు సమస్య పరిష్కార నైపుణ్యం, అభిజ్ఞకౌశలం మరియు ఆత్మవిశ్వాసం ఇనుమడించుట మొదలైనవి.

### ఫన్ యాక్షన్ సాంగ్



**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**

- మీకు నచ్చిన పాటలు పాడుతున్నప్పుడు బిడ్డతో కలిపి పాటకు తగిన యాక్షన్స్ చేస్తూ పాట పాడాలి.
- బిడ్డను మీతో పాటు కలిపి యాక్షన్ చేస్తూ పాట పాడే విధంగా ప్రోత్సహించాలి.
- రెండు చేతులు, తెరవటం మూయటం, చప్పట్లు కొట్టడం, ఒడిలో చేతులతో కొట్టటం వంటి చర్యలను చేయాలి.
- అభినయ గీతాల ద్వారా పిల్లలతో కలిసి ఉత్సాహభరితంగా కలిసి ఆడుకుంటూ సమయం గడపాలి.
- ఈ ప్రక్రియను వీలైనప్పుడల్లా పునరావృతం చేయాలి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ ప్రక్రియ ద్వారా సమన్వయము, అనుకరించే నైపుణ్యాలు మరియు ఇంద్రియాల పనితీరు మెరుగుపడుతుంది.

### కుటుంబ సభ్యుల పేర్లు చెప్పటం



**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**

- కుటుంబంలో 'అమ్మ' 'నాన్న' 'అక్క' వంటి వరుసలను కుటుంబ సభ్యులను చూపుతూ బిడ్డకు పరిచయం చేయండి.
- మీ బిడ్డతో మాట్లాడేటప్పుడు "బంతిని లక్ష్మికి ఇవ్వు" వంటి పేర్లను ఉపయోగిస్తూ చెప్పండి.
- పలకటానికి తేలికగా ఉండే కుటుంబ సభ్యుల పేర్లను బిడ్డతో చెప్పించడం ద్వారా అనుకరణను ప్రోత్సహించండి.
- నేర్చుకోవడాన్ని ఆకర్షణీయంగా చేయడానికి చిరునవ్వులతో పేర్లను మరల మరల చెప్పండి.

**కృత్యం ప్రాధాన్యత:** కుటుంబ సభ్యుల పేర్లను పరిచయం చేయడం ద్వారా ప్రారంభ భాషాభివృద్ధి, సమాజం పట్ల అవగాహన, బిడ్డకు కుటుంబానికి మధ్య బంధం బలోపేతం అవుతుంది.

## 11 నెలలు

### స్నానం చేసే సమయంలో నీరు పోయడం

**వస్తువులు:** ఒక చిన్న మగ్గు లేదా పాత్ర మరియు నీరు



**దశలు:**

- స్నానం చేసే సమయంలో బిడ్డకు ఒక చిన్న మగ్గు లేదా పాత్రను అందించండి.
- పాత్ర నుండి మగ్గులోకి నీళ్లు ఎలా తీసుకోవాలో మరియు నీళ్లు ఎలా పోయాలో బిడ్డకు చూపించండి.
- బిడ్డ సొంతంగా మగ్గులోకి నీరు తీసుకొని పోసే విధంగా ప్రోత్సహించండి.
- ఈ స్నానం చేసే సమయాన్ని నవ్వుతూ, సరదాగా బిడ్డతో కలిసి గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ స్నానం చేసే సమయంతో పిల్లలకు ఒక సానుకూల అనుబంధం ఏర్పడుతుంది. ఈ కృత్యం పిల్లలకు మిగతా పనులకంటే భిన్నంగా సరదాగా తోస్తుంది. దీంతో పాటు ఇంద్రియాల పనితీరు మరియు చలన కండరాల అభివృద్ధి జరుగుతుంది

### పేర్చుట మరియు పడేయటం

**వస్తువులు:** ఒకే పరిమాణం గల 3 ఆట వస్తువులు.



**దశలు:**

- మీరు ఆట వస్తువులను ఒకదాని మీద ఒకటి పేర్చి, పేర్చిన ప్రతిసారీ పైన పెట్టాలని బిడ్డకు చెబుతూ వస్తువుని పేర్చే క్రమాన్ని బిడ్డకు చూపించాలి.
- బిడ్డ ఆట వస్తువులను పేరుస్తున్నప్పుడు ఆ చిట్టి చేతులకు తల్లి సహాయం అందించాలి.
- మీ బిడ్డ చివరి వస్తువును పైన ఉంచినప్పుడు వారిని దగ్గరకు తీసుకొని సంతోషాన్ని వ్యక్తం చేయాలి.
- పేర్చిన వస్తువులను బిడ్డ వాటిని కదిలించి పడవేసేలా ప్రోత్సహించాలి. ఆ పనిని బిడ్డతో కలిసి సరదాగా ఆనందించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యాలు బిడ్డలో చలనకండరాల అభివృద్ధికి, కంటి చేతి సమన్వయానికి మరియు సమతుల్యత కొరకు ఉపయోగపడుతుంది. బిడ్డను దగ్గరకు తీసుకుని బిడ్డ విజయాన్ని అందరూ కలిసి జరుపుకోవడం వలన బిడ్డలో ఆత్మవిశ్వాసం పెరిగి నేర్చుకోవడం అనేది సరదాగా మారుతుంది.

### కథ సమయం

**వస్తువులు:** ఏమీ లేదు (డైపర్ మార్చే సమయం)



**దశలు:**

- బిడ్డకు డైపర్ మార్చే సమయంలో బిడ్డ రెండు చేతులను పట్టుకుని తల వరకు చాచండి.
- ప్రపంచంలో అతి పొడవైన బిడ్డ గురించి సరదాగా కథ చెప్పడం ప్రారంభించండి.
- కథ చెప్పేటప్పుడు ఆకర్షణీయమైన మరియు ఉల్లాసభరితమైన స్వరాన్ని ఉపయోగిస్తూ బిడ్డ ఎంత పొడుగ్గా ఉన్నాడో వర్ణిస్తూ కథ చెప్పాలి.
- సమయం ఉన్న ప్రతిసారీ బిడ్డకు కథను మరలా మరల చెప్పే అనుభవాన్ని ఆస్వాదిస్తూ ఆనందించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** కథ చెప్పడం వల్ల పిల్లలు భాషలో కొత్తపదాలు నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం మెరుగుపడుతుంది.

### ఇది నా ముఖం

**వస్తువులు:** ఏమీ లేదు.



**దశలు:**

- బిడ్డతో పాటు కూర్చుని బిడ్డ ముఖంలోని ప్రతి అవయవాన్ని వేలితో చూపిస్తూ వాటిని ఏమని పిలుస్తారో బిడ్డకు తెలియజేయాలి. ఉదా: కన్నువైపు చూపిస్తూ ఇది కన్ను అని బిడ్డకు తెలియజేయాలి.
- వేలితో బిడ్డ కన్ను వైపు వేలితో చూపిస్తూ కన్ను అని పలికే విధంగా బిడ్డను ప్రోత్సహించాలి.
- కన్ను, ముక్కు, నోరు మొదలగునవి చెప్పినట్లుగా ఇతర అవయవాలను కూడా బిడ్డకు పరిచయం చేస్తూ వాటిని పలకమని చెప్పాలి.
- బిడ్డ వారి శరీర అవయవాలను తాకి పలకడానికి ప్రయత్నం చేసినప్పుడు అభినందించాలి. ఇదే విధిగా ప్రతి అవయవానికి మరల మరల బిడ్డ చెప్పే విధంగా చేయాలి.

**కృత్యం ప్రాధాన్యత:** శరీర భాగాలు పరిచయం, జ్ఞానేంద్రియాల గురించి తెలుసుకోవడం జరుగుతుంది. ఈ కృత్యం ద్వారా బిడ్డ అవయవాన్ని తాకి గుర్తించడాన్ని ప్రోత్సహించాలి.

**12**
**నెలలు**

## దాచటం మరియు కనుగొనటం

**వస్తువులు:** బేబీ బొమ్మ లేదా మెత్తటి వస్తువులు ప్లాస్టిక్ పాత్ర లేదా ప్లాస్టిక్ కప్



**దశలు:**

- బొమ్మతో మరియు ప్లాస్టిక్ పాత్ర లేదా కప్పుతో బిడ్డను ఆడుకోనివ్వండి.
- బిడ్డ గమనిస్తున్నప్పుడు బొమ్మను ఒక పాత్ర కింద దాచి పెట్టండి.
- బొమ్మ ఎక్కడుంది అని బిడ్డను అడగండి. పాత్ర పైకి లేపి బొమ్మను కనుగొనే విధంగా బిడ్డను ప్రోత్సహించండి మరియు బొమ్మను కనుగొనగానే బిడ్డని అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఒకసారి విన్న, చూసిన వస్తువును అక్కడ లేకపోయినా ఆ ప్రదేశంలో ఉన్నట్లుగా, విన్నట్లుగా బిడ్డ అనుకోవటం. ఈ కృత్యం వలన కండరాల అభివృద్ధితో పాటు వస్తువులు, ప్రదేశాలు, ఆకారాల పట్ల అవగాహన పెరుగుతుంది.

## స్వయంగా తినే ప్రక్రియ

**వస్తువులు:**పిల్లలకు అనుకూలమైన ఆహార పదార్థాలు



**దశలు:**

- పిల్లలు తేలికగా పట్టుకోగలిగే మరియు అనుకూలమైన ఆహార పదార్థాలను తయారుచేయాలి.
- ఆహార పదార్థాలను బిడ్డ అందుకోగలిగే దూరంలో ఉంచాలి.
- బిడ్డ ఆహారం దగ్గరకు వెళ్లి ఆహారాన్ని తన చేతులతో తీసుకునే విధంగా ప్రోత్సహించాలి.
- బిడ్డ స్వయంగా తింటున్న ప్రతి ప్రయత్నాన్ని చిరునవ్వుతో సానుకూల పదాలతో ప్రతిస్పందించాలి.
- బిడ్డని తన చేతి స్పర్శను అనుభూతి చెందనివ్వాలి. అవసరమైతే బిడ్డకు ఎలా సొంతంగా తినాలో మృదువుగా మార్గదర్శకత్వం ఇవ్వాలి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వల్ల బిడ్డలో స్వాతంత్ర్యం మరియు ఆహారంతో సానుకూల అనుబంధం ఏర్పడుతుంది. సొంతంగా తినడం నేర్చుకోవడం వల్ల తనలో సాధించిన భావన పెంపొందుతుంది.

## నేను చదవగలను

**వస్తువులు:** రంగు రంగుల బొమ్మల కార్డ్స్ లేదా బొమ్మల పుస్తకం



**దశలు:**

- రంగురంగుల బొమ్మల కార్డ్స్ లేదా ఆకర్షణీయమైన బొమ్మల పుస్తకాన్ని ఎంచుకోండి.
- బిడ్డతోపాటు కూర్చుని వారికి బొమ్మలను ఒకదాని తర్వాత ఒకటి చూపించండి.
- తేలికగా అర్థమయ్యే పదాలతో బిడ్డకు బొమ్మలను వివరించండి.
- మీరు చూపించే బొమ్మలను, చెప్పే పదాలను బిడ్డ శ్రద్ధగా వినేటట్లు ప్రోత్సహించండి.
- బిడ్డకు బొమ్మలు చూపిస్తున్న సమయంలో నవ్వుతూ ఉత్సాహంతో బొమ్మలను చూపించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** వివిధ రకాల దృశ్య చిత్రాలు, వాటి పదాలను పరిచయం చేయడం ద్వారా బిడ్డలో అభిజ్ఞ కౌశలం మెరుగు పడడంతో పాటు సరదాగా భాషని నేర్చుకోవడంలో సహాయపడుతుంది.

## ఇంటి గురించి తెలుసుకోవడం

**వస్తువులు:** ఏమీ లేవు.



**దశలు:**

- బిడ్డతో కలిసి ఇంటి చుట్టూ చిన్నపాటి నడకను కొనసాగించాలి.
- మీ బిడ్డకు రకరకాల వస్తువుల్ని, మనుషులని చూపిస్తూ వాటి గురించి మాట్లాడండి.
- మీరు గమనించే విషయాలను బిడ్డతో పంచుకోండి. ఉదాహరణకు: చెట్టును చూపిస్తూ చెట్టు మీద ఉన్న అందమైన పక్షిని గమనించమని బిడ్డతో చెప్పండి.
- మీ బిడ్డకు ఇష్టమైన వస్తువులను కనిపెట్టి, వాటి గురించి మాట్లాడండి మరియు వాటి మీద బిడ్డ నిమగ్నం అయ్యేలా ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వలన బిడ్డలో భాషాభివృద్ధి, కొత్త పదాల పరిచయం మరియు ఇంటిలో ఉత్తేజ భరతమైన , కలిసి చర్చించుకునే వాతావరణం ఏర్పడుతుంది.

## 13 నెలలు

### బేబీ యొక్క బేబీ



**వస్తువులు:** బొమ్మ లేదా మృదువైన బొమ్మ

**దశలు:**

- బిడ్డకు చూపించటం కోసం బొమ్మను కౌగిలించుకుని ఊపండి.
- బొమ్మను బిడ్డకు ఇచ్చి దానిని కౌగిలించుకుని ఊపటానికి సహాయం చేయండి.
- బిడ్డను పొగడండి. ఉదాహరణకు, "నువ్వు బిడ్డను ప్రేమిస్తున్నావు, చాలా బాగుంది" అని.

**కృత్యం ప్రాధాన్యత:** అభిజ్ఞా అభివృద్ధిని మెరుగుపరుస్తుంది. ఇంద్రియాలను నిమగ్నం చేసి, పోషణ ప్రవర్తనను పెంపొందిస్తుంది

### చర్యలను అనుకరించటం



**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**

- చర్యల పదాలను ఉపయోగించండి. అవును లేదా కాదు అని చెప్పడానికి మీ తల వంచడం వంటి సంబంధిత చర్యలను చేసి చూపించండి.
- 'వద్దు' అని చెప్పినప్పుడు తల ఊపుతూ, బిడ్డ అనుకరిస్తాడో లేదో చూడండి.పిల్లలు అలా చేసినప్పుడు వారిని అభినందించండి.
- బిడ్డను పైకి ఎత్తేటప్పుడు, 'పైకి' అని చెప్పండి, బిడ్డను కిందకు దించేటప్పుడు, 'కిందకు' అని చెప్పండి.

**కృత్యం ప్రాధాన్యత:**

భాషా అభివృద్ధిని మరియు పదాలను చర్యలతో అనుసంధానించడాన్ని మెరుగుపరుస్తుంది.

### చెంచాతో తిందాం



**వస్తువులు:** పిల్లలకు అనుకూలమైన చెంచా, మృదువైన ఆహారం (ఉదాహరణకు, మెదిపిన బంగాళాదుంపలు, పెరుగు)

**దశలు:**

- పిల్లలకు అనుకూలమైన చెంచా మరియు కొద్ది మొత్తంలో మృదువైన ఆహారం అందించండి.
- చెంచాను ఎలా పట్టుకోవాలో మరియు ఎలా ఉపయోగించాలో చేసి చూపించండి.
- చెంచాను పట్టుకుని నోటి దగ్గరకు తీసుకురావడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- చెంచాతో తినటానికి ప్రయత్నించిన ప్రతిసారీ చిరునవ్వులతో మరింత సానుకూలతతో ప్రోత్సహించండి.
- ఆహ్లాదకరమైన భోజన అనుభవం కోసం అవసరానికి తగినట్లుగా సున్నితంగా చెప్పండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ చలన నైపుణ్యాలను, చేతి-కంటి సమన్వయాన్ని అభివృద్ధి చేస్తుంది మరియు భోజన సమయంతో సానుకూల అనుబంధాన్ని కలిగిస్తుంది.

### కుటుంబ ప్రదేశాల ఆవిష్కరణ



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- ఇంటికి ఉన్న అన్ని మూలల్లో బిడ్డతో కూర్చోండి.
- అన్ని మూలలను చూపించి, ఇంటిలోని ప్రతి స్థలాన్ని ఎలా ఉపయోగిస్తారనే దాని గురించి సంభాషించండి.
- ఇంటిలోని ప్రతి మూలకు మీ సహకారంతో పాకడానికి లేదా నడవడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- మీరు కలిసి అన్వేషించేటప్పుడు మరియు మాట్లాడేటప్పుడు ఉత్సాహం మరియు సానుకూల పదాలను వాడండి.

**కృత్యం ప్రాధాన్యత:** ప్రదేశాలపై అవగాహనను పెంచుతుంది, కదలికలను ప్రోత్సహిస్తుంది, భాషా అభివృద్ధిని పెంచుతుంది మరియు కుటుంబ సంబంధాన్ని ప్రోత్సహిస్తుంది.

## 14 నెలలు

### దాగుడుమూతలు

**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**



- ఇంటి చుట్టూ దాక్కోవటానికి వివిధ ప్రదేశాలను కనుగొనండి.
- సరదాగా దాక్కొని "నేను ఎక్కడ ఉన్నాను?" అని అడగండి.
- దాక్కున్న ప్రదేశాల వైపు పాకేలా చేయడానికి లేదా నడవడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- బిడ్డ మిమ్మల్ని కనుగొన్నప్పుడు సానుకూల పదాలను ఉపయోగించి ఆనందంగా బిడ్డతో గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల చలన నైపుణ్యాలను, ప్రాదేశిక అవగాహనను మెరుగుపరుస్తుంది, ఉత్సుకతను మరియు బంధాన్ని ప్రేరేపిస్తుంది.

### సూచనలను అనుసరించటం

**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**



- "చప్పట్లు కొట్టండి" లేదా "వీడ్కోలు పలకండి" వంటి సాధారణ ఆదేశాలను ఉపయోగించండి.
- ప్రతి చర్యను చేసి చూపించండి మరియు బిడ్డను అనుకరించమని ప్రోత్సహించండి.
- అవసరమైనప్పుడు సున్నితమైన మార్గదర్శకత్వం అందిస్తూ ఆదేశాలను పునరావృతం చేయండి.
- ప్రతి ప్రయత్నాన్ని చిరునవ్వులు, సానుకూల పదాలతో ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:**

భాషా గ్రహణశక్తిని, అనుకరణ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది మరియు సంభాషణను బలోపేతం చేస్తుంది.

### లిటిల్ డ్రమ్మర్

**వస్తువులు:** ప్లాస్టిక్ లేదా లోహపు పాత్ర , పాత్రను కొట్టడానికి వస్తువు (షేకర్ లేదా చెక్క చెంచా)

**దశలు:**



- ఒక ప్లాస్టిక్ లేదా లోహపు పాత్ర మరియు కొట్టడానికి ఒక వస్తువును తీసుకోండి.
- బిడ్డను వస్తువులతో ఆడుకోవడానికి మరియు అన్వేషించడానికి అనుమతించండి.
- 'బ్యాంగ్' అని చెబుతూ పాత్రను కొట్టడానికి బిడ్డకు సహాయం చేయండి.
- బిడ్డ డ్రమ్ము మీద కొడుతూ ఆస్వాదిస్తున్నప్పుడు, ఇద్దరూ కలిసి పాట పాడండి.
- ఉదాహరణకు, "నువ్వు గొప్పవాయిద్యకారుడివి!" అంటూ బిడ్డను పొగడండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇంద్రియ అన్వేషణ పెరుగుతుంది. చేతి-కంటి సమన్వయం మెరుగుపడుతుంది. లయబద్ధమైన ఆట పరిచయంతో, సంగీతపరంగా ఆనందాన్ని కలిగించే ఆట సమయాన్ని సృష్టిస్తుంది".

### వంటగది రాజు/రాణి

**వస్తువులు:** అరటిపండ్లు లేదా పప్పుధాన్యాలు వంటి వంటకి కావలసిన పదార్థాలు

**దశలు:**



- మీరు వంట చేస్తున్నప్పుడు మీ బిడ్డను వంటగదిలో నిమగ్నం చేయండి.
- మీరు ఏమి వండుతున్నారో చర్చించండి, వాసనలు, ధ్వనులు, అల్లికలు మరియు రుచులను వివరించండి.
- తరువాత, అన్వేషించడానికి పిల్లలకు అరటిపండు ముక్క లేదా కొన్ని పప్పుధాన్యాలు ఇవ్వండి.
- వాటిని తాకడానికి, వాసన చూడటానికి మరియు అవసరమైతే, పదార్థాలను రుచి చూడటానికి వారిని ప్రోత్సహించండి.
- వివిధ అనుభూతులు మరియు లక్షణాల గురించి మీ బిడ్డతో మాట్లాడండి.
- కొత్త విషయాలను అన్వేషించడానికి వారి సహజ ఉత్సుకత మరియు ఉత్సాహాన్ని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇంద్రియ అనుభవాలను మెరుగుపరుస్తుంది మరియు వివిధ ఆకృతులు, వాసనలు మరియు అభిరుచులపై అవగాహనను ప్రోత్సహిస్తుంది.

**15 నెలలు**

## మ్యూజికల్ స్టార్ట్ అండ్ స్టాప్

**వస్తువులు:** సంగీతపరికరం లేదా వాయిద్య పరికరం (ఐచ్ఛికం)

**దశలు:**



- పాటలు పెట్టుకుని బిడ్డతో నృత్యం చేయండి.
- పాటను అకస్మాత్తుగా ఆపి, ఆ స్థానంలో కదలకుండా ఉండండి.
- పాట ఆగిపోయినప్పుడు కదలడం ఆపమని బిడ్డను ప్రోత్సహించండి.
- విరామం ఇచ్చినప్పుడు చిరునవ్వులు మరియు సానుకూల పదాలతో ప్రశంసించండి.
- పాట తిరిగి ప్రారంభమైనప్పుడు నృత్యాన్ని తిరిగి ప్రారంభించండి, లయబద్ధమైన ఆట సమయాన్ని సృష్టించండి.

**కృత్యం ప్రాధాన్యత:** శిశువు శారీరక మరియు అభిజ్ఞా అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ధ్వని, కదలిక మరియు ప్రతిస్పందించే ఆటతో నిమగ్నం కావడానికి ఒక సరదా మార్గాన్ని అందిస్తుంది.

## జంతువుల శబ్దాలను చేద్దాం

**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**



- పక్షులకు "ట్వీట్, ట్వీట్" అని, ఆవులకు "మూ" వంటి సాధారణ జంతు ధ్వనులను బిడ్డకు పరిచయం చేయండి.
- ఉత్సాహంతో ధ్వనులను అనుకరించండి మరియు బిడ్డను కూడా అనుకరించమని ప్రోత్సహించండి.
- ప్రతి జంతువుకు సంబంధించిన హావభావాలు లేదా కదలికలను చేయండి.
- చిరునవ్వులు మరియు సానుకూల పదాలతో, అనుకరించడానికి బిడ్డ చేసిన ప్రయత్నాలను ఆస్వాదించండి.
- వివిధ జంతు ధ్వనులను ఇద్దరూ కలిసి సరదాగా అనుకరించండి.

**కృత్యం ప్రాధాన్యత:** శిశువు యొక్క శ్రవణ ఇంద్రియాలను ప్రేరేపిస్తుంది, ప్రారంభ భాషా నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. హావభావాలు మరియు కదలికలను చేర్చడం ద్వారా ఆట సమయానికి ఒక సరదా అంశాన్ని జోడిస్తుంది.

## పిండి తో ఆడుకోవడం

**వస్తువులు:** వివిధ రంగులలో మృదువైన ఆడుకునే పిండి.



**దశలు:**

- బిడ్డకు వేర్వేరు రంగుల వాడుకునే పిండిని ఇవ్వండి.
- వృత్తాలు, చతురస్రాలు మరియు త్రిభుజాలు వంటి సాధారణ ఆకృతులను ఎలా తయారు చేయాలో చూపించండి.
- ఆకారాలను సృష్టించడానికి, పిండిని తాకి అన్వేషించడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- చిరునవ్వులు, సానుకూల మాటలతో వారి ప్రయత్నాలను ప్రోత్సహించండి.
- సృజనాత్మక అనుభవం కోసం, వివిధ ఆకారాలను రూపొందించడానికి కలిసి అన్వేషించండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండరాల నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, ఇంద్రియ అన్వేషణను ప్రోత్సహిస్తుంది మరియు ప్రాథమిక ఆకృతులను పరిచయం చేస్తుంది.

## నేను మీకు ఆహారం ఇస్తాను, మీరు నాకు ఆహారం ఇస్తారు!

**వస్తువులు:** పిల్లలకు అనుకూలమైన ఆహార పదార్థాలు, చిన్న చెంచా



**దశలు:**

- బిడ్డకు అనుకూలమైన ఆహారంతో బిడ్డకు ఎదురుగ, దగ్గరగా కూర్చోండి.
- చిన్న చెంచాతో ఒకరికొకరు తినిపించుకోండి.
- ఆహారం తినిపించుకునే సమయంలో సానుకూల పదాలు మరియు చిరునవ్వులను పంచుకోండి.
- చెంచా పట్టుకుని మీకు తినిపించమని బిడ్డను ప్రోత్సహించండి.
- నవ్వుతూ, ఆనందంగా తినిపించుకున్న భోజన అనుభవాన్ని పంచుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** పంచుకునే అనుభవాల ద్వారా బంధాన్నిపెంపొందిస్తుంది. సూక్ష్మ కండరాల నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. సరదాగా మరియు ఆనందించే పద్ధతిలో ఇవ్వడం, తీసుకోవడం అనే భావనను పరిచయం చేస్తుంది.

## 16 నెలలు

### అద్దంలో ఉన్న ఆ వ్యక్తి ఎవరు ?



**వస్తువులు:** ఇంట్లోని అద్దం ఏదైనా

**దశలు:**

- ఇంట్లోని అద్దం ముందుకు బిడ్డను తీసుకురండి.
- బిడ్డను పట్టుకుని అద్దంలో చూస్తూ, “బిడ్డ ఎక్కడ ఉంది?" అని అడగండి.
- "ఆహ్!అక్కడ బిడ్డ ఉంది!ఎంత తెలివైన పిల్ల“ అంటు అద్దంలోని తన ప్రతిబింబాన్ని తానే తాకేలా బిడ్డను ప్రోత్సహించండి,
- అద్దం ముందు ఇద్దరూ కలిసి వినోదభరితమైన భావ ప్రకటనలు, కదలికలను ప్రదర్శిస్తూ ఆనందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** బిడ్డ తన స్వంత ప్రతిబింబాన్ని కనుగొనటానికి, నేను అనే భావనను పెంపొందటానికి మరియు సంరక్షకుడితో సంతోషకరమైన క్షణాలను అనుభూతి కలిగేలా చేస్తుంది.

### సూచనలు పాటించటం



**వస్తువులు:** బంతి లేదా దువ్వెన వంటి తెలిసిన వస్తువులు

**దశలు:**

- పిల్లల పేరును ఉపయోగించడం ద్వారా మరియు పిల్లలకు సుపరిచితమైన వస్తువులను ఎంచుకోవడం ద్వారా వారిని నిమగ్నం చేయండి.
- "జీనత్, బంతిని తీసుకో " లేదా "జీనత్, దువ్వెన తీసుకురా" వంటి సాధారణ ఆదేశాలు ఇవ్వండి.
- అవసరమైతే మార్గనిర్దేశం చేస్తూ, సూచనలను పాటించమని పిల్లలను ప్రోత్సహించండి.
- పిల్లల ప్రయత్నాలకు చిరునవ్వులతో సానుకూల పదాలతో ప్రశంసించండి.
- ఆహ్లాదకరమైన అభ్యాస అనుభవంగా మార్చడానికి వివిధ వస్తువులు మరియు ఆదేశాలతో పునరావృతం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లల పేరు మరియు సుపరిచితమైన వస్తువుల మధ్య సంబంధం పెంపొందటం, సాధారణ ఆదేశాలను అనుసరించే సామర్థ్యం పెంపొందటం, భాష మరియు అభిజ్ఞా అభివృద్ధికి పునాది వేస్తుంది.

### కుషన్ (దిండ్లు) పర్వతం ఎక్కడం



**వస్తువులు:** పరుపులు లేదా దిండ్లు

**దశలు:**

- మృదువుగా ఉన్న దిండ్లు లేదా పరుపులను ఒకదానిపై ఒకటి సురక్షితంగా ఉండేట్లు పేర్చండి.
- అవసరమైతే మీ సహకారంతో ఎక్కడానికి పిల్లలను ప్రోత్సహించండి.
- ప్రశంసలు మరియు సానుకూల పదాలతో పైకి ఎక్కుతున్న ప్రతి అడుగుకు ప్రశంసించండి.
- ఒకసారి పైకి ఎక్కిన తరువాత, అవసరమైతే తగిన సహాయం ఇస్తూ జాగ్రత్తగా క్రిందకు దిగేలా ప్రోత్సహించండి.
- ఈ ఎక్కి దిగే సాహస సమయంలో చిరునవ్వులు మరియు ఉత్సాహాన్ని పంచుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల చలన కండర నైపుణ్యాలను, ప్రదేశాలపై అవగాహనను మరియు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

### శుభ్రం చేద్దాం



**వస్తువులు:** బాస్కెట్ లేదా బకెట్

**దశలు:**

- బొమ్మలను సేకరించడానికి పెద్ద బుట్ట లేదా బకెట్ను పరిచయం చేయండి.
- బొమ్మలను తీసుకుని పాత్రలో ఉంచమని పిల్లలను ప్రోత్సహించండి.
- బొమ్మలు సర్దుతున్నప్పుడు సానుకూల పదాలతో ప్రశంసించండి.
- ప్రతి బొమ్మను లెక్కించడం మరియు పేరు పెట్టడం ద్వారా దీన్ని ఒక ఆటగా మార్చండి.
- చిరునవ్వులు చిందిస్తూ, బిడ్డను ప్రోత్సహిస్తూ విజయాన్ని జరుపుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఆట తర్వాత శుభ్రం చేసుకోవడం అనేది పిల్లలకు శుభ్రత యొక్క ప్రాముఖ్యతను, మంచి అలవాట్లను పెంపొందించడం మరియు చలన కండర నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడటం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తుంది.

## 17 నెలలు

### అవి ఒకేలా ఉన్నాయా ?

**వస్తువులు:** 2 వివిధ వస్తువుల సెట్లు (2 చెంచాలు మరియు 2 కప్పులు వంటివి)



**దశలు:**

- బిడ్డకు 2 చెంచాలు మరియు 2 కప్పులు చూపించి, వాటి పేర్లను చెప్పండి.
- 2 చెంచాలు 'ఒకేలా ఉన్నాయి' మరియు 2 కప్పులు 'ఒకేలా ఉన్నాయి ' అని చూపించండి.
- బిడ్డకు నాలుగు వస్తువులను ఇచ్చి, ఒకేలా ఉన్న వస్తువులను కలిసి ఉంచమని అడగండి.
- అవసరమైతే సహాయం అందిస్తూ, ఒకేలా ఉన్న వస్తువులను బిడ్డ సరిగ్గా వేరు చేయగలిగినప్పుడు ప్రశంసించండి.

**కృత్యం ప్రాధాన్యత:** అభిజ్ఞా నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది మరియు చేతితో క్రమబద్ధీకరించడం ద్వారా సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహిస్తుంది.

### దానిని వెంట లాగండి

**వస్తువులు:** ఏదైనా వస్తువు లేదా బొమ్మ మరియు చిన్న తీగ ముక్క



**దశలు:**

- చిన్న తీగ ముక్క చివర, వస్తువు లేదా బొమ్మను కట్టండి.
- నడుస్తున్నప్పుడు తీగ ముక్కను పట్టుకుని బొమ్మను లాగుతూ, 'ఇది నా కారు. నేను దానిని లాగగలను. ఒక డ్రైవ్ కోసం వెళ్దాం. వ్రూమ్, వ్రూమ్! " అనండి.
- పిల్లలకు తీగ ముక్కను ఇచ్చి, నడుస్తున్నప్పుడు బొమ్మను లాగమని వారిని ప్రోత్సహించండి.
- పిల్లవాడు నడుస్తూ బొమ్మను లాగినప్పుడు వారిని ప్రశంసించండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల చలన నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, ఊహాత్మక ఆటను ప్రోత్సహిస్తుంది మరియు శారీరక కదలికను ప్రోత్సహిస్తుంది.

### రోజువారీ వస్తువులతో ఆడుతున్నట్లు నటించండి

**వస్తువులు:** ఇంటిలో ఉండే రోజువారీ వాడే వస్తువులు



**దశలు:**

- ఇంటిలోని సురక్షితమైన రోజువారీ వాడే వస్తువులను ఒక దగ్గర పెట్టండి.
- నటనా ఆట ద్వారా ప్రతి వస్తువును ఎలా ఉపయోగించాలో చేసి చూపించండి.
- ఆటను అనుకరించడానికి మరియు వారి సొంత నటనా ఆటలో నిమగ్నం చేయడానికి పిల్లలను ప్రోత్సహించండి.
- వారి ఊహాత్మక ఆటను వివరించడానికి సానుకూల పదాలను ఉపయోగించండి.
- నటన ఆటలో పాల్గొనటం ద్వారా, ఇది ఒకరికొకరు సహకరించుకుని ఆనందించే అనుభవంగా మారుతుంది.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లల ఊహ, అభిజ్ఞా మరియు భాషా అభివృద్ధి ద్వారా సృజనాత్మకత మెరుగుపడుతుంది.

### నిద్రవేళ కథ

**వస్తువులు:** బాస్కెట్ లేదా బకెట్



**దశలు:**

- నిద్రపోయే ముందు చెప్పటానికి హాయినిచ్చే ఒక చిన్న కథను ఆలోచించండి.
- సౌకర్యవంతమైన మరియు నిశ్శబ్దమైన ప్రదేశంలో బిడ్డతో కలిసి గడపండి.
- కథను చెప్పటానికి సున్నితమైన హావభావాలను, స్వరాలను ఉపయోగించండి.
- చిత్రాలు ఉన్న పుస్తకాన్ని ఉపయోగిస్తున్నట్లయితే చిత్రాలను చూపిస్తూ చెప్పండి.
- నిద్రవేళను సూచించడానికి నిత్యకృత్యంగా ప్రశాంతమైన పదబంధంతో ముగించండి.

**కృత్యం ప్రాధాన్యత:** భాషా అభివృద్ధి, భావోద్వేగ సంబంధాన్ని పెంపొందిస్తుంది మరియు నిద్రవేళ చదవాలనే దినచర్యను ఏర్పాటు చేస్తుంది.

## 18 నెలలు

### షాడో ప్లే డిలైట్

**వస్తువులు:** కాంతి మూలం (దీపం లేదా ఫ్లాష్ లైట్), చదునైన ఉపరితలం



**దశలు:**

- మసక వెలుతురు ఉన్న గదిలో దీపం ఏర్పాటు చేయండి.
- సాధారణ వస్తువులను ఉపయోగించి లేదా మీ చేతులతో నీడలను సృష్టించండి.
- నీడను చూడటానికి మరియు అన్వేషించడానికి పిల్లలను ప్రోత్సహించండి.
- నీడలకు పేరు పెట్టి చర్చించండి.
- నీడలను పేర్లతో పిలుస్తూ, వాటిని వెంటాడే సున్నితమైన ఆటలో పాల్గొనండి.

**కృత్యం ప్రాధాన్యత:** కళ్ళతో గమనించే నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఊహా శక్తికి ప్రేరణ ఇస్తుంది. నీడ యొక్క మాయా ప్రపంచాన్ని పిల్లవాడు అన్వేషిస్తున్నప్పుడు పరస్పరం మాట్లాడుకునే చర్యను ప్రోత్సహిస్తుంది.

### శరీర భాగాలను కనుగొనడం

**వస్తువులు:** ఏమీ లేదు.



**దశలు:**

- సౌకర్యవంతమైన మరియు ఉల్లాసభరితంగా బిడ్డతో కూర్చోండి.
- "నీ చేయి ఎక్కడ ఉంది?నీ ముక్కు ఎక్కడ ఉంది "అని బిడ్డను అడగండి,
- చెప్పిన శరీర భాగాలను చూపించడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- చిరునవ్వులతో బిడ్డలు చెప్పినదానిని సానుకూలంగా బలపరుస్తూ ప్రశంసించండి.
- క్రమంగా కొత్త శరీర భాగాలను పరిచయం చేస్తూ, కృత్యాన్ని పునరావృతం చేయండి,

**కృత్యం ప్రాధాన్యత:** నిర్దిష్ట శరీర భాగాలకు అనుసంధానించి పదాలను సరదాగా చెప్పటంతో పిల్లల భాషా అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

### సరదాగా వ్రాయటం

**వస్తువులు:** క్రేయాన్/పెన్సిల్ మరియు కాగితం



**దశలు:**

- బిడ్డతో కూర్చుని, వారు చూస్తున్నప్పుడు పెన్సిల్/క్రేయాన్ను ఉపయోగించి కాగితంపై వ్రాయడి.
- బిడ్డను ఏ చేతిలోనైనా, ఏ విధంగానైనా క్రేయాన్ను పట్టుకోనివ్వండి.
- బిడ్డ చేసే ఏ రకమైన గుర్తులు లేదా గీతలకైనా వారిని ప్రశంసించండి.
- బిడ్డ అనుసరించడానికి సరదాగా వివిధ ఆకారాలను గీయండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండర నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది మరియు సృజనాత్మక వ్యక్తీకరణను పరిచయం చేస్తుంది.

### సంతోషకరమైన పాటల సమయం

**వస్తువులు:** ఏమీ లేదు.



**దశలు:**

- సరళమైన, ఉల్లాసభరితమైన పాటను ఎంచుకోండి.
- బిడ్డతో కూర్చుని లేదా నిలబడి ఉల్లాసభరితంగా ఉండండి.
- ఉత్సాహంగా, ఆనందంగా ఎంచుకున్న పాటను పాడండి.
- పాడటంతో పాటుగా అదనపు వినోదం కోసం చేతులను కదిలించటం లేదా చప్పట్లు కొట్టడం వంటివి చేయండి.
- హావభావాలను అనుకరించమని ప్రోత్సహించడం ద్వారా పిల్లలను నిమగ్నం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** పాట ద్వారా భాషా అభివృద్ధిని ప్రోత్సహించటమే కాక తల్లిదండ్రులు మరియు పిల్లలు కలిసి పాడటంలోని ఆనందాన్ని పంచుకునేటప్పుడు వారి మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.

## 19 నెలలు

### తాకండి మరియు తీసుకురండి

**వస్తువులు:** 3 సాధారణ మరియు సురక్షితమైన వస్తువులు (ఉదాహరణకు, షూ, కప్పు, బంతి)



**దశలు:**

- ఇంట్లో పిల్లలు సులభంగా పొందగలిగే షూ, కప్పు లేదా బంతి వంటి 3 వస్తువుల గురించి ఆలోచించండి.
- పిల్లవాడితో కూర్చుని, ప్రతి వస్తువును మీ వద్దకు తీసుకురావాలని పిల్లవాడిని కోరుతూ ఒక ఆట ఆడండి.
- సరైన వస్తువు తెచ్చినప్పుడు పిల్లలను ప్రశంసించండి.
- ప్రతి వస్తువు పేరు చెప్పమని పిల్లలను ప్రోత్సహించండి, వారు అలా చేసినప్పుడు ప్రశంసించండి!

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల కండర చలన నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, వస్తువుల గుర్తింపును ప్రోత్సహిస్తుంది మరియు భాషా అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

### తెరవండి మరియు మూయండి

**వస్తువులు:** మూత ఉన్న ఖాళీ పెట్టె లేదా కూజా



**దశలు:**

- సురక్షితమైన మూతతో కూడిన దృఢమైన, పెట్టె లేదా కూజాను అందించండి.
- పెట్టె లేదా కూజాను తెరవడం మరియు మూసివేయడం ప్రదర్శించండి.
- ఆ చర్యను అనుకరించమని పిల్లలను ప్రోత్సహించండి.
- వారి ప్రయత్నాలను ప్రశంసించడానికి సానుకూల పదాలను ఉపయోగించండి.
- అదనపు ఆవిష్కరణ కోసం చిన్న, సురక్షితమైన వస్తువులను లోపల ఉంచండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండర చలన నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, కారణం మరియు ప్రభావాన్ని పరిచయం చేస్తుంది, ఇంద్రియ అన్వేషణను ప్రోత్సహిస్తుంది.

### కలిసి ఇంటి పనులు చేయడం

**వస్తువులు:** పిల్లలకు సురక్షితమైన శుభ్రపరిచే వస్తువులు, స్పాంజ్ లేదా చిన్న వస్త్రం.



**దశలు:**

- మీ ఇంటి పనులు చేసే సమయంలో మీతో చేరమని పిల్లలను ఆహ్వానించండి.
- వారితో కూర్చుని, మడతపెట్టే దుస్తులను చూపించి, 'మడత' అనే పదాన్ని పునరావృతం చేయండి.
- శుభ్రపరిచే చర్యలను సరదాగా, నటనా పద్ధతిలో అనుకరించమని పిల్లలను ప్రోత్సహించండి.
- ఇంటి పనులను ఆహ్లాదకరమైన సంభాషణ క్షణాలుగా మార్చండి. దీనిని ఒక దినచర్యగా చేసుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లలను గృహ సంబంధ నిత్యకృత్యాలలో అనుసంధానించటం ద్వారా బాధ్యతను ప్రోత్సహిస్తుంది మరియు ఊహాత్మక ఆటను పెంపొందిస్తుంది.

### పెద్ద మరియు చిన్న వృత్తాలను సరిపోల్చడం

**వస్తువులు:** పెద్ద వృత్తం మరియు చిన్న వృత్తం ఆకారంలో కత్తిరించిన కాగితం లేదా కార్డు బోర్డు



**దశలు:**

- 2 ముక్కల కాగితం లేదా కార్డు బోర్డుపై పెద్ద వృత్తం మరియు చిన్న వృత్తంలను గీయడానికి కప్పులు లేదా గిన్నెలను ఉపయోగించండి.
- ఏదైనా ఒక కాగితం ముక్క నుండి వృత్తాలను కత్తిరించండి.
- 'పెద్ద వృత్తం', 'చిన్న వృత్తం' అనే పదాలను ఉపయోగించి ప్రతి వృత్తాన్ని వివరించండి.
- కాగితంపై ఉన్న వృత్తాల పైన కత్తిరించిన వృత్తాలను ఎలా ఉంచాలో పిల్లలకు జాగ్రత్తగా చూపించండి.
- ఒక సమయంలో ఒకే వృత్తం ఉంచమని పిల్లలకు చెప్పండి.
- పిల్లలు వాటిని సరిగ్గా ఉంచినప్పుడు ప్రశంసించండి.

**కృత్యం ప్రాధాన్యత:** సాధారణ పజిల్స్ ను పరిష్కరించడం ద్వారా అభిజ్ఞా అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. పెద్ద, చిన్న, వృత్తం వంటి కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా పదజాలాన్ని మెరుగుపరుస్తుంది.

## 20 నెలలు

### ఒకేలా ఉన్న వస్తువులను వర్గీకరించడం

**వస్తువులు:** 2 వేర్వేరు వస్తువులకు సంబంధించి ఒక్కొక్కటి 4 చొప్పున (4 కప్పులు, 4 చెంచాలు, 4 ఆకులు మరియు 4 కర్రలు వంటివి)

**దశలు:**



- బిడ్డ తో కూర్చుని, ఆ వస్తువులతో వారిని ఆడుకోనివ్వండి.
- కప్పులు ఎలా 'ఒకేలా' ఉన్నాయో మరియు చెంచాలు ఎలా 'ఒకేలా' ఉన్నాయో (లేదా ఆకులు మరియు కర్రలు) పిల్లలకు చూపించండి.
- వస్తువులన్నిటినీ కలపండి మరియు అన్నీ 'ఒకేలా' ఉన్న వస్తువులను వేరు చేసి ఒక దగ్గర పెట్టమని పిల్లలకు చెప్పండి.
- పిల్లలు అలా చేసినప్పుడు వారిని ప్రశంసించండి. వివిధ వస్తువులతో ఆటను పునరావృతం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** అభిజ్ఞా నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, క్రమబద్ధీకరణ భావనను పరిచయం చేస్తుంది మరియు సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహిస్తుంది.

### కలిసి ఊడ్చుకోవటం

**వస్తువులు:** చీపురు, చేట, చెత్తబుట్ట

**దశలు:**



- ఊడ్చేటప్పుడు మీతో చేరమని మీ బిడ్డను ఆహ్వానించండి, "ఇది కలిసి ఊడ్చే సమయం!" అని చెప్పండి.
- మీరు ఊడ్చేటప్పుడు బిడ్డను చేట పట్టుకోమని అడగండి.
- ఆ దుమ్మును చెత్తబుట్టలో పడేయమని వారిని ప్రోత్సహించండి.
- ఒకరి కోసం ఒకరు చేటను పట్టుకుని కలిసి ఊడ్చుకోవాలి.
- సహాయం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పి, అవసరమైతే పిల్లలకు సానుకూలంగా క్రమశిక్షణ అలవాటు చేయండి,

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లలను రోజువారీ పనులలో నిమగ్నం చేస్తుంది. పరిశుభ్రత మరియు సహకారం పట్ల సానుకూల వైఖరిని పెంపొందిస్తుంది, విలువైన జీవిత నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది.

### చర్యలు మరియు అభినందనలు

**వస్తువులు:** ఏమీ లేదు.

**దశలు:**



- మీరు చెప్పిన చర్యలను చేయమని పిల్లలను ప్రోత్సహించండి.
- కొంచెం దూరం నడిచి, పిల్లవాడికి "బై బై" చెప్పడానికి చేతులు ఊపమని అడగండి.
- పిల్లలకు ఒక వస్తువు ఇచ్చి, వారు 'ధన్యవాదాలు' అని చెబుతారో లేదో చూడండి.
- పిల్లలను 'చప్పట్లు కొట్టమని' అడగండి, వారు చర్యలను సరిగ్గా అనుసరించిన ప్రతిసారీ పిల్లలను ప్రశంసించండి!

**కృత్యం ప్రాధాన్యత:** అనుకరణ మరియు చర్య గ్రహణశక్తి పెరుగుతుంది. భాషా అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఆడుకునే సమయంలో చర్యలకు సంబంధించిన పదాలపై దృష్టి సారించటం వలన ఉల్లాసభరితమైన పరస్పర సంభాషణ సమయాన్ని సృష్టిస్తుంది.

### తలుపులు తెరవడం మరియు మూయడం

**వస్తువులు:** పిల్లల కోసం సురక్షితమైన తలుపు లేదా అల్మారాలు

**దశలు:**



- పిల్లలకు సురక్షితమైన తలుపు లేదా అల్మారాను ఎంచుకోండి.
- తలుపు తెరవడం మరియు మూయడం చూపించండి.
- ఆ చర్యను అనుకరించమని పిల్లలను ప్రోత్సహించండి.
- వారి ప్రయత్నాలను ప్రశంసించడానికి సానుకూల పదాలను ఉపయోగించండి.
- దీనిని "ఓపెన్" మరియు "క్లోజ్" అనే ఉల్లాసభరితమైన ఆటగా మార్చండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండర చలన నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, కారణం మరియు ప్రభావాన్ని పరిచయం చేస్తుంది మరియు ప్రదేశాలపై అవగాహనను పెంపొందిస్తుంది.

## 21 నెలలు

### నటిద్దాం - జంతువులు మరియు పక్షులు

**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**



- మీ బిడ్డకు ఇష్టమైన జంతువుల గురించి మాట్లాడండి. చేతులను ఉపయోగించి పిల్లి మరియు పక్షిలాగా చేసి చూపించండి.
- మీరు మీ బిడ్డ కలిసి గర్జిస్తున్నట్టు, పక్షి కూత లాగా, పిల్లి లాగా 'మ్యావ్' అనే ధ్వనులు చేయండి.
- నేలమీద మీ బిడ్డతో పాటు కూర్చుని జంతువులలాగా నటిస్తూ కలిసి ఆడుకోండి.
- ఈ ఆట సమయాన్ని బిడ్డతో కలిసి నవ్వుతూ, సరదాగా గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వలన పిల్లలలో ఊహాశక్తి, పదజాలం అభివృద్ధి పెరుగుతుంది. తేలికగా, స్నేహపూర్వకమైన జంతువుల ఆట ద్వారా పిల్లలకు ఆనందాన్ని ఇస్తుంది.

### కప్పులతో అంతస్తులు నిర్మాణం

**వస్తువులు:** ప్లాస్టిక్ లేదా లోహాల కప్పులు

**దశలు:**



- ప్లాస్టిక్ లేదా లోహాల కప్పులను సేకరించండి.
- కప్పులను ఒకదానిమీద ఒకటి అంతస్తుల నిర్మాణం లాగా ఎలా పెట్టాలో బిడ్డకు వివరించండి.
- ఆ కప్పుల నిర్మాణాన్ని కదిపి పడవేయటాన్ని బిడ్డతో కలిసి సరదాగా చేయండి.
- బిడ్డను సొంతంగా కప్పుల నిర్మాణాన్ని నిర్మించమని ప్రోత్సహించండి.
- బిడ్డతో కృత్యాన్ని చర్చించి ఆటలో ఉపయోగించే వివరణాత్మక పదాలను గురించి ప్రశ్నలు అడగండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం పిల్లలకు ఆహ్లాదకరమైన మరియు ఆకర్షణీయమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ కృత్యం వల్ల పిల్లలకు కొత్త అంశాలు తెలుసుకోవడానికి, సంభాషణ జరపడానికి మరియు చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచం గురించి అవగాహన పెంపొందుతుంది.

### పైన మరియు క్రింద

**వస్తువులు:** రకరకాల వస్తువులు మరియు ఒక పాత్ర

**దశలు:**



- బిడ్డ రకరకాల వస్తువులు గురించి తెలుసుకునేలా చేయండి.
- బిడ్డకు 'పైన' మరియు 'క్రింద' అనే పదాలను ఉపయోగిస్తూ వస్తువులను పాత్ర పైన మరియు క్రింద ఎలా పెట్టాలో చూపించండి.
- మీరు 'పైన' మరియు 'క్రింద' అనే పదాలను బిడ్డతో చెబుతున్నప్పుడు ఆ పదాలను బిడ్డ సొంతంగా పలుకుతూ వస్తువులను పాత్ర పైన మరియు క్రింద పెట్టే విధంగా ప్రోత్సహించండి.
- బిడ్డ విజయవంతంగా వస్తువులను సరైన స్థలంలో పెట్టినప్పుడు ఉత్సాహకరమైన స్వరంతో అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పైన, క్రింద వంటి పదాలను పరిచయం చేయడం ద్వారా బిడ్డకు వస్తువుల క్రమబద్ధీకరణ మరియు ఏది ఏ ప్రదేశంలో పెట్టాలో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఈ కృత్యం వలన పిల్లలలో అభిజ్ఞా కౌశలం మరియు కండరాల అభివృద్ధి జరుగుతుంది.

### లయబద్ధంగా పాడుట

**వస్తువులు:** ప్లాస్టిక్ పాత్ర, చెంచాలు మరియు తాళాలు.

**దశలు:**



- ఒక ప్లాస్టిక్ పాత్రలో చెంచాలు మరియు తాళాలు ఉపయోగించి ఇంట్లోనే ఒక వాయిద్య పరికరాన్ని తయారు చేయండి.
- వంట చేసే సమయంలో వంట పాత్రలను అటు ఇటు కదపడం ద్వారా వచ్చే ధ్వనులతో ఒక లయబద్ధమైన స్వరాన్ని సృష్టించండి.
- చప్పట్లతో ఒక లయబద్ధమైన ధ్వని చేస్తున్నప్పుడు బిడ్డ అదే రకమైన ధ్వనిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడో లేదో గమనించండి.
- బిడ్డ సొంతంగా రకరకాల ప్రయత్నాలతో ధ్వనులు సృష్టించడానికి అవకాశం ఇవ్వండి. బిడ్డ సృష్టించిన ఆ ధ్వనులను మీరు కూడా అనుసరించండి.
- వివిధ రకాల ధ్వనులు మరియు ధ్వనుల నమూనాలను బిడ్డతో చర్చించండి. పిల్లల దృష్టి మరియు సృజనాత్మకతను ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వలన పిల్లలలో శ్రవణ సామర్థ్యం, కొత్త ధ్వనులు తెలుసుకోవడం, అభిజ్ఞా కౌశలం మరియు ప్రత్యేక నమూనాలపై అవగాహన పెంపొందుతుంది.

**22 నెలలు**

## పాదరక్షల వర్గీకరణ మరియు జతచేయటం

**వస్తువులు:** నాలుగు వేరువేరు రకాల పెద్దవాళ్ల మరియు చిన్న పిల్లల పాదరక్షలు.



**దశలు:**

- పెద్ద మరియు చిన్నవాళ్ల పాదరక్షలను ఒక గుంపుగా కలిపి వేయండి.
- పెద్ద మరియు చిన్న పాదరక్షలను ఎలా సైజులవారీగా వర్గీకరించుకోవాలో బిడ్డకు చూపించాలి.
- వర్గీకరించిన పాదరక్షలన్నిటినీ గుంపుగా కలిపి వేసి బిడ్డను సొంతంగా వాటిని క్రమబద్ధీకరించమని అడగాలి.
- పెద్ద మరియు చిన్న పాదరక్షలను సైజుల వారీగా సరిగా వేరు చేయగానే బిడ్డను అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** బిడ్డను వివిధ సైజుల వారీగా ఉన్న వస్తువులను గమనించి, వేరు చేసి, వర్గీకరించే పనిలో సరదాగా నిమగ్నం అయ్యేలా ప్రోత్సహించండి. దీనివలన బిడ్డలో అభిజ్ఞ కౌశలం పెంపొందుతుంది.

## బంతితో ఆడుకొనుట

**వస్తువులు:** మెత్తని బంతి లేక చుట్టిన మేజోళ్ళు



**దశలు:**

- మృదువైన బంతిని ఉపయోగించండి లేక బంతిలాగా ఒక జత మేజోళ్ళని చుట్టండి.
- ఆడుకోవడానికి బిడ్డకు బంతిని ఇవ్వండి.
- బంతిని బిడ్డకు విసురుతూ 'విసురు' అనే పదాన్ని ఉపయోగించండి.
- బంతితో వెనుకకి ముందుకు విసురుతూ బిడ్డతో సరదాగా గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** స్థూల కండరాల అభివృద్ధి పెరుగుతుంది. కంటి–చేతి సమన్వయంతో పాటు ఒకరితో ఒకరు కలిసి ఆడుకోవడం పరిచయం అవుతుంది.

## బొమ్మతో దాగుడుమూతలు

**వస్తువులు:** బొమ్మ లేక టెడ్డీబేర్



**దశలు:**

- ఆట బొమ్మను దాచిపెట్టి బిడ్డను 'బొమ్మ ఎక్కడ ఉంది'? అని అడగాలి.
- బిడ్డ ఆట బొమ్మను కనుగొను విధంగా ఉత్సాహాన్ని నింపాలి.
- బిడ్డ బొమ్మను కనుగొన్న ప్రతిసారీ అభినందిస్తూ సరదాగా మరల మరల ఆటను కలిపి ఆడాలి.
- బిడ్డలో ఈ ఆట వలన ఏకాగ్రత, మేధస్సు మరియు ఊహా శక్తి పెరుగుతుంది.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ ఆట వలన బిడ్డల ఏకాగ్రత, ఊహా శక్తి, అభిజ్ఞ కౌశలం పెరుగుతుంది.

## రంగుల చేతులు

**వస్తువులు:** కుంకుమ, పసుపు మరియు ఇంటిలో ఉపయోగించే సురక్షితమైన రంగులు, పెద్ద కాగితం లేక అట్ట ముక్క.



**దశలు:**

- పెద్ద కాగితం కానీ అట్ట ముక్క కానీ కాన్ వాస్ లాగా క్రింద పరవండి.
- పసుపు, కుంకుమ వంటి సురక్షితమైన పదార్థాలను బిడ్డకు ఇవ్వండి.
- బిడ్డను ఆ రంగులలో తన చేతులను ముంచి కాన్ వాస్ మీద అద్దే విధంగా ప్రోత్సహించండి.
- రంగులను వర్ణించడానికి సానుకూలమైన పదాలను ఉపయోగిస్తూ సృజనాత్మకతను బిడ్డతో కలిపి ఆనందంగా జరుపుకోవాలి.
- బిడ్డ స్వేచ్ఛగా కొత్త కొత్త బొమ్మలను రంగులతో సృష్టించడానికి అనుమతించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** బిడ్డలో సృజనాత్మకతను మరియు ఇంద్రియ గ్రహణాన్ని మెరుగుపరుస్తుంది. రంగులను పరిచయం చేస్తుంది..

## 23 నెలలు

### చిత్రాల పుస్తకంతో కథ చెప్పే సమయం



**వస్తువులు:** చిత్రాల పుస్తకం

**దశలు:**

- మీ బిడ్డ వయస్సుకు తగిన చిత్రాల పుస్తకాన్ని ఎంచుకోండి.
- మీరు మీ బిడ్డతో కలిసి కూర్చుని పుస్తకంలో వాటిని బిగ్గరగా చదవండి.
- పుస్తకంలోని చిత్రాల పేర్లను వేలితో చూపిస్తూ బిడ్డను వాటిని మరలా తిరిగి చెప్పే విధంగా ప్రోత్సహించండి.
- కథను వివరిస్తూ మీ ఆలోచనలను పంచుకుంటూ బిడ్డను ప్రశ్నలు అడగండి.
- పుస్తకంలోని చిత్రాలు లేక పాత్రలకు సంబంధించి కొత్త కథలు తయారు చేయండి.
- కలిసి చదువుకుంటూ, ఒకరితో ఒకరు సంభాషించుకుంటూ నిమగ్నమయ్యే అనుభవాన్ని బిడ్డతో కలిసి ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పుస్తకంలోని చిత్రాలను పేర్లతో పిలుస్తూ, చదవడం ద్వారా పిల్లల్లో భాషాభివృద్ధి మెరుగుపడుతుంది. కథ చెప్పడం ద్వారా అభిజ్ఞా కౌశలం మరియు పుస్తకాల పట్ల, చదవడం పట్ల పిల్లల్లో అభిరుచి పెంపొందుతుంది.

### నీళ్లతో ఆడుకోవడం



**వస్తువులు:** బకెట్ నీళ్ళు, పిల్లలకు అనువైన గ్లాసులు లేదా కప్పులు.

**దశలు:**

- ఒక బక్కెట్టుని నీళ్లతో నింపి సురక్షితమైన ఆట ప్రదేశంలో పెట్టండి.
- నీళ్లను తీయటానికి, ధారగా పోయటానికి బిడ్డకు అనువైన గ్లాసులు లేదా కప్పులను ఇవ్వండి.
- నీళ్లు పోయడం, చిమ్మటం అనే ప్రక్రియలు స్వేచ్ఛగా తెలుసుకునేలా బిడ్డను ప్రోత్సహించండి.
- నీటితో ఆడే ఆటలు మరియు కృత్యాలను సానుకూలమైన పదాలతో బిడ్డకు వివరించండి
- సరదాలో మీరు కూడా పాల్గొని, నీటితో సాహసాన్ని కలిసి పంచుకునే సరదా ఆటగా మార్చండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ నీటి ఆట వలన పిల్లల్లో ఇంద్రియ అభివృద్ధి, సూక్ష్మ కండరాల నైపుణ్యాలు పెంపొందుతాయి. నీటితో సానుకూలమైన అనుబంధంతో పాటు కొత్త విషయాలు సరదాగా తెలుసుకొనే అవకాశం ఏర్పడుతుంది.

### ఆహారపదార్థాలను వర్ణించటం



**వస్తువులు:** అన్ని ఆహార పదార్థాలు. ఉదాహరణకు (అరటిపండు, ఉడకబెట్టిన కోడిగుడ్డు) మొదలైనవి.

**దశలు:**

- మీ బిడ్డకు ఏదైనా ఆహార పదార్థాన్ని చూపించి బిడ్డ వాటిని తాకి అనుభూతి చెందేలా చూడండి.
- బిడ్డకు అరటిపండును ఇచ్చి ఈ అరటిపండు తీయగా, జారిపోతూ నలపడానికి వీలుగా ఉందా? కోడిగుడ్డు వేడిగా మరియు గట్టిగా ఉందా? వంటి ప్రశ్నలను అడగాలి.
- మీ బిడ్డ ప్రతిస్పందనలను గమనించి బిడ్డ తిరిగి చెప్పేట్లు, మాట్లాడేట్లు ప్రోత్సహించండి.
- బిడ్డకు ఎక్కువ క్రొత్త పదాలను నేర్చుకోవడానికి, అర్థం చేసుకోవడానికి మరిన్ని ఆహార పదార్థాలను చూపించాలి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వలన వివరణాత్మక పదాల పరిచయం, పదజాలం అభివృద్ధి జరుగుతుంది. భోజన సమయంలో పరిశీలనాత్మక, సంభాషణ నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది.

### ధ్వని నమూనాలు



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- కా' కా' వంటి ధ్వని నమూనాలను సృష్టించండి.
- ధ్వని నమూనాలను సృష్టించి, బిడ్డను తిరిగి ఆ ధ్వనిని చేయమని అడగండి. మీ బిడ్డతో కలిసి ఆడుకోండి.
- క్రొత్త ధ్వనులను సృష్టించమని బిడ్డను అడగండి మరియు వాటిని మీరు అనుకరించండి.
- ధ్వని వేగం పెంచుతూ, క్రొత్త ధ్వనులను జోడిస్తూ బిడ్డకు సవాలుని పెంచండి.
- సృజనాత్మక ధ్వని నమూనాలను ఒకరి తర్వాత ఒకరు చేయండి.
- బిడ్డతో కలిసి ఉల్లాసభరితంగా ధ్వనులతో సంపూర్ణ వాద్య గోష్ఠిని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ధ్వనులలో తేడాను గమనించే శక్తి మెరుగుపడుతుంది. ధ్వనులను ఉత్పత్తి చేయుటలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది. ఆటలో ఒకరి తరువాత ఒకరు అవకాశం తీసుకోవడం మరియు పరస్పరం కలసి ఆడుకోవటం వంటివి ప్రోత్సహిస్తుంది.

## 24 నెలలు

### ఇది ఎరుపా? కాదా?

**వస్తువులు:** ఏమీ లేవు.



**దశలు:**
- ఎరుపు రంగులో ఉన్న రకరకాల వస్తువులను వేలితో చూపిస్తూ ఎరుపు రంగుని బిడ్డకు పరిచయం చేయండి.
- ఎరుపు రంగును సానుకూల పదాలతో సరదాగా బిడ్డకు వివరించండి.
- రకరకాల వస్తువులను చూపిస్తూ ఆ వస్తువు ఎరుపు రంగులో ఉందా లేదా అని బిడ్డను అడగండి.
- బిడ్డ తిరిగి చెప్పడానికి ప్రోత్సహించండి, అవసరమైతే సహాయం అందించండి.
- సరైన సమాధానాల కోసం సానుకూల మద్దతు అందించండి మరియు బిడ్డకు మరీ కష్టంగా అనిపిస్తే సున్నితంగా మార్గ నిర్దేశనం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** రంగులను గుర్తించడాన్ని పరిచయం చేస్తుంది. అభిజ్ఞా కౌశలం పెంపొందుతుంది మరియు చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

### తెరిచిన చేతులతో సవాల్

**వస్తువులు:** ఏమీ లేవు



**దశలు:**
- మీ రెండు అరచేతులతో మరీ గట్టిగా పట్టుకోకుండా రెండు చేతులతో పిడికిలి బిగించండి.
- బిడ్డతో సరదాగా "నా చేయి తెరువు" అని అనాలి.
- బిడ్డ రకరకాల పద్ధతులతో మీ చేయి తెరిచే ప్రయత్నానికి అనుమతినివ్వండి.
- ఈ కృత్యాన్ని బిడ్డ ఉత్సాహంగా, ప్రోత్సాహభరితంగా మరలా మరలా చేసే విధంగా చూడండి.

**కృత్యం ప్రాధాన్యత:** సూక్ష్మ కండరాల చలన నైపుణ్యాలు పెంపొందటంతోపాటు, పిడికిలి ఎలా తెరవాలో బిడ్డ నేర్చుకోవడంతో, చేతివేళ్లు బలోపేతంగా మారటం మరియు పరిష్కారాత్మక నైపుణ్యాలు మెరుగుపడతాయి.

### నర్సరీ రైమ్ పాడండి.

**వస్తువులు:** ఏమీ లేవు



**దశలు:**
- సరళమైన మరియు ఆకర్షణీయమైన నర్సరీ పద్యాన్ని ఎంచుకోండి.
- బిడ్డతో కలిసి సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి లేదా నిలబడండి.
- ఎంచుకున్న నర్సరీ పద్యానికి భావవ్యక్తీకరణ జోడించి లయబద్ధమైన స్వరంతో పాడండి.
- బిడ్డకు సరదాగా అనిపించడానికి, పాటకు సున్నితమైన హావభావాలను కదలికలను జోడించండి.
- కలిసి పాట పాడటం ద్వారా కానీ, హావభావాలు వ్యక్తీకరించడం ద్వారా కానీ బిడ్డను ఈ కృత్యంలో పాల్గొనేలా ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వల్ల భాషాభివృద్ధి మరియు పాడటంలో లయ మెరుగుపడుతుంది. కలిసి సరదాగా పాడటం ద్వారా బంధం బలోపేతం అవుతుంది.

### బయట నడుద్దాం

**వస్తువులు:** ఏమీ లేవు



**దశలు:**
- మీ బిడ్డను మీతో కలిసి నడవడానికి బయటకు తీసుకు వెళ్ళండి.
- చుట్టూ ఉండే అన్ని వస్తువులను వేలితో చూపిస్తూ బిడ్డతో మాట్లాడండి.
- బిడ్డ ఏమేమి చూచింది తిరిగి చెప్పే విధంగా ప్రోత్సహించండి.
- ప్రకృతి, రంగులు, ఏదైనా ఆసక్తికరమైన విషయాలను బిడ్డతో చర్చించండి.
- ప్రశ్నలు అడగటం మరియు పరిశీలనలను పంచుకోవడం ద్వారా దీనిని పరస్పర సంభాషణగా మార్చండి.

**కృత్యం ప్రాధాన్యత:** పరిసరాల గురించి ఉత్సుకతను, పరిశీలనా నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. పరస్పర సంభాషణ మరియు తిరిగి చెప్పడం ద్వారా పిల్లల్లో భాషాభివృద్ధి జరుగుతుంది.

**25**
నెలలు

## ఇది నీలం రంగులో ఉందా లేదా



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**
- ఎరుపు రంగును పునః సమీక్షించటం ద్వారా ప్రారంభించండి. పిల్లలు ఎరుపు రంగు గురించి, ఆ రంగులో ఉన్న వస్తువులను, వాని లక్షణాలను గుర్తు చేయండి. బిడ్డ సరిగా చెప్పగానే అది సరైన సమాధానం' ఇదే ఎరుపు రంగు అని వారి విజయాన్ని కలిపి జరుపుకోండి.
- నీల రంగులో ఉన్న వస్తువుల ఉదాహరణలు చెబుతూ, వేలితో ఆ వస్తువులను చూపిస్తూ నీలం రంగుని బిడ్డకు పరిచయం చేయండి.
- నీలం రంగుని సానుకూల పదాలతో సరదాగా బిడ్డకు వివరించండి.
- రకరకాల వస్తువులను బిడ్డకు చూపిస్తూ అది నీలం రంగులో ఉందా లేదా అని అడగండి.
- బిడ్డ ప్రతిస్పందించే విధంగా ప్రోత్సహించండి. ఎరుపు రంగుపై బిడ్డకు గల అవగాహనను బలోపేతం చేస్తూ, సరైన సమాధానాన్ని గుర్తించండి.
- సరైన సమాధానాల కోసం బిడ్డకు సానుకూల మద్దతును అందించండి. వారికి సరైన సమాధానం చెప్పడంలో కష్టంగా అనిపిస్తే సున్నితంగా మార్గనిర్దేశం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** గతంలో నేర్చుకున్న అభ్యాసంపై ఆధారపడి, వరుస క్రమంలో రంగులు నేర్చుకోవడం అనే ప్రక్రియ ఆధారపడి ఉంటుంది. గతంలో నేర్చుకున్న రంగుని గుర్తు చేయడం ద్వారా పిల్లల్లో రంగుల భావనలపై సంపూర్ణ అవగాహన పెంపొందుతుంది.

## పైన మరియు క్రింద గురించి తెలుసుకోవడం



**వస్తువులు:** చదువుకునే కుర్చీ, పరుపు లేదా సోఫా.

**దశలు:**
- ఒక సురక్షితమైన ప్రదేశంలో చదువుకునే కుర్చీ, పరుపు లేదా సోఫాను కానీ ఉంచండి.
- బిడ్డను వాటి మీదకి ఎక్కే విధంగా ప్రోత్సహించండి. అవసరమైతే సహాయం అందించండి.
- బిడ్డ వాటి మీద కి ఎక్కగానే ఆ విజయాన్ని సానుకూలమైన పదాలతో చిరునవ్వుతో కలిపి జరుపుకోండి.
- బిడ్డకు భద్రత గురించి నొక్కి చెబుతూ కిందకు దిగడంలో మార్గనిర్దేశం చేయండి.
- ఆత్మవిశ్వాసాన్ని మరియు సమన్వయాన్ని పెంపొందించేలా ఆ కృత్యాలను పునరావృతం చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం పిల్లలకు సురక్షిత వాతావరణంలో శారీరక సవాలును అందిస్తుంది. శారీరక శ్రమ పట్ల సానుకూల వైఖరిని, సమన్వయాన్ని మరియు సాధించిన భావాన్ని పెంపొందిస్తుంది.

## ఫోన్లో మాట్లాడుతున్నట్లు నటించడం



**వస్తువులు:** ఫోను లేదా బొమ్మ టెలిఫోన్

**దశలు:**
- బిడ్డతోపాటు కూర్చుని ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి 'ఒక ప్రత్యేక ఫోన్ తీసుకుందాం' అని చెప్పి ఫోను లేదా బొమ్మఫోన్ ని బిడ్డకు పరిచయం చేయండి.
- ఫోను ఎలా పట్టుకోవాలో బిడ్డకు చూపించి సంభాషణ ప్రారంభించాలి. "..రింగ్.. రింగ్... హలో బేబీ ఏం చేస్తున్నావ్ ?అని బిడ్డను అడగండి.
- సరళమైన పదబంధాలను ఉపయోగించి నటనా సంభాషణలో బిడ్డతో కలిసి పాల్గొనండి. 'నేను ఆడుతున్నాను' అని మీ బిడ్డను తిరిగి సమాధానం చెప్పేలా ప్రోత్సహించండి.
- వారి నటనాసంభాషణ గుర్తించడానికి సానుకూల పదాలను ఉపయోగించండి. బిడ్డతో మీరు "ఈ రోజు ఏమి చేసావో వినటం నాకు చాలా ఇష్టం" "నువ్వు ఫోన్లో చాలా బాగా మాట్లాడుతున్నావు" అని చెప్పండి.

**కృత్యం ప్రాధాన్యత:** తల్లితండ్రులు మరియు పిల్లల మధ్య అనుబంధం మరియు కమ్యూనికేషన్ పెంపొందుతుంది. పిల్లలు తమ భావాలు తాము వ్యక్తీకరించడానికి, పంచుకోవడానికి, సృజనాత్మకతకు ఈ ఫోన్ సంభాషణ పిల్లలకు సరదాగా అనిపిస్తుంది.

## ఆకారాలను సరి పోల్చటం



**వస్తువులు:** కాగితం లేక అట్ట ముక్క, క్రేయాన్స్ లేక ఇతర రంగులు

**దశలు:**
- రెండు కాగితాలు లేదా అట్టముక్కలపై త్రిభుజం, వృత్తం, చతురస్రాన్ని గీయండి.
- ఒక కాగితం లోని ఆకారాలను కత్తిరించండి.
- కత్తిరించిన ఆకారాలను, మొదటి కాగితంపై ఉన్న ఆకారాలపై ఉంచడం ద్వారా ఆ రెండిటిలో ఉన్న ఆకారాలను సరిపోల్చమని బిడ్డను అడగండి.
- బిడ్డ ఆకారాలను సరిపోల్చుతున్నప్పుడు వాటి పేర్లను చెప్పండి.
- బిడ్డకు ఎలా సరిపోల్చాలో చూపించడం ద్వారా ఇతర ఆకృతులను సరి పోల్చే సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి పెట్టండి.
- బిడ్డను సొంతంగా ప్రయత్నించమని ప్రోత్సహించండి. వారి సృజనాత్మకతను మరియు కృషిని అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** చిన్నచిన్న పజిల్స్ పరిష్కరించడం ద్వారా పిల్లలలో అభిజ్ఞాకౌశలం మెరుగుపడుతుంది. ఆకారాల పేర్లు, 'పైన' వంటి పదాలను ఉపయోగించడం వలన పదాలు మరియు పదబంధాలు నేర్చుకోవడం జరుగుతుంది.

## 26 నెలలు

### ఇది పసుపు రంగులో ఉందా లేదా ?



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**
- ఎరుపు మరియు నీలం రంగులను పునః సమీక్షించడం ద్వారా ప్రారంభించండి. పిల్లలకు వాటి రంగులలో ఉన్న వస్తువుల లక్షణాలను గుర్తు చేయండి.
- బిడ్డకు పసుపు రంగును పరిచయం చేయండి. ఉదా: చూపించండి /పసుపు రంగులో ఉన్న వస్తువులను చూపించండి.
- పసుపు రంగును సానుకూల పదాలతో సరదాగా బిడ్డకు వివరించండి.
- వివిధ రకాల పసుపు రంగులో ఉన్న వస్తువులను చూపించి ఇది పసుపు రంగులో ఉందా అని బిడ్డను అడగండి.
- ప్రతిస్పందించడానికి బిడ్డను ప్రోత్సహించండి. ఎరుపు, నీలం రంగుల గురించి బిడ్డకు ఉన్న అవగాహనను బలోపేతం చేయండి. వారు ఎరుపు నీలం రంగుల గురించి చెప్పిన సమాధానం గుర్తించండి.
- గతంలో నేర్చుకున్న ఎరుపు నీలం రంగులను పునః సమీక్షించి సరైన సమాధానం బిడ్డ చెప్పినప్పుడు నీవు చెప్పింది నిజమే, 'ఇది ఎరుపు ''ఇది నీలం' అని చెప్పండి.

**కృత్యం ప్రాధాన్యత:** గతంలో నేర్చుకున్న అభ్యసన పునాదిపై, వరుస క్రమంలో నేర్చుకునే రంగుల కృత్యం ఆధారపడి ఉంటుంది. గతంలో నేర్చుకున్న వాటిని తిరిగి అడగటం వలన రంగుల భావనల గురించి బిడ్డకు చక్కటి అవగాహన కలుగుతుంది.

### ఇంద్రియ ఆట ( Sensory play)



**వస్తువులు:** ఇసుక లేక మట్టి, కప్పులు, బకెట్లు, పాత్రలు.

**దశలు:**
- ఇసుక లేదా మట్టితో ఒక ఆట స్థలాన్ని ఏర్పాటు చేయండి.
- ఇసుక లేదా మట్టి బదిలీ చేయడానికి కప్పులు లేదా బకెట్లను బిడ్డకు అందించండి.
- ఇసుకను లేదా మట్టిని ఒక పాత్ర నుండి మరొక పాత్రలో వేయటానికి ప్రోత్సహించండి.
- ఇసుక లేదా మట్టి యొక్క స్పర్శ, ఆకృతి, అనుభూతులను బిడ్డతో చర్చించండి.
- బిడ్డను వివిధ రకాల పద్ధతులతో ఇసుక లేదా మట్టిని తీయటం, పోయటం, చేయనివ్వండి.
- మట్టితో ఇసుకతో చిందర వందరగా ఉన్న ప్రాంతాన్ని, బిడ్డతో కలిసి ఆ పదార్థాలను తాకి ఆడుకునే సమయాన్ని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** రకరకాల పదార్ధాలను తాకటం ద్వారా ఇంద్రియ గ్రహణ అనుభూతి కలుగుతుంది. పదార్ధాలు తీయటం, పోయటం ద్వారా సూక్ష్మ కండరాల అభివృద్ధి జరుగుతుంది. ఆడుకునేప్పుడు సృజనాత్మకంగా, ఊహించుకోవటానికి దోహదపడుతుంది.

### మీ బాల్యం గురించి కథ చెప్పండి



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**
- సౌకర్యవంతమైన మరియు హాయిగా ఉండే ప్రదేశంలో మీ బిడ్డతో కలిసి కూర్చోండి .
- మీ బాల్యం గురించి సాధారణమైన మరియు ఆసక్తికరమైన కథను బిడ్డతో పంచుకోండి.
- మీరు చెప్పే కథ, బిడ్డకు సజీవంగా కళ్ళ ముందు కదిలేలా చేయడానికి హావభావాలను, స్వరాలను ఉపయోగించి వ్యక్తీకరించండి.
- బిడ్డ ప్రశ్నలు అడగడానికి, ఆలోచనలు మీతో పంచుకోవడానికి ప్రోత్సహించండి.
- వారు మరొక కథను వినాలనుకుంటున్నారా! అనే ప్రశ్నను అడగటం ద్వారా కథను ముగించండి.

**కృత్యం ప్రాధాన్యత:** తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాన్ని పెంపొందిస్తుంది. ఊహాశక్తిని పెంచుతుంది. భాషాభివృద్ధి పెరగడానికి దోహదపడుతుంది.

### కలిసి నృత్యం చేద్దాం



**వస్తువులు:** సంగీతం, రేడియో.

**దశలు:**
- రేడియో నుండి సంగీతాన్ని వినిపించండి.
- బిడ్డ రెండు చేతులు పట్టుకుని, ఇద్దరూ కలిసి నృత్యం చేయండి.
- సంగీతానికి అనుగుణంగా తల, కాళ్లు మరియు చేతులు లయబద్ధంగా కదిలించేలా బిడ్డను ప్రోత్సహించండి
- నృత్యాన్ని దినచర్యగా లేదా సంగీత ధ్వనులను అనుసరిస్తూ నృత్యం చేసేలా చూడండి.
- ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులు కూడా పాల్గొనేలా చేసి అందరూ కలిసి సంతోషకరమైన నృత్య వేడుకను నిర్వహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** శారీరక చలనాలు మరియు సమన్వయాన్ని పెంపొందిస్తుంది. లయ మరియు సంగీతం పట్ల అవగాహన మెరుగుపరుస్తుంది.

## 27 నెలలు

### రంగుల పునఃశ్చరణ మరియు ఆకుపచ్చ రంగుని కనిపెట్టుట



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- ఎరుపు, నీలం మరియు పసుపు రంగులను పునః సమీక్షించడం ద్వారా ప్రారంభించి వాటి లక్షణాలు బిడ్డకు గుర్తుచేయండి.
- ఆకుపచ్చ రంగులో ఉన్న వస్తువుల ఉదాహరణ చూపిస్తూ ఆకుపచ్చ రంగును గురించి పరిచయం చేయండి.
- ఆకుపచ్చ రంగును సానుకూల పదాలతో సరదాగా బిడ్డకు వివరించండి.
- వివిధ రకాల వస్తువులను చూపిస్తూ అది ఆకుపచ్చ రంగులో ఉందా! అని బిడ్డను అడగండి.
- బిడ్డను ప్రతిస్పందించడానికి ప్రోత్సహించండి. గతంలో నేర్చుకున్న రంగుల గురించి వాటి మీద అవగాహన బలోపేతం చేయండి మరియు బిడ్డ, రంగుల గురించి సరైన సమాధానం చెప్పినట్లయితే అంగీకరించండి.
- బిడ్డ గతంలో నేర్చుకున్న రంగుల గురించి పునఃశ్చరణ చేస్తూ, నీవు చెప్పింది నిజమే, అది ఎరుపు, ఇది నీలం, ఇది పసుపు అని బిడ్డతో అనండి.

**కృత్యం ప్రాధాన్యత:** గతంలో నేర్చుకున్న అభ్యాస పునాదిపై కొత్తగా నేర్చుకునే కృత్యం ఆధారపడి ఉంటుంది. గతంలో నేర్చుకున్నవి గుర్తు తెచ్చుకోవటంలో నిమగ్నం చేయటం ద్వారా పిల్లలకు రంగుల భావనల గురించి సంపూర్ణ అవగాహన కలుగుటకు దోహదపడుతుంది.

### వేగం మరియు నిదానం



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- మీ బిడ్డను మీతో వేగంగా మరియు నెమ్మదిగా పరిగెత్తుతూ పోటీ పడమని అడగండి.
- ఒక ప్రారంభ రేఖ దగ్గర నుండి ఒకటి, రెండు, మూడు అని అంకెలు లెక్కిస్తూ, లెక్కించడం పూర్తవగానే 'వెళ్ళు' అని పోటీని మొదలుపెట్టండి.
- మీరు పరిగెత్తేటప్పుడు నిదానం అని అరుస్తూ బిడ్డ వేగంలో మార్పు జరిగిందో లేదో గమనించండి.
- నెమ్మది, వేగం అని మార్చి మార్చి పదాలు చెబుతూ వేగం వైవిధ్యాల గురించి బిడ్డతో చర్చించండి.
- మీరు ఎన్నిసార్లు వేగంగా పరిగెత్తారు, ఎన్నిసార్లు నెమ్మదిగా పరిగెత్తారు లెక్కించండి.
- ఆట గురించి బిడ్డతో చర్చించండి మరియు ఆదేశాలు వినడం యొక్క ప్రాముఖ్యతను బిడ్డకు ప్రత్యేకంగా తెలియజేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం బిడ్డకు వినటం మరియు ఆదేశాలను అనుసరించడం నేర్పుతుంది మరియు భావోద్వేగ, చర్య నియంత్రణను నేర్చుకోవడంలో కూడా సహాయపడుతుంది.

### తండ్రిలా ప్రవర్తించండి



**వస్తువులు:** తండ్రి బూట్లు, దుస్తులు, ఒక పాత్ర, చెంచా

**దశలు:**

- అమ్మ చేసే వివిధ పనుల గురించి బిడ్డతో మాట్లాడండి.
- బిడ్డను అమ్మలాగా, అమ్మ వేసుకునే దుస్తులు, బూట్లు వేసుకోనివ్వండి.
- నాన్న వంట చేస్తున్నట్లు నాన్న పాత్ర లాగా అభినయం చేయండి.
- వంట పాత్రలో వండుతున్నట్లు నటించండి.
- ఒక చెంచా తీసుకొని పదార్థాలు పాత్రలో కలియబెడుతున్నట్లు తిప్పండి.
- రుచికరమైన పదార్థాన్ని వండినట్లు రుచి చూసినట్టు నటించండి.
- ఇటువంటి ఊహాజనితమైన ఆటలో బిడ్డతో కలిసి పూర్తిగా నిమగ్నమై సరదాగా ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** బిడ్డను ఊహాజనితమైన మరియు సృజనాత్మకమైన ఆటలాడటానికి ప్రోత్సహించండి. ఈ ఆటల వలన సంరక్షకులకు బిడ్డకు మధ్య బంధం బలోపేతం అవుతుంది. రోజువారి జీవితంలో రకరకాల పాత్రలు, వారి కృత్యాల గురించి బిడ్డకు అవగాహన కలుగుతుంది.

### వస్తువులు మరియు వాటి ఉపయోగాలు



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- పిల్లలకు తెలిసిన మూడు లేదా నాలుగు వస్తువులు గురించి ఆలోచించండి.
- ఒక్కొక్క వస్తువును బిడ్డకు చూపిస్తూ వాటి పేర్లను అడగండి.
- ప్రతి వస్తువు యొక్క ఉపయోగం గురించి బిడ్డకు వివరించండి. ఉదా: కప్పును చూపిస్తూ కప్పును నీళ్లు తాగడానికి ఉపయోగిస్తామని చెప్పండి.
- వస్తువుల పేర్లను వాటి ఉపయోగాలను మరలా చెప్పేలా బిడ్డను ప్రోత్సహించండి.
- ప్రతి వస్తువు గురించి అవగాహన పెంపుదల మరియు పదజాలం అభివృద్ధి చెందేలా బిడ్డతో చర్చించండి.

**కృత్యం ప్రాధాన్యత:** వస్తువుల పేర్లను చెప్పించడం ద్వారా పిల్లలలో పదజాలం మెరుగవుతుంది. వస్తువులు, వాటితో చేసే పనులు మరియు ఉపయోగాలు బిడ్డ తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

## 28 నెలలు

### కళ్ళు చిట్లిస్తూ నవ్వటం



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- బిడ్డను చూసి చిరునవ్వుతో కళ్ళు చిట్లించి, ఆ ప్రక్రియను మరల మరల చేయండి.
- బిడ్డ మిమ్ములను గమనించి, అనుకరించేలా ప్రోత్సహించండి.
- మీరిద్దరు కలిసి ఎన్నిసార్లు నవ్వారు, కళ్ళు చిట్లించారు లెక్కించండి.
- బిడ్డ చేసిన ప్రతి ప్రయత్నానికి సానుకూలమైన మద్దతు ఇస్తూ, అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ముఖ కవళికల ద్వారా సైగలతో సంభాషణ జరపడం బిడ్డ నేర్చుకుంటుంది. పరిశీలనా నైపుణ్యాలు మరియు అనుకరించడం మెరుగవుతుంది. చిరునవ్వుతో కళ్ళు చిట్లించడం ద్వారా బిడ్డలో అనుసంధాన భావన పెంపొందుతుంది.

### నీటిని నింపటం



**వస్తువులు:** ఖాళీ సీసా, మగ్గు, బకెట్, నీళ్ళు.

**దశలు:**

- ఖాళీ సీసాని చదునైన ఉపరితలంపై ఉంచండి.
- మగ్గుతో నీరు తీసుకుని సీసాలో నీళ్లు పోయండి.
- ఈ ప్రక్రియను బిడ్డతో చర్చించి సీసాని నీళ్లతో నింపమని చెప్పండి.
- మీ సహాయంతో బిడ్డ మగ్గులో నీటిని నింపి సీసాలో పోసే విధంగా చూడండి.
- బకెట్ ఉపయోగించి రకరకాలుగా పోసే అనుభవాన్ని బిడ్డను తెలుసుకోనివ్వండి.

**కృత్యం ప్రాధాన్యత:** 'పోయటం' అనే ప్రక్రియ ద్వారా సూక్ష్మ కండరాల అభివృద్ధి జరుగుతుంది. నీటితో ఇంద్రియ గ్రహణం తెలుస్తుంది .ఈ కృత్యాలను చర్చించటం ద్వారా పిల్లలలో భాషాభివృద్ధి జరుగుతుంది.

### అమ్మలా నటించండి



**వస్తువులు:** అమ్మ వస్తువులు:: బూట్లు బట్టలు మొదలైనవి.

**దశలు:**

- తల్లి పాత్రను ఉల్లాసభరితంగా పోషించండి.
- తల్లి చేసే పనులు హావభావాలు మరియు మాట్లాడే విధానాన్ని అనుకరించండి.
- తల్లి చేసే పనులలో, అనుకురించే కార్యకలాపాలలో బిడ్డను నిమగ్నం చేయండి. (బిడ్డకు జోల పాడటం, ఇంటి చుట్టూ పనిచేయటం, ఫోన్లో మాట్లాడటం, పుస్తకం చదవడం మొదలైనవి.)
- తల్లిలా నటించే ఆటను గమనించడానికి పాల్గొనటానికి బిడ్డను ప్రోత్సహించండి.
- పరస్పర సంభాషణ మరియు ఊహాత్మక అనుభవాన్ని బిడ్డతో కలిసి ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ నటన వలన పిల్లలలో ఊహాత్మక ఆటలను, సృజనాత్మకతను పెంపొందుతుంది. సంరక్షకులు– బిడ్డ మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తుంది. బిడ్డ వివిధ రకాల పాత్రలను గమనించడానికి, అర్థం చేసుకోవడానికి అవకాశాన్ని కలిగిస్తుంది.

### ఈరోజు మనం ఏం చేశాము



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- నిద్రలేవటం, బట్టలు ధరించడం గురించి బిడ్డతో చర్చించడం ద్వారా మీ ఉదయాన్ని ప్రారంభించండి.
- ఆ రోజు చేసే పనులతో ముందుకు సాగుతూ, కృత్యాలను రోజులోని ఆయా సమయాలకు అనుసంధానించండి.
- తినటం, ఆడుకోవడం, ఇతర కృత్యాల గురించి బిడ్డతో మాట్లాడండి.
- మరింత నిమగ్నమయ్యే అనుభవం కోసం బిడ్డతో కలిసి ఈ కృత్యాలను చేయండి.
- రాత్రి నిద్రపోవడం గురించి చర్చించడంతో ముగించండి.
- ప్రతి కృత్యం గురించి తన అనుభవాలను, ఆలోచనలు పంచుకోవడానికి బిడ్డను ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** నిత్యకృత్యాలకు సంబంధించి చర్చించడం ద్వారా పిల్లల్లో భాషాభివృద్ధి జరుగుతుంది. వరుస క్రమంలో పనులు చేసుకోవడం, సమయం గురించి అవగాహన పెరుగుతుంది. కుటుంబ సభ్యుల పాత్రలను పోషించడం మరియు సంభాషణ ద్వారా పిల్లల్లో పరస్పరం నేర్చుకునే సామర్థ్యం పెంపొందుతుంది.

## నన్ను కనుగొనడానికి ఆధారాలు



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- బిడ్డను దొంగ – పోలీస్ ఆట ఆడడానికి ఆహ్వానించండి.
- మీరు అంకెలు లెక్కించేటప్పుడు బిడ్డను కనిపించకుండా దాక్కోమని చెప్పండి.
- బిడ్డను వెతుకుతూ, "నాకు తలుపు దగ్గర నీ నవ్వులు వినపడుతున్నాయి." నువ్వు ఎక్కడున్నావో ఆధారం తెలిసిపోయింది! అంటూ బిడ్డ కోసం వెతకండి.
- మీరు వెతకటం గురించి వివరణాత్మక భాషను ఉపయోగించండి.
- బిడ్డను కనిపెట్టగానే మీ ఉత్సాహాన్ని బిడ్డతో కలిసి జరుపుకోండి.
- ఆటలో పాత్రలు మార్చుకుని, మీరు దాక్కోని, మిమ్మల్ని కనిపెట్టమని బిడ్డకి చెప్పండి.
- మీరు దాక్కున్న ఆధారాలు కనిపెట్టేలా బిడ్డను ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చేస్తుంది . ఆడుకునే సమయంలో స్వీయ నియంత్రణ మరియు సహనాన్ని ప్రోత్సహిస్తుంది. ఆధారాలు ఇచ్చే క్రమంలో భాషాభివృద్ధి జరుగుతుంది.

## మట్టి కళాఖండం



**వస్తువులు:** బయట దొరికే మట్టి ముద్ద లేక మెత్తటి మట్టి.

**దశలు:**

- ఇంటి బయట దొరికే మట్టి ముద్ద లేక మెత్తని మట్టి తీసుకోండి.
- బిడ్డతోపాటు కూర్చుని వేళ్ళతో మట్టిలో ఎలా గీయాలో చూపించండి.
- బిడ్డను సొంతంగా తన వేళ్ళతో మట్టిలో చిత్రాలు గీయటానికి, క్రొత్తవి సృష్టించడానికి ప్రోత్సహించండి.
- ఇద్దరూ కలిసి మట్టిలో చిత్రాలు గీస్తున్నప్పుడు వాటి ఆకారాలు, గీతలు మరియు నమూనాలు గురించి బిడ్డతో మాట్లాడండి.
- తన వేలితో గీసూ మట్టిలో ప్రయోగాలు చేయడానికి బిడ్డకు అనుమతినివ్వండి.
- తన చేతులతో చేసిన మట్టి కళాఖండాలను బిడ్డతో కలిసి ఉత్సాహంగా జరుపుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** మట్టి ఆకృతి మరియు దాని స్పర్శ ద్వారా బిడ్డలో ఇంద్రియగ్రహణం మెరుగుపడుతుంది. వేలితో గీయటం ద్వారా సూక్ష్మ కండరాల అభివృద్ధి మరియు సృజనాత్మకత పెరుగుతుంది.

**29**
నెలలు

## కలిసి పాడటం మరియు నవ్వడం



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- మీకు ఇష్టమైన నర్సరీ పద్యాన్ని ఎంచుకోండి.
- నర్సరీ పద్యాన్ని ఉత్సాహమైన స్వరంతో బిడ్డకు పాడి వినిపించండి.
- చప్పట్లు కొట్టడానికి, కదలడానికి లేక సాధారణమైన పనుల్లో పాల్గొనటానికి బిడ్డను ప్రోత్సహించండి.
- వీలైతే మీతో కలిసి పాడమని బిడ్డను ఆహ్వానిస్తూ, నర్సరీ పద్యాన్ని మరలా పాడండి.
- దీనిని సంతోషకరమైన మరియు పరస్పర అనుభవంగా బిడ్డ అనుభూతి చెందేలా చూడండి.

**కృత్యం ప్రాధాన్యత:** భాషాభివృద్ధి మెరుగుపడటం, బిడ్డకు సంరక్షకులకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. శ్రావ్యమైన మరియు ప్రాసతో కూడిన పద్యాలవల్ల పిల్లల్లో అభిజ్ఞా కౌశలం పెంపొందుతుంది..

## నేను ఏ జంతువు ?



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- పిల్లి వంటి జంతువును ఎంచుకుని, దాని లక్షణాల గురించి బిడ్డతో మాట్లాడండి. ఉదా: పిల్లికి మీసాలు మరియు పొడవైన తోక ఉంటుంది అని బిడ్డకు వివరించండి.
- బిడ్డకు పిల్లి మీసాలు చూపించడానికి మీ చేతులను ఉపయోగించండి.
- చూపించే జంతువుకు సంబంధించిన ధ్వనులను చేసి బిడ్డకు చూపించండి ఉదా: పిల్లిలా 'మ్యావ్ 'అని ధ్వని చేయండి.
- బిడ్డతో కలిసి నేలమీద కూర్చుని, మీరు ఎంచుకున్న జంతువులాగా నటించి దాని కదలికలను అనుకరించండి.
- బిడ్డను మీరు చేసే ధ్వనులను, పనులను అనుకరించమని ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** జంతువులను వర్ణించడం వలన పిల్లలలో భాషాభివృద్ధి మెరుగుపడుతుంది. జంతువు లాగా నటించడం మరియు వాటిలా ధ్వనులు చేయడం వలన ఇంద్రియ గ్రహణాభివృద్ధి జరుగుతుంది. వీటివలన పిల్లల్లో ఊహాత్మక ఆట మరియు సృజనాత్మకత పెరుగుతుంది.

**30 నెలలు**

## ఒక పజిల్ను పరిష్కరించడం



**వస్తువులు:** కాగితం లేక అట్టముక్క, డ్రాయింగ్ పాత్రలు మరియు కత్తెర.

**దశలు:**

- కాగితం ముక్క లేదా ఒక అట్టముక్క మీద ఒక మనిషి బొమ్మ గీయండి.
- బొమ్మ గీసిన కాగితాన్ని మూడు ముక్కలుగా కత్తిరించండి. పై భాగము (తల), మధ్య భాగము (శరీరం) మరియు దిగువ భాగం (కాళ్లు).
- పై భాగము 'తల', మధ్యభాగం 'శరీరం', దిగువున 'కాళ్లు' ఉన్నాయని బిడ్డకు బొమ్మను చూపిస్తూ వివరించండి.
- ముక్కలను వేరుచేసి, ఆ భాగాలను తిరిగి కలిపి, మనిషి బొమ్మ చేయమని బిడ్డకు చెప్పండి.
- బిడ్డ మనిషి శరీర భాగాలను సరిగా అమర్చినప్పుడు అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** సమస్య –పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. సూక్ష్మ కండరాల చలన అభివృద్ధితో పాటు శరీర భాగాలపై బిడ్డకు అవగాహన కలుగుతుంది.

## ఒక మాంత్రిక గుడారం



**వస్తువులు:** రెండు దృఢమైన కుర్చీలు, ఒక దుప్పటి, బెడ్ షీట్ లేదా కండువా.

**దశలు:**

- రెండు దృఢమైన కుర్చీలను ఒక దుప్పటి లేదా కండువాతో కప్పి ఒక గుడారం తయారు చేయండి.
- ఈ ప్రత్యేకమైన ఇంటి లోపలికి బిడ్డను ఆహ్వానించి ఆటకు సౌకర్యవంతమైన స్థలంగా ఆ ప్రదేశాన్ని మార్చండి.
- ఊహాత్మక ఆటకు కావలసిన ఆట బొమ్మలను గుడారం లోనికి బిడ్డ తీసుకెళ్లే విధంగా ప్రోత్సహించండి.
- ఈ ప్రత్యేక ప్రదేశానికి ఇద్దరూ కలిసి ఆహ్లాదకరమైన మరియు సృజనాత్మకమైన పేరును పెట్టండి.
- ఈ గుడారం లోపల ఆడుకునే ఇతర ఆటలు, కథలు మరియు కృత్యాలు బిడ్డతో కలిపి ఆలోచించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఊహాత్మక ఆటలను మరియు సృజనాత్మకతను పెంపొందిస్తుంది. కొత్త ఆటలు సృష్టించడానికి ఈ మాంత్రిక గుడారం ఒక అనువైన ప్రదేశము.

## కలిసి బట్టలు మడత పెట్టడం



**వస్తువులు:** శుభ్రమైన దుస్తులు.

**దశలు:**

- మడత పెట్టడానికి శుభ్రమైన దుస్తులను సేకరించండి.
- బిడ్డతో పాటు కూర్చుని బట్టలు ఎలా మడత పెట్టాలో చూపించండి.
- ఏదో ఒక వస్త్రాన్ని తీసుకుని మడత పెట్టటంలో బిడ్డ మిమ్మల్ని అనుకరించేలా ప్రోత్సహించండి.
- బట్టలు మడత పెట్టే పనిలో మీకు సహాయం చేయటానికి, బిడ్డ చేస్తున్న ప్రయత్నాలను అభినందించండి.
- బట్టల రంగులు మరియు దుస్తుల రకాల గురించి బిడ్డతో మాట్లాడుతూ దీనిని ఆహ్లాదకరమైన, పరస్పర చర్యగా మార్చండి.

**కృత్యం ప్రాధాన్యత:** మడత పెట్టడం వలన సూక్ష్మ కండరాల చలన అభివృద్ధి మెరుగుపడుతుంది. రోజువారి పనులలో కుటుంబ సభ్యుల సహకారము మరియు బంధాన్ని ప్రోత్సహిస్తుంది.

## పని వద్ద ఏమి జరుగుతుంది ?



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- పనిలో ఉన్నప్పుడు తల్లి లేదా తండ్రి ఏమిచేస్తారో బిడ్డతో చెప్పండి.
- పనులను వివరించడానికి సరళమైన భాషను ఉపయోగించండి. ఉదా: వ్యవసాయం.
- విత్తనాలు నాటడం, మొక్కలకు నీళ్లు పెట్టడం మరియు కలుపు తీయడం వంటి కృత్యాల గురించి మాట్లాడండి.
- ప్రశ్నలు అడగడానికి లేదా కొన్ని పనులను అనుకరించడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- హావభావాలను, ఉత్సాహాన్ని చూపించి బిడ్డ మరింత నిమగ్నం అయ్యేలా చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** కథ చెప్పడం వల్ల భాషాభివృద్ధి మెరుగుపడుతుంది. బిడ్డ తన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి తెలుసుకోవడం వల్ల ఉత్సుకత మరియు ఊహాత్మక ఆటలు ఆడటానికి దోహదపడుతుంది.

### ఇది ఎవరిది ?



**వస్తువులు:** పిల్లలకు బాగా తెలిసిన పలు రకాల వస్తువులు: చొక్కా, గడియారం, ఫోను మొదలైనవి.

**దశలు:**

- రకరకాల వస్తువులను బిడ్డకు ఒకదాని తర్వాత ఒకటి చూపించండి.
- ప్రతి వస్తువును 'ఇది ఎవరిది'? అని బిడ్డను అడగండి.
- ఆ వస్తువును ఉపయోగించే యజమానిని గుర్తించేలా బిడ్డను ప్రోత్సహించండి. ఉదాహరణకు (అమ్మ ఫోను, నాన్న షూస్ మొదలైనవి.)
- బిడ్డను ఆ వస్తువుతో యజమాని ఏం చేస్తాడో అడగండి. ఉదాహరణకు నాన్న ఇంటి నుండి బయటికి వెళ్లే ముందు షూస్ ధరిస్తాడు అని బిడ్డతో చెప్పండి.
- బిడ్డ ప్రతిస్పందనలను ప్రశంసించండి మరియు వారు చెప్పిన సమాధానాన్ని ధృవీకరించండి.

**కృత్యం ప్రాధాన్యత:** వస్తువులను, ఉపయోగించే వ్యక్తులకు, వారి చర్యలకు మధ్య అనుబంధాన్ని ఏర్పరచడం వలన పిల్లల్లో అభిజ్ఞ కౌశలం పెరుగుతుంది. వస్తువులను గుర్తించడం మరియు వాటి పేర్లు చెప్పడం వలన భాషాభివృద్ధి కూడా జరుగుతుంది.

### పిచ్చి గీతలతో సరదా ఆట



**వస్తువులు:** రంగు పెన్సిల్స్ లేక పెన్సిల్, కాగితం.

**దశలు:**

- రంగు పెన్సిల్స్ తో బిడ్డ కాగితం మొత్తం గీసే విధంగా ప్రోత్సహించండి.
- మరొక రంగు పెన్సిల్ తీసుకుని వృత్తాకారంలో ఎలా గీయాలో బిడ్డకు వివరించండి.
- బిడ్డ తనంతట తానుగా వృత్తాలు గీయటాన్ని అనుకరించేలా ప్రోత్సహించండి.
- బిడ్డ కాగితం మీద వృత్తాలు గీయగానే అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిచ్చి గీతలు గీయడం ద్వారా బిడ్డల సూక్ష్మ కండరాల అభివృద్ధి మెరుగుపడుతుంది మరియు ప్రాథమిక ఆకారాలు మరియు నమూనాలు బిడ్డకు పరిచయమవుతాయి.

## 31 నెలలు

### తాకి పేరు చెప్పే సవాల్



**వస్తువులు:** తలుపు, పరుపు, కుర్చీ మరియు బల్ల మొదలైనవి.

**దశలు:**

- ఇంట్లో సులభంగా అందుబాటులో ఉండే మూడు లేక నాలుగు వస్తువులను పేర్కొనండి.
- బిడ్డచే ఆ వస్తువులను తాకించి ప్రతి వస్తువు పేరును మరలా మరలా చెప్పించండి.
- బిడ్డ వస్తువును తాకి వాటి పేరును సరిగ్గా చెప్పగానే అభినందించండి.
- ఇప్పుడు పాత్రలను మార్చుకుని మీరు ఏ వస్తువును తాకి పేరు చెప్పాలో బిడ్డను మీకు చెప్పనివ్వండి.
- ఇద్దరూ కలిసి సరదాగా నేర్చుకుంటూ గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** పదజాలం అభివృద్ధి మరియు వస్తువులను గుర్తించే నైపుణ్యం మెరుగుపడుతుంది.

### దుస్తులకు పేరు పెట్టడం



**వస్తువులు:** బిడ్డ మరియు కుటుంబ సభ్యుల దుస్తులు.

**దశలు:**

- బిడ్డ ధరించే దుస్తుల పేరు చెప్పడంలో బిడ్డకు సహాయం చేయండి.
- మీరు దుస్తుల పేరు చెప్పగానే ఆ దుస్తులను చూపించమని బిడ్డను అడగండి.
- వీలైతే బిడ్డను ప్రతి దుస్తుల పేరు చెప్పమని ప్రోత్సహించండి.
- సరైన ప్రతిస్పందనలకు బిడ్డ అరచేతిలో మీ అరచేతిని తాకించి ప్రశంసించండి.
- మీరు ధరించిన దుస్తులు బిడ్డ గుర్తుపట్టి వాటి పేర్లు చెప్పగలుగుతుందేమో చూడండి.

**కృత్యం ప్రాధాన్యత:** దుస్తులకు సంబంధించిన పదజాలం అభివృద్ధి జరుగుతుంది. రోజువారి వస్తువులను గుర్తించడానికి మరియు అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది.

32 నెలలు

## రంగుల ఆటను సరిపోల్చటం



**వస్తువులు:** ఎరుపు, నీలం మరియు పసుపు రంగులోని కార్డులు లేదా వస్తువులు.

**దశలు:**

- ఎరుపు, నీలం మరియు పసుపు రంగులలో ఉన్న వస్తువులను లేదా కార్డులను సేకరించండి.
- ప్రతిరంగును బిడ్డకు చూపిస్తూ వాటి పేర్లను అడగండి.
- ఒక్కో రంగు వస్తువులని సరిపోల్చమని బిడ్డను అడగండి.
- బిడ్డ ఎరుపు రంగుతో ఎరుపు వస్తువు, నీలం రంగుతో నీలం మరియు పసుపు రంగుతో పసుపు, విజయవంతంగా సరిపోల్చినప్పుడు ఆనందాన్ని కలిసి పంచుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** రంగులను గుర్తించడం మరియు సరిపోల్చడం ద్వారా అభిజ్ఞాకౌశలం మెరుగుపడుతుంది.

## కలసి సైకిల్ తొక్కడం



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- ఊహాజనిత సైకిల్ హ్యాండిల్స్ పట్టుకుని, గంట మోగిస్తూ, ధ్వనులు చేస్తూ సైకిల్ తొక్కుతున్నట్లుగా మీ బిడ్డ ముందు నటించండి.
- మీరు సైకిల్ తొక్కుతున్నప్పుడు, బిడ్డను మీతో పాటు అనుసరించనివ్వండి.
- మీ ప్రయాణం గురించి బిడ్డతో మాట్లాడండి మార్కెట్ లేదా దుకాణం వంటి గమ్య స్థానాలు గురించి ప్రస్తావించండి.
- వేగం / నెమ్మది, కుడి / ఎడమ, పొడవు / పొట్టి వంటి పదాలు ఉపయోగిస్తూ కూరగాయలు తీసుకొస్తున్నట్లు నటించండి.
- ఇప్పుడు మీరిద్దరూ పాత్రలు మార్చుకుని బిడ్డను సైకిల్ తొక్కుతున్నట్లు, మీరు బిడ్డను అనుసరిస్తున్నట్లు నటించండి.
- ప్రయాణాన్నిగురించి వివరించడానికి బిడ్డను ప్రోత్సహించండి. ఆనందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఊహాత్మక ఆట మరియు సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది. కథ చెప్పడం మరియు డ్రైవర్ పాత్రలు వంటివి అభినయం చేయడం ద్వారా భాషాభివృద్ధి జరుగుతుంది. దిక్కుల గురించి అవగాహన మరియు మార్కెట్, దుకాణం వంటి ప్రదేశాలు ఉన్నట్లుగా బిడ్డ ఊహించుకోవడానికి దోహదపడుతుంది.

## తాతయ్యలా ప్రవర్తించండి



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- తాతయ్య చేసే వివిధ పనుల గురించి బిడ్డతో మాట్లాడండి.
- తాతయ్య లాగా బూట్లు, దుస్తులు ధరించడానికి బిడ్డను అనుమతించండి.
- తాతయ్య ఆవుకు మేత వేస్తున్నట్లు బిడ్డను తాతయ్య పాత్ర అభినయం చేయమని చెప్పండి.
- తాతయ్య లేదా అమ్మమ్మ సాధారణంగా చెప్పే విషయాలు, కథలు బిడ్డకు చెప్పండి.
- ఊహాత్మక ఆటలో మీరిద్దరూ నిమగ్నమై సరదాగా గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఊహాత్మక ఆటను మరియు సృజనాత్మకతను పెంపొందిస్తుంది. సంరక్షకులకు, బిడ్డకు మధ్య అనుబంధం బలోపేతం అవుతుంది. కథ చెప్పడం మరియు తాతయ్య పాత్ర పోషించడం ద్వారా పిల్లల్లో భాషాభివృద్ధి జరుగుతుంది.

## ప్రకృతి కథ సమయం



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- బయట ఉన్నప్పుడు రాళ్ళు, చెట్లు, జంతువులు మొదలైన వాటిని గమనించమని బిడ్డకు చెప్పండి.
- ఇష్టమైన కథను వివరించడానికి లేదా ఇష్టమైన పాట పాడడానికి ప్రకృతిలో ఉండే రాళ్లు, చెట్లు వంటి సహజ అంశాలను ఉపయోగించండి.
- ఉదా: 'దాహం వేసిన కాకి' లేదా ఇతర జంతువులలో స్నేహితులు గురించి చెప్పేటప్పుడు మన చుట్టూ పక్కల ఉన్నవాతావరణం ఉపయోగించి చెప్పండి.
- తను గుర్తుపట్టిన వస్తువులు, జంతువుల గురించిన ఆలోచనలు మీతో పంచుకునేలా బిడ్డను ప్రోత్సహించండి.
- సమాచార సేకరణను ప్రోత్సహిస్తూ సుపరిచితమైన అంశాల గురించి సంభాషణను ప్రోత్సహించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పర్యావరణం గురించి పరిశీలనా నైపుణ్యాలు మరియు ఉత్సుకత పిల్లలో పెరుగుతుంది. వినటం మరియు మాట్లాడడం వంటి నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది..

## పరిమాణాలను పోల్చటం

**వస్తువులు:** మూడు వేర్వేరు పరిమాణం గల ఆకులు లేదా కర్రలు.



**దశలు:**

- మూడు వేర్వేరు పరిమాణంలో ఉన్న ఆకులను లేదా కర్రలను తీసుకోండి.
- ప్రతి పరిమాణాన్ని వివరించడానికి పెద్ద, మధ్యస్థ మరియు చిన్న వంటి పదాలను ఉపయోగించండి.
- మీరు చెప్పిన వెంటనే, వివిధ పరిమాణ పదాలను, మీరు చెప్పినట్టుగా బిడ్డను తిరిగి చెప్పమని అడగండి.
- ఏదైనా ఒక పరిమాణాన్ని చెప్పి, బిడ్డను సంబంధిత పరిమాణం గల ఆకును చూపించమనండి.
- బిడ్డ పరిమాణాలను సరిగా గుర్తించినప్పుడు వారిని అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పరిమాణానికి సంబంధించిన పదజాలాన్ని అభివృద్ధి చేస్తుంది. పరిశీలన మరియు భాష నైపుణ్యాలను పెంచుతుంది.

## దారంతో ప్రయోగాలు

**వస్తువులు:** జల్లెడ, రంగురంగుల నూలు లేదా తీగ



**దశలు:**

- చదునైన ఉపరితలంపై జల్లెడను స్థిరంగా ఎలా పట్టుకోవాలో చూపించండి.
- పై నుండి ప్రారంభించి రంధ్రాలగుండా నూలును ఎలా దారం పోయాలో బిడ్డకు నేర్పించండి.
- బిడ్డ తన చేతులతో రంధ్రాల గుండా నూలు వేయటానికి మార్గ నిర్దేశం చేయండి. బిడ్డకు సూక్ష్మకండరాల చలన నైపుణ్యాలు పెరిగేలా ప్రోత్సహించండి.
- బిడ్డ దారాన్ని రంధ్రాల గుండా విజయవంతంగా వేయగానే అభినందించండి.
- ఈ ఆటను మరింత సరదాగా మార్చడానికి రకరకాల నమూనాలను మరియు రంగుల దారాలను ఉపయోగించండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఈ కృత్యం వల్ల పిల్లల్లో సూక్ష్మ కండరాల అభివృద్ధి మరియు చేతి –కంటి సమన్వయం పెరుగుతుంది.

**33**
నెలలు

## రంగుల కోసం వెతుకుట

**వస్తువులు:** వివిధ రంగుల్లో ఉన్న వస్తువులు, ఆకు, తలుపు, మేజోళ్ళు మరియు గడ్డి.



**దశలు:**

- ఒకే రంగులో ఉన్న రెండు వస్తువులను కనుగొనమని బిడ్డకు చెప్పండి. ఉదా: ఆకుపచ్చని ఆకు మరియు తలుపు.
- బిడ్డకు వస్తువును చూపించి వాటి రంగును వర్ణిస్తూ వాటి పేరును చెప్పండి. ఉదా: ఆకుపచ్చని ఆకు.
- మరిన్ని ఒకే రంగు గల వస్తువును గుర్తించడానికి బిడ్డకు సహాయపడండి. వారు గుర్తించగానే ప్రోత్సహించండి. ఉదాహరణకు మేజోళ్ళు మరియు గడ్డి.
- ఏదైనా ఒక రంగును ఇద్దరూ కలిసి ఒకేసారి పలికి ఈ ఆటను రంగులు వెతికే సరదా ఆటగా మార్చండి.

**కృత్యం ప్రాధాన్యత:** రంగులు గుర్తించడం, పదజాలం అభివృద్ధి జరుగుతుంది. నేర్చుకోవడం అనేది సరదాగా మారి కొత్త అంశాలు నేర్చుకోవడంలో నిమగ్నమవుతారు.

## కలిసి నృత్యం చేద్దాం

**వస్తువులు:** మ్యూజిక్ ప్లేయర్ లేదా రేడియో.



**దశలు:**

- రేడియో నుండి సంగీతాన్ని వినిపించండి.
- బిడ్డ చేతిని పట్టుకుని ఇద్దరు కలిసి నృత్యం చేయండి.
- బిడ్డను లయకు తగినట్టుగా తలను, చేతులను మరియు కాళ్ళను కదిలిస్తూ నృత్యం చేయమని ప్రోత్సహించండి.
- దినచర్యలో నృత్యం చేసేలా రూపొందించుకోండి.
- సంతోషకరమైన నృత్య వేడుకలో పాల్గొనటానికి ఇతర కుటుంబ సభ్యులను ఆహ్వానించండి.

**కృత్యం ప్రాధాన్యత:** శారీరక కృత్యం, సమన్వయాన్ని కలుగజేస్తుంది.. కుటుంబ అనుబంధము మరియు అందరూ కలిసి ఆనందంగా గడపడంతో పాటు కండరాల చలన అభివృద్ధి జరుగుతుంది.

**34 నెలలు**

### బాటిల్ మూతలను క్రమబద్ధీకరించడం

**వస్తువులు:** వివిధ రంగుల్లో మూడు ప్లాస్టిక్ సీసాల మూతలు.



**దశలు:**

- సీసాల మూతలను వరుసలో పెట్టి వాటి రంగులను గురించి బిడ్డతో చెప్పండి.
- బిడ్డను సీసాల మూతలను వాటి రంగుగల మూతలతో సరి పోల్చమని అడగండి.
- రంగుల ప్రకారం మూతలను పెట్టడానికి బిడ్డ ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రోత్సహించండి.
- ఇద్దరూ కలిసి కృత్యాన్ని ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** రంగులను గుర్తించడం మరియు క్రమబద్ధీకరించే నైపుణ్యాలు మెరుగుపడతాయి. మూతలను చేతితో తీసుకుని సర్దటం వలన సూక్ష్మ కండరాల అభివృద్ధి జరుగుతుంది.

### చూడండి, నేను డ్రైవ్ చేయగలను

**వస్తువులు:** ఏమీ లేవు.



**దశలు:**

- రకరకాల కదలికలు, ధ్వనుల ద్వారా కారు, విమానం మరియు మోటార్ బైక్ నడుపుతున్నట్టు నటించండి.
- ఊహాత్మకమైన ఆటలో బిడ్డ పాల్గొనేలా ప్రోత్సహించండి.
- మీరు చేస్తున్న ధ్వని, ఏ వాహనమునకు సంబంధించినది అని బిడ్డను అడగండి.
- రకరకాల ఊహాత్మకమైన ప్రయాణాలు చేయడం ద్వారా మీరు మీ బిడ్డ కలిసి సరదాగా గడపండి.

**కృత్యం ప్రాధాన్యత:** సృజనాత్మకత మరియు ఊహాత్మక శక్తి పెరుగుతుంది. వస్తువులు, అవి చేసే ధ్వనులు చేయుటం వల్ల భాషాభివృద్ధి జరుగుతుంది.

### నర్సరీ పద్యం

**వస్తువులు:** ఏమీ లేవు



**దశలు:**

- బిడ్డ కోసం మాత్రమే ప్రత్యేకంగా ఒక నర్సరీ పద్యాన్ని యాక్షన్ చేస్తూ పాడవలెను .
- నర్సరీ పద్యాన్ని తిరిగి చెబుతూ అనుకరించేలా బిడ్డను ప్రోత్సహించండి.
- ఈ కృత్యాన్ని పరస్పర చర్యగా, ఉల్లాసభరితమైన అనుభవంగా బిడ్డతో కలిసి ఆస్వాదించండి.

**కృత్యం ప్రాధాన్యత:** గేయాన్ని పాడుతూ యాక్షన్ చేయడం వల్ల పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి మరియు అనుకరణ మరియు సమన్వయం పెంపొందుతుంది.

### సరదా బంతి ఆట

**వస్తువులు:** బంతి, వస్త్రంతో చేసిన బంతి, మేజోళ్ళతో చేసిన బంతి.



**దశలు:**

- మీ బిడ్డకు ఆడుకోవడానికి ఒక బంతినివ్వండి.
- కుటుంబ సభ్యులందరినీ ఒక వృత్తాకారంలో ఏర్పడమని చెప్పండి.
- వృత్తంలో కూర్చున్న ఒకరికి బంతిని విసరటం కానీ, దొర్లించడం కానీ చేయండి.
- బంతి తీసుకున్న వ్యక్తి మరొక వ్యక్తికి, బంతిని పై విధంగా విసరటం కానీ దొర్లించటం గాని చేయడం జరుగుతుంది.
- అదేవిధంగా అందరూ కూడా పై విధంగా బంతిని ఒకరు నుంచి ఒకరికి పంపుకుంటూ సరదాగా గడపాలి.
- రకరకాల ఆటలను తెలుసుకుంటూ, అందరూ కలిసి సరదాగా గడపాలి.

**కృత్యం ప్రాధాన్యత:** బంతిని తీసుకోవడం, విసరటం, పట్టుకోవడం వలన పిల్లల్లో స్థూల కండరాల అభివృద్ధి మెరుగుపడుతుంది. ఈ కృత్యం వల్ల ఇతరులతో సంభాషణ మరియు సమన్వయం ఎలా జరుపుకోవాలో పిల్లలకు తెలుస్తుంది.

## 35 నెలలు

### జంతువును ఊహించండి



**వస్తువులు:** ఏమీ లేవు.

**దశలు:**

- నేల మీద కూర్చుని జంతువు చేసే పనులు మరియు ధ్వనులను అనుకరించండి.
- మీరు నటిస్తున్న జంతువు పేరేమిటి ఊహించమని బిడ్డను అడగండి.
- మీరు నటించిన జంతువు పేరు సరిగా చెప్పగానే బిడ్డను అభినందించండి.
- వివిధ రకాల జంతువుల కదలికలు మరియు అవి చేసే ధ్వనులను సరదాగా మరలా మరలా చేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** పరిశీలన ద్వారా అభిజ్ఞా నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. జంతువుల ధ్వనులు మరియు కదలికలు తెలుసుకోవడం వలన పిల్లల్లో పదజాలం అభివృద్ధి జరుగుతుంది.

### రంగును తాకండి



**వస్తువులు:** రంగుల వస్తువులు లేక కార్డులు.

**దశలు:**

- బిడ్డకు రంగు రంగుల వస్తువులు లేదా కార్డులను అందించండి
- "ఎరుపు రంగును తాకండి" అని బిడ్డకు చెప్పండి మరియు మీరు చెప్పిన రంగుగల వస్తువును తాకటానికి బిడ్డను ప్రోత్సహించండి.
- చెప్పిన రంగును తాకగానే బిడ్డను అభినందించి ఉత్సాహాన్ని కలిసి పంచుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** రంగులను గుర్తించే నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. సానుకూల మద్దతు బిడ్డకు ఇవ్వడం వలన పొరపాట్లు చేసినా ఆత్మవిశ్వాసంతో కొత్త విషయాలు నేర్చుకుంటారు.

### అమ్మ చెప్పింది



**వస్తువులు:** ఏమీ లేవు

**దశలు:**

- బిడ్డతో 'అమ్మ చెప్పింది 'అనే ఆటను ప్రారంభించండి.
- 'అమ్మ కూర్చోమంది ' 'అమ్మ నిలబడమంది 'అనే ఆదేశాలను బిడ్డకు ఇవ్వండి.
- బిడ్డ ఆదేశాలు అనుసరించేలా ప్రోత్సహించండి.
- బిడ్డ మీ ఆదేశాలను సరిగా చేయగానే వారిని అభినందించండి.
- బిడ్డ వినడం మరియు ప్రతిస్పందన నైపుణ్యాలను సవాలు చేయడానికి వివిధ రకాల సరదా ఆటలను ప్రయత్నించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లల్లో వినికిడి నైపుణ్యాలు మరియు సూచనలను అనుసరించే సామర్థ్యం మెరుగుపడుతుంది.

### సంచిలో ఏముంది?



**వస్తువులు:** సంచిలో సురక్షితమైన మరియు బాగా తెలిసిన ఆట బొమ్మలు.

**దశలు:**

- బిడ్డను కళ్ళు మూసుకోమని చెప్పండి.
- సంచిలో నుండి ఒక్కో వస్తువుని బయటకు తీసి బిడ్డకు అందించండి.
- వస్తువును తాకి, అనుభూతి చెందమనండి.
- ఇప్పుడు ఆ వస్తువు ఏమిటో కనిపెట్టమని చెప్పండి.
- వస్తువును సరిగా ఊహించేలా బిడ్డను ప్రోత్సహించండి మరియు సరిగా చెప్పినట్లయితే అభినందించండి.
- బిడ్డకు సరైన సమాధానం తోయటానికి ఆధారాలను అందజేయండి.

**కృత్యం ప్రాధాన్యత:** ఇంద్రియ గ్రహణాభివృద్ధి మరియు వస్తువులు ఊహించటం వలన అభిజ్ఞా కౌశలం మెరుగుపడుతుంది.

## 36 నెలలు

### జత ఎక్కడుంది ?

**వస్తువులు:** స్పష్టమైన జతలతో ఉన్న వివిధ వస్తువులు ఉదా: తాళం మరియు తాళం చెవి, బూట్లు మరియు మేజోళ్ళు.




**దశలు:**

- జతలుగా ఉండే వస్తువుల పేర్లను పేర్కొంటూ తాళం మరియు తాళం చెవి జతను పరిచయం చేయండి.
- ఒక వస్తువును చూపించి దాని జత ఎక్కడ ఉంది? అని అడగండి.
- సరిపోలే వస్తువును కనుగొని, దాని జతతో ఆ వస్తువుని జత చేసేలా శిశువుకి సహాయం చేయండి.
- ప్రతి జతను సరిపోల్చడంలో బిడ్డ సాధించిన విజయాన్ని అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** వస్తువులు మరియు వాటి ఉపయోగాలు మధ్య అనుబంధాన్ని గుర్తించడం ద్వారా అభిజ్ఞానైపుణ్యాలు మెరుగుపడతాయి.

### నా పేరు

**వస్తువులు:** ఏమీ లేవు.



**దశలు:**

- బిడ్డను నీ మొదటి పేరేమిటి ? అని అడగండి.
- బిడ్డ ప్రతిస్పందించినప్పుడు అది నిజం, నీ పేరు ఏమిటంటే అని బిడ్డ మొదటి పేరు చెప్పండి.
- బిడ్డను నీ చివరి పేరేమిటి? అని అడగండి. బిడ్డ చెప్పగానే మరల చెప్పండి.
- బిడ్డ తన వయసును తన వేళ్ళ ద్వారా చూపించడం నేర్పించండి. వారి ప్రయత్నాలను ఆనందంగా కలిపి పంచుకోండి.
- మాట్లాడేటప్పుడు బిడ్డ తన రెండు పేర్లను ఉపయోగించడాన్ని ప్రోత్సహించండి. వారి భాగస్వామ్యాన్ని అభినందించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లల్లో స్వీయ అవగాహన పెంపొందించడానికి సహాయపడుతుంది మరియు కొత్త వ్యక్తులకు తమను తాము పరిచయం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

### ఒకరి నుండి ఒకరు నేర్చుకోవడం.

**వస్తువులు:** ఏమీ లేవు



**దశలు:**

- 'పార్కులో ఏమి చేయవచ్చు'? అని బిడ్డను అడగండి.
- 'ఎక్కటం' 'దూకటం' లాంటి కృత్యాలను చేయడానికి బిడ్డను ప్రోత్సహించండి.
- బిడ్డ చేసినట్టుగా మీరు అనుకరించి వారు ఎంత బాగా చేస్తున్నారో అని మెచ్చుకోండి.
- మీరు చేయాలనుకుంటున్న ఒక కృత్యాన్ని చేసి, బిడ్డను దానిని అనుకరించమని చెప్పండి.
- కొత్తగా, ఆసక్తికరమైన విషయాలు ఒకరితో ఒకరు ఇంకేమి నేర్పించుకోగలరో ఆలోచించండి.

**కృత్యం ప్రాధాన్యత:** పిల్లలు వారి స్వంత ఆసక్తులు మరియు సామర్థ్యాల గురించి ఆత్మవిశ్వాసంతో ఉండడానికి, మీతో కలిసి కొత్త విషయాలు నేర్చుకోవడానికి సహాయపడుతుంది.

### లెక్కించడం సరదా

**వస్తువులు:** మూడు చిన్న వస్తువులు (ఉదా: బొమ్మలు, బిల్డింగ్ బ్లాక్స్).



**దశలు:**

- బిడ్డ ముందు మూడు వస్తువులు ఉంచండి.
- ప్రతి వస్తువును వేలితో బిడ్డకి చూపిస్తూ, ఇద్దరం కలిసి లెక్కబెడుదాం అని చెబుతూ, ఒకటి, రెండు, మూడు అని లెక్కించండి
- లెక్కించేటప్పుడు ప్రతి వస్తువును తాకేలా బిడ్డను ప్రోత్సహించండి.
- లెక్కించడం అనే ప్రక్రియను మరల మరల చేయండి. బిడ్డ లెక్కించడానికి చేసే ప్రయత్నాలను అందరూ కలిసి ఆనందంగా జరుపుకోండి.

**కృత్యం ప్రాధాన్యత:** లెక్కించడం మరియు వస్తువులను గుర్తించడం ద్వారా పిల్లల్లో అభిజ్ఞానైపుణ్యాలు మరియు చిన్న వయసులో గణిత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.

## దివ్యాంగ పిల్లల అవసరాలకు అనుగుణంగా కృత్యాలు (0-3 సం.లు)

పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరాల పిల్లల కోసం 140 కృత్యాల జాబితాను బాల్యరంభ ప్రేరణ కోసం నేషనల్ ఫ్రేమ్‌వర్క్ సూచిస్తుంది. ఇది పిల్లల అభిజ్ఞా, సామాజిక–భావోద్వేగ, భాష, శారీరక మరియు సృజనాత్మక అభివృద్ధికి సంపూర్ణ ప్రేరణను అందిస్తుంది. అయితే, అభివృద్ధిలో జాప్యాలను పరిష్కరించడానికి ( ఉదా: ఒక పిల్లవాడు నడవడానికి లేదా మాట్లాడటానికి ఎక్కువ సమయం పట్టవచ్చు మరియు సూక్ష్మ చలన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లేదా కొత్త సమాచారాన్ని గ్రహించడంలో సహాయం అవసరం కావచ్చు) మరియు ఇతర వైకల్యాలు (ఉదాహరణకు, దృష్టిలోపం, వినికిడి లోపం, డౌన్ సిండ్రోమ్, లేదా సెరిబ్రల్ పాల్సీ)

**సూచించిన కృత్యాలు క్రింది సూత్రాల ఆధారంగా రూపొందించబడ్డాయి:**

a. అభ్యాసం చేయడానికి ఏది బలోపేతం చేయాలి? ఉదా: మాటలు రావటంలో ఆలస్యం  ఉన్నట్లయితే నోటి కండరాలను బలోపేతం చేయాలి.

b. సరిచేయలేని వైకల్యం ఉన్నట్లయితే వేరే ఇంద్రియాలను ఉపయోగించడం.

ఒక బహుఇంద్రియ విధానం, i.e. విజువల్ ఆడిటరీ కైనెస్థెటిక్ అండ్ టాక్టైల్ (VAKT) మెరుగైన అభ్యాసానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, అభినయ గీతాల ద్వారా ఒకే సమయంలో మాట్లాడటం (శ్రవణ), చేతి మరియు శరీర కదలికలు (కైనెస్థెటిక్) చేయడం జరుగుతుంది. చిత్రాలు (దృశ్య) మాట్లాడటం (శ్రవణ) మరియు చేతులతో సంబంధిత హస్తకళ కార్యకలాపాలు (స్పర్శ) చేయడం ద్వారా ఒక భావనను నేర్పండి. నమూనాలను నేర్పడానికి, కర్రలు, రాళ్ళు, బొమ్మలు, బ్లాక్స్ వంటి అందుబాటులో ఉన్న వస్తువులను ఉపయోగించండి, ఆపై కాగితం–పెన్సిల్ తో చేసే పనులకు వెళ్లండి.

**ఉదా:** అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల ఊహాశక్తిని నిమగ్నం చేయడానికి కథల పుస్తకాలను చదివి వినిపించాలి. పిల్లలు అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, నిదానముగా వేలితో పదాలను అనుసరిస్తూ చదవండి. వినికిడి లోపం ఉన్నవారి కోసం ప్రకాశవంతమైన రంగుల చిత్రాలను, దృష్టి లోపం ఉన్నవారికి  స్వరాన్ని ఉపయోగించి వినిపించండి. వినికిడి సమస్య ఉన్న పిల్లలు చూడటానికి చిత్రాలు, వీడియోలు మరియు వస్తువులను ఉపయోగించండి. ఉదా: తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గొప్ప వ్యక్తులు, అరుదైన జంతువులు, మొక్కలు, చారిత్రక ప్రదేశాలు, సంఘటనలు మొదలైన వాటి చిత్రాలు/ఛాయాచిత్రాలను వార్తాపత్రికలు, పత్రికలు, పుస్తకాలు మొదలైన వాటి నుండి చూపించండి. బాగా చూడలేని పిల్లల కోసం పాటలు, పద్యాలు, లాలిపాటలు, రేడియో, చప్పట్లు కొట్టడం, క్లిక్ చేయడం, సంగీత వాయిద్యాలు మొదలైన సంగీతం లేదా రికార్డింగ్లు వంటి ధ్వనులను ఉపయోగించండి.

### 1. అభివృద్ధి జాప్యాలు ఉన్న పిల్లలు

బిడ్డకు 3 సంవత్సరాలు వచ్చేవరకు, ప్రతి నెలా నాలుగు కృత్యాలను కార్యాచరణ క్యాలెండర్లో పొందుపరచటం జరిగింది. ఈ కృత్యాలు వయస్సుకు అనుగుణంగా బిడ్డ చేరుకోవలసిన అభివృద్ధి మైలురాళ్ల ఆధారంగా ఎంపిక చేయబడ్డాయి. అయితే, కొంతమంది పిల్లలు ఒక మైలురాయిని చేరుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. దీనినే 'అభివృద్ధిలో జాప్యం' అని పిలుస్తారు. ఆలస్యం అయిన పిల్లలకు మద్దతు ఇవ్వడానికి పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా సంరక్షకులు కృత్యాలను సవరించవచ్చు. ఇది వారి స్థాయికి తగిన వేగంతో అభివృద్ధి మైలురాయిని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఒక పిల్లవాడు క్యాలెండర్లో వారి వయస్సు కోసం సిఫార్సు

చేసిన కృత్యాన్ని చేయలేకపోతే, సంరక్షకులు వారి కంటే చిన్నపిల్లల కోసం సిఫార్సు చేసిన కార్యకలాపాలను ఎంచుకోవాలి.

| | |
|---|---|
| **ఉదాహరణ 1:** 14 నెలల వయస్సులో, పిల్లవాడు మద్దతు లేకుండా నడవలేకపోవడం వల్ల దొంగ –పోలీస్( హైడ్ అండ్ సీక్) వంటి క్యాలెండర్‌లో సిఫార్సు చేయబడిన కృత్యాలను నిర్వహించలేకపోవచ్చు | **అనుసరణ 1:** అటువంటి సందర్భాలలో సంరక్షకుడు, ఆరు లేదా ఏడు నెలల వయస్సు గల పిల్లలకు సిఫార్సు చేయబడిన కృత్యాలను ఎంచుకోవాలి. 'బంతిని చేరుకోవడం, లోపలికి మరియు బయటికి రావడం మొదలైనవి', దీనికి పిల్లవాడు పాకుతూ నెమ్మదిగా వారి నడక సామర్థ్యాన్ని పెంచుకోవాలి. |
| **ఉదాహరణ 2:** 20–25 నెలల వయస్సులో, ఇంకా మాట్లాడలేని పిల్లవాడు క్యాలెండర్లో వారికి సిఫార్సు చేసిన కృత్యాలలో, 'ఫోన్లో మాట్లాడటం వంటి వాటిలో పాల్గొనలేకపోవచ్చు. | **అనుసరణ 2:** సంరక్షకులు, అటువంటి సందర్భాలలో, క్యాలెండర్లో ఒక సంవత్సరం వయస్సు ఉన్నపిల్లల కోసం సూచించిన కృత్యాలను ఎంచుకోవాలి. వారు చేసే సంజ్ఞలను తిరిగి చేయవలసి ఉంటుంది. ఉదా: చర్యలను అనుసరించటం లేదా దాక్కోవటం మరియు కనుగొనడం మొదలైనవి ఉంటాయి. |

అదనంగా, సంరక్షకుడు ఈ చర్యను చాలాసార్లు పునరావృతం చేయడానికి ప్రయత్నించాలి. అలా చేసేటప్పుడు, పిల్లల ప్రతిస్పందనలకు ఓపికగా, శ్రద్ధగా ఉండండి. పిల్లలపై చిరాకు ప్రదర్శించ కుండా, సానుకూల ప్రోత్సాహం ఇవ్వండి.

**2. వైకల్యాల యొక్క ప్రారంభ సంకేతాలు మరియు లక్షణాలు కలిగిన పిల్లలు:**

అటువంటి సందర్భాలలో, పిల్లలు ఏ వయస్సు వారైనా, వారి సామర్థ్యాలకు అనుగుణంగా కృత్యాలను సవరించవచ్చు. ఈ మార్పు పిల్లవాడికి ప్రోత్సాహకంగా, ఆనందదాయకంగా, పెరుగుదల మరియు అభివృద్ధికి దోహదం చేసేలా నిర్ధారించుకోండి.

వివిధ రకాల వైకల్యాలకు అనుగుణంగా కృత్యాలను సవరించే కొన్నిమార్గాలను దిగువ పట్టికలో పొందుపరచటం జరిగింది.

| వైకల్యం రకం | ఇప్పటికే ఉన్న కార్యాచరణకు ఉదాహరణ | సూచించిన సవరణ |
|---|---|---|
| సూక్ష్మచలన | 7 నెలల పిల్లవాడికి 'బంతి వరకు చేరుకోవడం' సిఫార్సు చేయబడింది. | అంగన్వాడీ కార్యకర్త పిల్లల చేతి పనితీరును మెరుగుపరచడానికి, పట్టుకోవడానికి, ఆడుకోవడానికి మృదువైన వస్తువులను (మట్టి, స్పాంజీ బంతి వంటివి) ఉపయోగించవచ్చు. |
| దృష్టిలోపం | 12 నెలల పిల్లల కోసం ఇంటి గురించి తెలియచేయటం సిఫార్సు చేయబడింది. | పిల్లల మిగిలిన ఇంద్రియాలను ప్రేరేపించడానికి, వారి పరిసరాలను గ్రహించడంలో సహాయపడటం కోసం, సంరక్షకుడు ఇంటిని మౌఖికంగా, వీలైనంత వివరంగా వివరించవచ్చు. |

| వైకల్యం రకం | ఇప్పటికే ఉన్న కార్యాచరణకు ఉదాహరణ | సూచించిన సవరణ |
|---|---|---|
| వినికిడి లోపం | సూచనలను అనుసరించటం అనేది 14 నెలల పిల్లల కోసం సిఫార్సు చేయబడింది | సంరక్షకుడు కృత్యం యొక్క ప్రతి సూచన/దశను చాలాసార్లు పునరావృతం చేయాలి; అదే సమయంలో వారు ఏమి చెబుతున్నారో అనుసరించగలిగేలా పిల్లలకు పెదవి కదలికలను చదవడం నేర్పించాలి. ఒకరి నోటిని సూచించి, పిల్లవాడు నోటి కదలికలను గమనించేలా చేయండి. |
| మాట్లాడటం మరియు భాషా జాప్యాలు | నటించే ఆట: ఫోన్లో మాట్లాడటం అనేది 25 నెలల పిల్లవాడికి సిఫార్సు చేయబడింది | సంరక్షకుడు నోటి కండరాల అభివృద్ధిని ప్రోత్సహించడానికి కొన్ని వ్యాయామాలతో కృత్యాలను ప్రారంభించవచ్చు, అనగా పుక్కిలించటం, బిగ్గరగా నవ్వడం, నోటి లోపల నాలుకను అటు ఇటు కదిలించడం, దవడ తెరవడం మరియు మూయడం మొదలైనవి.<br>నాటకీకరణ: ఫోన్ లో మాట్లాడే కృత్యాన్ని నిర్వహిస్తున్నప్పుడు, సంరక్షకుడు తక్కువ పదాలతో ఉన్న చిన్న వాక్యాలను ఉపయోగించాలి. బిడ్డ సంరక్షకుడు మాట్లాడేది గమనించి మరియు నెమ్మదిగా పదాలను పునరావృతం చేయమని ప్రోత్సహించాలి. |
| మేధోపరమైన మరియు అభివృద్ధి ఆలస్యం | 16 నెలల పిల్లల కోసం సిఫార్సు చేయబడిన సూచనలను అనుసరించండి | పిల్లలు సులభంగా అనుసరించడానికి వీలుగా సంరక్షకుడు సూచనలను సరళమైన దశలుగా విభజించవచ్చు, సంరక్షకుడు పిల్లలు గమనించడానికి, అనుకరించడానికి, నేర్చుకోవడానికి వీలుగా ప్రతి దశను ప్రదర్శించి చూపించాలి. తద్వారా పిల్లలలో స్వతంత్రత పెంపొందుతుంది. |

మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో అభివృద్ధిలో ఆలస్యం మరియు దివ్యాంగులైన పిల్లలకు మద్దతు ఇవ్వడంలో అంగన్వాడీ కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారు. పిల్లలలో వైకల్యాలు అభివృద్ధి చెందకుండా నిరోధించడానికి ప్రసవం ముందు, ప్రసవానికి కొద్ది రోజుల ముందు లేదా వెంటనే మరియు ప్రసవానంతర దశలలో తగిన చర్యలు తీసుకోవడం అనేది అత్యంత క్లిష్టమైన మరియు ప్రాథమిక అంశం. దీన్ని చేయడానికి ఒక కీలకమైన మార్గం ఏమిటంటే, ఇంట్లో, తల్లిదండ్రులతో మరియు అంగన్వాడీ కేంద్రం లేదా క్రెచ్ లో పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరాలవరకు కార్యకర్తలతో బాల్యారంభ ప్రేరణ కృత్యాలను ప్రోత్సహించడం. అయితే, ఒక పిల్లవాడు వైకల్యంతో జన్మించిన లేదా తగినంత సంరక్షణ ఉన్నప్పటికీ బలహీనంగా ఉన్నట్లయితే, అటువంటి సందర్భంలో, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క దివ్యాంగ ప్రోటోకాల్ లో పేర్కొన్నవిధంగా కమ్యూనిటీ వర్కర్ తప్పనిసరిగా 'స్క్రీనింగ్-ఇన్క్లూజన్-రిఫెరల్' అనే కీలకమైన ప్రక్రియను అనుసరించాలి.

# మా తెలుగు తల్లి

– శంకరంబాడి సుందరాచారి



మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!



Women Development and Child Welfare Department